# లోకానికి నేనే వెలుగు




సంపుటి - 40 జనవరి - మార్చి 2017 సంచిక - 1

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు

## ప్రచురణ
భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.

## సంపాదక వర్గం
ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్
ఫాదర్ నందిపాము జోజప్ప
ఫాదర్ రెడ్డిమాసు పాపయ్య
ఫాదర్ కొమ్మారెడ్డి మర్రెడ్డి

## గురు విద్యార్థుల వర్గం
బ్రదర్ పాల బాలస్వామి
బ్రదర్ ప్రత్తిపాటి అమృత్
బ్రదర్ కుచ్చర్ల మార్టిన్
బ్రదర్ లింగతోటి రత్న కిషోర్
బ్రదర్ యజ్జల అశోక్
బ్రదర్ నల్ల సుధీర్ కుమార్
బ్రదర్ కత్తుల సునీల్ బాబు
బ్రదర్ అల్లం సాగర్ మనోజ్ కుమార్
బ్రదర్ మనూరి మార్కో
బ్రదర్ కల్లేపల్లి యేసు బాబు

## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ. 100/- యం.ఓ., డి.డి..ల ద్వారా
St. John's Regional Seminary Society, Hyderabad
పేరున పంపించి మమ్మల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు
మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్ :

**St. John's Regional Seminary**
Ramanthapur, Hyderabad - 500 013
Ph : 040-27201427, 27200370, Fax : 27209505
e-mail : stjohnshyd2@gmail.com

Printed at : holycrossprinters 9848145417

# లోకానికి నేనే వెలుగు

సంపుటి-40 జనవరి - మార్చి 2017 సంచిక-1

## సిలువ మార్గము - రక్షణ ధామము

**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**
**ప్రధాన సంపాదకులు**

**ఫాదర్ పాపయ్య రెడ్డిమాసు**
**సంచిక సంపాదకులు**

భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు-500 013.
ఫోన్ 040-27201427, 27200370
e-mail : stjohnshyd2@gmail.com
website : stjohnseminaryhyd.org

# విషయసూచిక


సంపాదకీయం

1. పరిశుద్ధ సిలువ మార్గము – చరిత్ర ........................................ 7
   *– ఫాదర్ పాపయ్య రెడ్డిమాసు*

2. కుటుంబ సిలువ మార్గము ........................................ 13
   *– బ్రదర్ అల్లం సాగర్ మనోజ్*

3. దైవకారుణ్య కోణంలో సిలువ మార్గము ........................................ 30
   *– బ్రదర్ బొట్టె మనోహర్*

4. పర్యావరణ కోణంలో సిలువ మార్గము ........................................ 47
   *– బ్రదర్ పుల్లా కిరణ్ తోమాస్*

5. ప్రసార సాధనాల కోణంలో సిలువ మార్గము ........................................ 64
   *– బ్రదర్ దారా షద్రక్*

6. మూఢనమ్మకాలు – దురాచారాలను ఖండిస్తు సిలువ మార్గము........ 81
   *– బ్రదర్ సూరెపల్లి అరుణ్ జోసఫ్*

# సంపాదకీయం



"మీరు సిలువపై చంపిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను" (అపొ 2:36) అని, "ఈ యేసును దేవుడు సమాధి నుండి లేపెను. ఈ జరిగిన విషయమునకు మేమందరము సాక్షులము" (అపొ 2:32) అని పునీత పేతురుగారంటారు. కావున సిలువ లేనిదే క్రైస్తవ మతం లేదు, సిలువ మరణం లేనిదే మానవ రక్షణ లేదు అని గుర్తించాలి. పునీత పౌలుగారంటారు "భ్రష్టులైపోవు చున్నవారికి క్రీస్తుసిలువ మరణమును గూర్చిన సందేశము అర్థరహితమైనది. కాని రక్షింపబడుచున్న మనకు అది దేవుని శక్తి" (1 కొరింతీ 1:18). అందుకే సిలువ వేయబడిన యేసును గురించి బోధించడం గర్వకారణంగా భావించి "సువార్తను ప్రకటించు వాని పాదములు ఎంత సుందరమైనవి" (రోమీ 10:15) అని పునీత పౌలు అంటారు. క్రీస్తు సిలువ శ్రమలలో విజయం, మరణంలో జీవం, ఓటమిలో గెలుపు, విషాదంలో ఆనందం అన్నీ కూడా ఈ సిలువలో బహిర్గతమైయున్నవి. అందుకే పునీత పౌలు అంటారు "క్రీస్తే లేవనెత్తబడనిచో మా బోధన వ్యర్థమే, మీ విశ్వాసము వ్యర్థమే" (1 కొరింతీ 15:14). క్రీస్తు సిలువ మరణం దేవునికి మానవునికి మధ్య తెగిపోయిన బంధాన్ని పునరుద్ధరించింది. "దేవుడు క్రీస్తు ద్వారా మనుజులందరిని తనతో సఖ్యపరచుకున్నాడు (2 కొరింతీ 5:19) అని పునీత పౌలు అంటారు.

క్రీస్తు మరణ ఉత్థానాలు మనందరిని "దేవుని పుత్రులుగా" (గలతీ 3:26) చేసాయి. "క్రీస్తు మరణము వలన మనము విముక్తులమైతిమి. మన పాపములు క్షమింపబడినవి. ఆయన మనకు అంత ఉదారముగా ఒసగిన దేవుని అనుగ్రహము ఎంతో గొప్పది గదా" (ఎఫెసీ 1:7-8) అని పునీత పౌలు వక్కాణించుచున్నారు. అందుకే యేసు శ్రమల మరణం, ఉత్థానాల గురించి ధ్యానించడమనేది క్రైస్తవుల అనుభవంలో ప్రధాన భాగంగా మారింది. ఈ భక్తిమార్గాన్ని 'సిలువ మార్గం' అని

పిలుచుకుంటూ ధ్యానించడం జరిగింది. యేసు ప్రభువు మానవ రక్షణార్థమై పడిన శ్రమలను మనమూ ధ్యానిస్తూ ఆయన వెంట నడవాలి. "నన్ను అనుసరింప గోరువాడు తనను తాను త్యజించుకొని తన సిలువను ఎత్తుకుని నన్ను వెంబడించాలి" (లూకా 9:23) అని క్రీస్తు ఆహ్వానించారు. మనము ఆయన శిష్యులు కావాలంటే ఆయన ఆహ్వానాన్ని అందిపుచ్చుకొని అనుసరించడమే మన మార్గము. ఆయన వెంట నడచి ఆయన మరణంలో పాలుపంచుకొంటేనే ఆయనతో పునరుత్థానులమౌతాం. మన అనుదిన శ్రమలు, కష్టాలు, క్రీస్తు పాటులు ఏ విధంగా ఆయన మహిమకు మార్గమయ్యాయో మన నిత్యజీవానికి గూడా దారితీస్తాయని తెలుసుకోవాలి.

ప్రియ పాఠకులారా! ఈ సంచికలోని 'కుటుంబం, కారుణ్యం, పర్యావరణం, ప్రసార సాధనాలు, మూఢనమ్మకాలు' అనే అంశాలపై సిలువ మార్గాలను రచించడం జరిగింది. ధ్యానపూర్వకంగా ప్రార్థించేందుకు ఈ సంచికలోని సిలువ మార్గాల ధ్యానాంశాలు, క్రీస్తు నిజమైన శిష్యులుగా ఉపకరించాలని నా ఆకాంక్ష. ఈ సిలువ మార్గాల ధ్యానాంశాలను రచించిన మొదటి సంవత్సరపు భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యార్థులకు నా వందనాలు. ఈ సిలువ మార్గాలన్నీ కూడా నా పర్యవేక్షణలో రచించబడినవి. భాషాపరంగా, దైవశాస్త్రపరంగా, అచ్చుపరంగా, దోషారహితంగా ఉండాలని శ్రమించిన "లోకానికి నేనే వెలుగు" ప్రధాన సంపాదకులు ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్‌గారికి నా కృతజ్ఞతలు. మీ అందరికొరకు 'సిలువమార్గం' పై ఈ సంచికను అందుబాటులోకి తెస్తున్నందుకు నాకు అత్యంత ఆనందంగా ఉంది.

ఇట్లు ప్రభు సేవలో
**ఫాదర్ పాపయ్య రెడ్డిమాసు**
సంచిక సంపాదకులు

# 1. పరిశుద్ధ సిలువ మార్గము - చరిత్ర

- ఫాదర్ పాపయ్య రెడ్డిమాసు

## క్రీస్తు మార్గం పవిత్రాత్మ నడిపించిన జాడ



యేసుక్రీస్తు జీవితం ఒక యాత్ర. ఆయన జీవిత మంతా పవిత్రాత్మ ప్రేరణలోనే నడిచింది. ఆయన బహిరంగ రక్షణ కార్యం ప్రారంభంలోనే ఆత్మచే నడిపింపబడి, ఎడారికి కొనిపోబడ్డాడు (లూకా 4 అధ్యాయం). పరీక్షించాలనే దివ్యాగ్ని హృదిలో మండగా ఆయన కఠోరమైన కల్వరి మార్గానికి నడిచాడు (లూకా 12:49-50).

క్రీస్తుప్రభు యాత్రలోని చివరి ఘడియలు వర్ణనాతీతమైన కఠిన కష్టాలతో సాగాయి. ఈ కఠోర సిలువ మార్గాన్ని వర్ణించుటలో సువార్తీకులు వారి వారి దృక్పథంలో చూపించినప్పటికి, దైవ మనుష్యకుమారుడు తండ్రిపట్ల, మానవాళి పట్ల గల ప్రేమతో నడిచాడన్నది నిరూపించాడు. ఈ ప్రయాణంలో యేసుప్రభువు వేసిన ప్రతీ అడుగు రక్షణ పరిపూర్ణతకు ఒక మెట్టు దగ్గరయింది. అది విశ్వమానవాళి క్షమాపణ గడియకు (లూకా 23:34), ఈటెతో పొడవబడిన హృదయం ఎన్నడూ తరగని జీవపు ఊటయైన అనుగ్రహానికి (యోహాను 19:34), ఒక్క ఎముక కూడ విరుగగొట్టబడని పాస్కా గొర్రెపిల్ల అర్పణగా ఉండుటకు (యోహాను 19:36), మనకు పరిశుద్ధ మాతను (యోహాను 19:26-27), పరిశుద్ధాత్మను కానుకలుగా బహూకరించుటకు దారితీసింది (యోహాను 27:50). ప్రతీ నూతన శ్రమ మానవ భవిష్య పరమానందానికై వేయబడిన విత్తనమే. ఆయన పొందిన ప్రతి అవహేళన మహిమకు మార్గమయింది. శ్రమల మార్గములో ఆయనకు ఎదురుపడిన సంఘటనలు స్నేహితులకు, విరోధులకు, వ్యతిరేకులకు అవకాశంగా, ఒక చివరి పాఠంగా, తన చివరి చూపు సఖ్యపడుటకు ఒక మేలైన మార్గమయ్యింది.

## క్రీస్తు మార్గము - శ్రీసభ ప్రేమించిన మార్గము

ఒలీవు కొండనుండి కల్వరి కొండ వరకు యేసు నడచిన బాధాకర జ్ఞాపకాలైన ఆ ప్రేమ మార్గాన్ని క్రీస్తు చివరి మాటలను, చివరి సంఘటనలను శ్రీసభ ఎల్లప్పుడు సజీవంగా జ్ఞప్తియందు ఉంచుతుంది. ఆ శ్రమల మార్గంలోని ప్రతీ ఘట్టంలో అనుగ్రహ పరమ రహస్యం దాగి ఉందని, భావ సూచనని శ్రీసభకు బాగా తెలుసు. గొల్గొతా కొండపైన విరుగగొట్టబడిన దేహం, చిందిన రక్తం దివ్యసత్ప్రసాదంలో ఉంచిన జ్ఞాపకార్థ సంస్కారమని, తన ప్రభువు తన కోసం వాస్తవ కానుకని శ్రీసభ జాగృతితో పదిలపరచుకుంది. క్రీస్తు నడచిన శ్రమల వీధులను, చమటతోను రక్తంతోను తడిసిన రాళ్లను కూడా శ్రీసభ ప్రేమతో చారిత్రాత్మక జ్ఞాపకాలుగా భద్రపరచుకుంది.

యెరూషలేంలో గల శ్రీసభ సంఘం ఆ పవిత్ర స్థలాలపట్ల ప్రేమను మొదటి నుంచి వ్యక్తపరిచింది. రెండవ శతాబ్దం నుండి క్రైస్తవులు క్రీస్తు ప్రభువు సమాధి చేయబడిన స్థలము వద్ద గుమిగూడి ఆరాధనలు చేసేవారని పురావస్తుశాఖ యొక్క దాఖలాలు తెలియజేస్తున్నాయి.

## సిలువమార్గ స్థలాల ఆవిర్భావం - యెరూషలేములో ప్రాచీన క్రైస్తవము

పరిశుద్ధ సిలువ మార్గం యేసుప్రభువు అనుసరించిన శ్రమల మరణాన్ని స్మారకార్థం కతోలికులు ధ్యానించే భక్తి మార్గం. సిలువ మార్గపు 14 స్థలాలు పవిత్ర శుక్రవారం నాడు యేసుప్రభువు కల్వరి కొండపైన అనుభవించిన శ్రమల మరణ సంఘటనకు ప్రాతినిధ్యం వహిస్తాయి. సిలువ మార్గం కాలక్రమీన పరిణతి చెందుతూ వచ్చింది.

పరిశుద్ధ మరియ, అపొస్తలులు యేసుప్రభువు శ్రమల మరణాల స్థలాలను ప్రతిరోజు సందర్శించి వాటిని గౌరవిస్తూ, ఆ రక్షణ కొండపై ప్రార్థించేవారని క్రైస్తవ మతసంప్రదాయం తెలియజేస్తుంది. ఆది క్రైస్తవులు పరిశుద్ధ స్థలాల్లో ఉండిపోయి, ఆ స్థలాల యెడల భక్తి నిలుపుకున్నారు. పొంతు పిలాతు విచారణ చేసి క్రీస్తుకు శిక్షను విధించిన న్యాయస్థానపు మెట్లు (ప్రస్తుతం ఇవి రోము నగరంలో ఉన్నాయి), వీటికి, క్రీస్తు సిలువ వేసిన స్థలం, ఉత్థానమైన చోటుకు ఉన్నంత పలుకుబడి ఉంది.

యేసు ప్రభువుకు అన్యాయంగా శిక్షవిధించిన న్యాయస్థానం నుండి సిలువ వేయబడిన ప్రాంతం వరకున్న స్థలాలను చూడాలని, యేసు ఏవిధంగ ఆ ప్రయాణాన్ని కొనసాగించారోనని (Via Dolorosa or Via Sacra) పశ్చిమ దేశాల నుండి ప్రజలు అనేకమంది వెళ్తుండేవారు. ఆ విధంగా యెరూషలేంలో అవి ఖచ్చితమైన స్థలాలని తెలుస్తుంది. క్రీస్తు అనుభవించిన శ్రమల మీద భక్తిభావాన్ని పెంచుకొని, 14 స్థలాలలోను ప్రార్థనలను ధ్యానాలను ఏర్పరిచారు. ఇంతటి శక్తివంతమైన భక్తికృత్యం ఎందరినో ఆధ్యాత్మికంగా భాగ్యవంతుల్ని చేసింది.

కాన్‌స్టాంటైన్ చక్రవర్తి క్రీ.శ.312లో క్రైస్తవ మతానికి చట్టపరమైన గుర్తింపు ఇచ్చిన తరువాత, సిలువ మార్గ సంఘటన స్థలాలకు నిర్దిష్టమైన గుర్తులు పెట్టారు. ఈ విషయంలో చక్రవర్తి తల్లి పునీత హెలెన్ ఎంతగానో తోడ్పడింది. వరుసగా ఈ స్థలాలను సందర్శించుకుంటూ, చక్రవర్తి క్రీ.శ.335లో యేసు సమాధిపై కట్టించిన బృహత్తర చర్చిని కూడా దర్శించేవారు. ఈ చర్చికి యాత్రికులు ప్రదక్షిణలు చేయటం అతి సాధారణంగా మారింది.

పునీత జెరోముగారు (342-420) తన నడి వయస్సు నుంచి బెత్లెహేములో ఉండేవాడు. వివిధ దేశాల నుండి యాత్రికులు, ఈ పవిత్ర స్థలాలను దర్శించడానికి సిలువ మార్గంలో పాల్గొనడానికి విశ్వాసులు అనేకులు వచ్చేవారని తన గ్రంథాలలో రాస్తూ సాక్ష్యమిచ్చాడు. ఫ్రాన్సుకు చెందిన ఎజేరియా అను ప్రభు భక్తురాలు నాల్గవ శతాబ్దంలో పవిత్ర స్థలాలను రోమీయ రాజ్యం నుండి వచ్చిన సందర్శకులతో కలిసి, పరిశుద్ధ గురువారం నాడు గెత్సమనె తోట నుండి యేసు సమాధిపై నిర్మించిన చర్చి వరకు ప్రార్థనా పూర్వకంగా దర్శించిన వాటిని తన దినచర్యలో గ్రంథస్తం చేసింది.

కాలక్రమేన భక్తులు యాత్రా ప్రదక్షిణలను ఆంటోనియా కోట నుండి సమాధి చర్చి వరకు గల బాటను, స్థలాలను నిర్ధారణ చేసారు. ఈ బాట అందరికీ ఆమోదయోగ్యమయింది. ఆ బాటనే దు:ఖమార్గము (Via Dolorosa) గా ప్రసిద్ధి.

**సిలువ మార్గము - పవిత్ర భూమి నుండి పాశ్చాత్య దేశాలకు**

నేడు మనకున్న సిలువ మార్గపు విధానంను క్రైస్తవ యాత్రికులు యూరపులో తయారు చేసారు. పరిశుద్ధ స్థలాల నుండి తిరిగి వచ్చినప్పుడు

యాత్రికులు యేసు సమాధి దగ్గర గల దీపాల నుండి చమురును, స్థలాల నుండి మట్టిని, అవశేషాలను తెచ్చుకునేవారు. త్వరలో యూరపు అంతటా పరిశుద్ధ స్థలాల నమూనాలో చర్చిలను నిర్మించారు; యెరూషలేం భక్తి విధానం, దైవార్చన పద్ధతి పాశ్చాత్య దైవార్చనను క్రైస్తవ ఆధ్యాత్మిక జీవనాన్ని ప్రభావితం చేసాయి.

ముస్లింలు పరిశుద్ధ స్థలాలను స్వాధీనం చేసుకొని, యాత్రికులను అడ్డుపెట్టిన తరువాత తీర్థయాత్రలు ప్రమాదకరమయ్యాయి. ఏడవ శతాబ్దంలో ముస్లింలు పాలస్తీనాను ఆక్రమించగా యూరపు అంతటా పరిశుద్ధ స్థలాల నమూనాలు వెలిసాయి. అపాయంతో కూడిన యాత్రలకన్నా ఇంటికి దగ్గరలో గల పుణ్యక్షేత్రాలే మేలనిపించింది. ఈ ఒరవడిలో సిలువ మార్గాలు ప్రత్యామ్నా యంగా మారి, జనబాహుళ్యం అయ్యాయి. వ్యక్తిగతంగా, చిన్న సమూహాలుగా, సంఘంగా విశ్వాసులు ఎవరంతట వారు ఒక పద్ధతిలో నిర్వహించుకునే స్థితికి చేరుకున్నారు. క్రమ పద్ధతిలో ప్రార్థనలు, ప్రత్యుత్తరాలు, పాటలు ఓ రూపం దిద్దుకున్నాయి. ఈ స్థలాలు 14 ఉండాలని, పటాలు మాత్రమేగాక, ప్రతి స్థలం చెక్కతో చేసిన సిలువలు ఉండాలని, వాటిని ఏర్పాటు చేసేటపుడు అధికారమున్న వారు ఆశీర్వదించాలన్న నియమాలను ప్రవేశపెట్టారు.

ఫ్రాన్సిస్కన్ మఠవాసుల ప్రాబల్యమైన ప్రచారం ద్వారా 18వ శతాబ్దంలో, సిలువ మార్గం యెడల అంకిత భావం రోమీయ కతోలిక ప్రపంచమంతటా వ్యాపించింది. ఇటలీలోనే 500 మించి చర్చిలలో ఫ్రాన్సిస్కన్లు సిలువ మార్గాలను ఏర్పరచగలిగారు. ఆ కాలంలో ఉండిన పాపుగార్లు సహితం ఇది ప్రజల విశ్వాసాన్ని బలపరుస్తుందని ఈ భక్తిమార్గానికి ఎంతో ప్రోద్బలాన్ని ఇచ్చారు.

పునీత అల్ఫొన్సుస్ లిగూరి (1696–1787) ఈ సిలువ మార్గం మీద చిన్న రచన చేసారు. అది ఇప్పటికి వాడుకలో ఉంది. యేసు సభవారు, శ్రమల సభవారు (Passionists) తమ తపస్సులందును, సువార్తా పరిచయ కార్యక్రమా లందును ఈ సిలువ మార్గ భక్తిని ప్రవేశపెట్టారు. 19వ శతాబ్దికంతా ప్రపంచ మంతటా కతోలిక ప్రార్థన పుస్తకాలలో క్రైస్తవ చర్చిలలో, ఈ సిలువ మార్గం చోటుచేసుకుంది. ఈనాటికి కూడా యెరూషలేంలో తండోపతండాలుగా భక్తులు సిలువమార్గం చేస్తుంటారు.

## పరిశుద్ధ గ్రంథపరంగా సిలువ మార్గము

ప్రస్తుతం మనం ఆచరిస్తున్న 14 స్థలాలన్నీ శుభవార్తల్లో లేవు. అందులో కొన్ని పారంపర్యంగా వస్తున్న సంప్రదాయాన్ని అనుసరించి ప్రవేశపెట్టినవి. 1991లో పునీత రెండవ జాన్ పాలు పాపుగారు "దైవవాక్కు సిలువ మార్గము"ను శుభవార్తల ఆధారంగా తయారుచేసారు. ఈ సిలువ మార్గంలో 3,4,6,7,9 స్థలాలను విడిచిపెట్టి, యేసు వలివేతు తోపులో వ్యధ చెందుట (1), యేసు మంచి దొంగకు మోక్షమును వాగ్దానము చేయుట (11), యేసు సిలువ చెంత మాతాశిష్యులు నిలుచుండుట (13), అనువాటిని కలిపారు. ఈ ఉపాఖ్యానాలు (episodes) క్రీస్తు శ్రమల రంగంలో దైవశాస్త్ర భావసార్థకతను, మహా రక్షణ ప్రాముఖ్యతను కలిగున్నాయి. నిత్యమూ ప్రదర్శితమగు ఈ రంగంలో తెలిసి తెలియకనే ప్రతీ స్త్రీ పురుషునికి భాగముంది. ఈ క్రొత్త సిలువ మార్గం నిజానికి 1975లోనే సూచన ప్రాయంగా ప్రారంభమయింది. సంప్రదాయ ప్రార్థనలు మనలను భక్తి పారవశ్యంలో నడిపించి, క్రీస్తు శ్రమల సిలువ మరణ పరమ రహస్యాలపై ధ్యానించుటకు ఎంతగానో తోడ్పడతాయి. శుక్రవారాలలో, మరీ ముఖ్యంగా తపస్సుకాలంలో ఎక్కువగా ఉపయోగిస్తున్నాము. ఒకొక్కప్పుడు నటీనటులతో ఆయా స్థలాలను నటింపజేసి జనరంజకంగా, హృదయవిదారకంగా ప్రదర్శించుట కూడా ఉంది. అయితే ఈ క్రొత్తది పాతదాన్ని తొలగించడానికి చేయలేదు. కాని, ముఖ్యమైన బైబిలు స్థానాలను మేలితావుగా చూపటానికేనని పాఠకులు గ్రహించాలి. పాతవి అంగీకారయోగ్యమైనవే. క్రొత్తవి మరికొంత వెలుగును ప్రసరించి, విషాదభరితమైన పాత్రలను పరిచయం చేస్తుంది. అందులో చీకటివెలుగుల మధ్య, సత్యాసత్యముల మధ్య గల పోరాటాన్ని ప్రస్ఫుటపరుస్తున్నాయి. దానిలోని పాత్రలు, శ్రమల పరమ రహస్యాలను తెలుపుతూ, క్రీస్తు యెడల గల అనుకూల ప్రతికూల ఆలోచనలను బహిర్గతం చేస్తూ, క్రీస్తు వివాదస్పదమైన గుర్తు అనే విషయాన్ని చూపెట్టుతున్నాయి (లూకా 2:34).

ప్రతియేట పరిశుద్ధ శుక్రవారం సాయంత్రం పరిశుద్ధ పాపుగారు కొలొసియుం (Colosseum) కు వెళ్లి సిలువమార్గం నిర్వహించినపుడు ప్రపంచ నలుమూలల నుండి వేలకొలది యాత్రికులు అందులో పాల్గొంటారు.

## ముగింపు

క్రీస్తుని అనుచరులుగా సిలువ మార్గము చేయునపుడు మరొకమారు అతనియందు మన శిష్యరికాన్ని ప్రకటించాలి. పేతురువలె మన పాపాల నిమిత్తం దు:ఖపడాలి; మంచి దొంగవానివలె శ్రమలు పడిన మెస్సయానందు విశ్వాసమును నిలుపుటకు మన హృదయములను తెరచి ఉంచాలి; సిలువ చెంత నిలిచియుండిన మాతా శిష్యుల వలె మనమును నిలవాలి; అలా మనలను రక్షించు దేవునివాక్కును, ప్రక్షాళన చేయు పరిశుద్ధ రక్తమును, జీవమునొసగు పవిత్రాత్మను పొందుటకు మనము సిలువ చెంత నిలిచి ఉండాలి సుమా!

❊ ❊ ❊ ❊

## 2. కుటుంబ సిలువ మార్గము

– బ్రదర్ అల్లం సాగర్ మనోజ్



మానవ సంఘాలన్నింటికి పరమ పవిత్ర త్రిత్వం ఒక మూలరూపం, ఒక నమూన. ఈ నమూనాను అనుసరించి నజరేతు పరిశుద్ధ కుటుంబం పరిపూర్ణ కుటుంబంగా రూపుదిద్దుకుంది. వారి గృహంలో శాంతి, క్రమపద్ధతి, ప్రేమ వారి హృదయాలు – మనసుల కలయిక, ఇవన్నీ సమృద్ధిగా సమపాలల్లో ఉండినవి. అణకువతో కూడిన జీవితం, నీతి న్యాయాలతో కూడిన అధికారం తాండవించింది. మరియ యోసేపులకు చూపిన యేసుని వినయవిధేయతలు – నిజమైన, బలమైన, సున్నితమైన, సహజమైన ఆప్యాయతలను పూయించాయి. ఇందులో మరియ యోసేపులు కూడ తక్కువ పడలేదు. యేసు యెడల వారు చూపిన ప్రేమ అమోఘమైనది. దాని మూలంగ పరిశుద్ధ కుటుంబంలో దయార్థధర్మం, ఒకరినొకరు అర్థం చేసుకొనే మనస్తత్వం, అంగీకారం వారి పరిమిత కుటుంబాన్ని ఉన్నత స్థానంలో నిలిపింది. మరి మన క్రైస్తవ కుటుంబాలు ఎలా ఉన్నాయి? భార్యభర్తల మధ్య, తల్లిదండ్రుల బిడ్డల మధ్య, ఇతర కుటుంబ సభ్యులతో, బంధువులతో సత్సంబంధాలు మెరుగ్గా ఉన్నాయా? అన్యోన్య ఆప్యాయతలు వెల్లివిరుస్తున్నాయా? వాటిని క్రీస్తు ద్వారా అధిస్థాపనలోకి, శ్రేష్ఠమైన ఉపరితలానికి నడిపిస్తున్నాయా? ఈ ప్రశ్నలు వేసుకొని, మనకు మనమే జవాబులు రాబట్టుకోడానికి బ్రదర్ అల్లం సాగర్ మనోజ్ ఈ "కుటుంబ సిలువ మార్గము"ను మనకు అందిస్తున్నాడు. ఈ తపస్సు కాలంలో దీనిని వాడుకొని, కుటుంబ కలతలను సవరించుకోమని రచయిత కోరుతున్నాడు. మరి మనం అలా చేద్దామా!

ఇట్లు దీవెనలతో...

**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**

## పీఠమునకు ముందు వేడుకొను జపము

నా రక్షకుడా! యేసు, మరియ, యోసేపుల ఆదర్శ తిరుకుటుంబం వలె మా క్రైస్తవ కుటుంబ జీవితాలను జీవించలేకపోతున్నాము. ప్రభువా! ఈ పరిశుద్ధ స్లీవ మార్గము మాకు సరియైన సమయం, సందర్భం. అన్ని కుటుంబాలలో ఉన్నట్లే మా క్రైస్తవ కుటుంబాలలో కూడా లోటుపాట్లున్నాయి, చీకటి పర్వాలున్నాయి. వాటిని అధిగమించి, పవిత్ర జీవనం గడపటానికి మీరు మాకు ఒసగిన ఆజ్ఞలకు, ఆదేశాలకు కట్టుబడి జీవించే కుటుంబాలుగా మార్చండి. ప్రతి కుటుంబం ఇంటా బయట అనేక ఒత్తిడులకు లోనుకాక తప్పదు. అయినా ఒత్తిళ్లు కారణంగా కుటుంబ సంబంధాలు ఛిద్రం కాకుండా మీ యొక్క సహాయంతో జాగ్రత్తపడి వాటి నుండి బయటపడేటట్లు చేయండి. ఈ యొక్క పరిశుద్ధ స్లీవ మార్గములో పాల్గొన్న మేమందరము కూడ మా దైనందిన కుటుంబ జీవితాల్లో మీ యొక్క ప్రేమను, కరుణను ఆస్వాదించి, అటువంటి ప్రేమనే మేము కూడా మా బిడ్డలకు, తల్లిదండ్రులకు, అన్నదమ్ములకు, అక్క చెల్లెళ్లకు, వృద్ధులకు, ఇరుగు పొరుగువారికి, బంధుమిత్రులకు పంచుతూ మంచి క్రైస్తవ కుటుంబాలుగా సుఖశాంతులతో వర్థిల్లునట్లుగా దీవించమని ఆశించుచున్నాము. ఆమెన్.

## మొదటి స్థలము
## పిలాతు క్రీస్తు ప్రభువునకు మరణదండన విధించుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

తల్లిదండ్రుల పట్ల పిల్లలకు బాధ్యత ఉంది. "తండ్రిని గౌరవించువాడు తన పాపములకు ప్రాయశ్చిత్తం చేసికొనినట్లే. తల్లిని సన్మానించువాడు నిధిని చేసికొనినట్లే. తండ్రిని సన్మానించు పుత్రుని అతని పుత్రులు సంతోషపెట్టుదురు. అతని ప్రార్థనను దేవుడు ఆలించును. తండ్రిని ఆదరించువాడు దీర్ఘాయుష్మంతు డగును. తల్లిని సంతోషపెట్టువాడు దేవునికి విధేయుడైనట్లే" (సీరా 3:3-6) అని పరిశుద్ధ గ్రంథము మనకు తేటతెల్లముగా తెలియజేస్తుంది. ప్రియులారా! ఆనాడు పిలాతు క్రీస్తుప్రభువుకు మరణదండన విధించినట్లే, ఈనాడు మనమందరం కూడా మన సొంత తల్లిదండ్రులను, నవమాసాలు మోసి, కని పెంచిన వారిని దండించక, వారిని నిర్లక్ష్యము చేయకుండ, వారు పంచిన ప్రేమను, మనలో నింపిన విశ్వాసంను గురించి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! మీ పోలికలో మమ్ములనందరిని సృష్టించి, సహసృష్టికర్తలుగా మలచి, అందరికి మంచి తల్లిదండ్రులను ఒసగినను మేము మాత్రము మా తల్లిదండ్రులను వారి వృద్ధాప్యస్థితిలో సరిగ్గా ఆదరించకుండా మరణ అవస్థ పాలుచేస్తున్నాము. ఈ దు:ఖకరమైన వక్రబుద్ధిని మా నుండి తీసివేసి, మేము ఎల్లప్పుడు మా తల్లిదండ్రులను ప్రేమిస్తూ, గౌరవిస్తూ, విధేయతతో జీవించే వారిగా మలచమని మిమ్ము మనసారా అర్థించుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## రెండవ స్థలము
## క్రీస్తు ప్రభువు స్లీవను మోయుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

కుటుంబం ఒక చిన్న సమాజం. ఇది వివాహపు అంతస్తులో ఏర్పడుతుంది. వివాహ అంతస్తు దేవుడు స్త్రీ, పురుషులకు ఇచ్చిన ఒక పవిత్ర దివ్య సంస్కారం, ఓ గొప్పవరం, అనుగ్రహం. ఇది దేవుని ప్రణాళిక, ఏర్పాటు. నేటి సమాజంలో వివాహం ఒక తంతుగా మారి బంధాలను త్రెంచుకొని, విడాకులను ఆశ్రయిస్తూ, కుటుంబ జీవితాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారు. వివాహం దేవుని అనుగ్రహం... సిలువ రక్త ఫలమని గుర్తించి ధ్యానించుదుముగాక!

మా రక్షకుడైన యేసువా! మా కుటుంబ జీవితాలలో నీ చిత్తప్రకారము జీవించకుండా, నీ సద్గుణమైన మార్గాలలో పయనించకుండా, మాకు నచ్చిన విధముగా జీవిస్తున్నాము. మా అందరి కుటుంబాలు కేవలం గృహస్థ కుటుంబాలే కాక ఆదర్శ కుటుంబాలుగా, గృహస్థ శ్రీసభగా, మరియ యోసేపు బాలయేసు ఏర్పరచిన పవిత్ర కుటుంబములా జీవించే సుగుణాన్ని అనుగ్రహింపమని మిమ్ము ప్రార్థించుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామి!
**అం:** మా మీద దయగా నుండండి స్వామి!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## మూడవ స్థలము
## ప్రభువు మొదటిసారి స్లీవక్రింద పడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

కుటుంబ వ్యవస్థలో భార్యాభర్తల మధ్య క్రోధము, ఈర్ష్య, పగ, స్వార్థము తాండవిస్తున్నాయి. సహనం కోల్పోయి, మానవత్వం కోల్పోయి, నన్ను నేను ప్రేమించుకుంటూ, నాది అనే స్వార్థంతో కుటుంబాలు జీవిస్తున్నాయి. అందుకే అనుమానం ఎక్కువై, ఏదో ఒకటి అంటగడుతున్న ఈ సమాజం, కడగటానికి ఇబ్బందులు ఉండవని ప్లాస్టిక్ ప్లేట్స్, ప్లాస్టిక్ గ్లాసులు తెచ్చి, వాడి, పారవేసినట్లే ఈ ప్రస్తుత సమాజంలో కుటుంబ సభ్యులను ఉపయోగించి పారవేయటం, గుడ్‌బై చెప్పటం, చివరికి ఇతరులను చెత్తగా భావించే తత్వంతో జీవిస్తూ ఆ ప్రభువు యొక్క ప్రేమను, ఆత్మీయబంధాలను అలవరచుకోకుండా జీవించటాన్ని గూర్చి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! మా కుటుంబంలో ఒకరిపట్ల ఒకరికి ఆత్మీయ బంధాలనూ, ప్రేమ సంబంధాలను బలపరచండి. మేమందరం బాధ్యత కలిగి, పడిపోయిన సమయాలలో అండదండగా ఉంటూ, అనురాగం పంచుకుంటూ, మా సంబంధ బాంధవ్యాలను దృఢపరచుకొనే శక్తిని, ఉత్తేజాన్ని ప్రసాదించండి. మా అనుదిన జీవితాలలో స్వార్థానికి స్వస్తి చెప్పి బలహీన సమయాలలో పడిపోయినను తిరిగి నీతో కలిసి నిలబడి కుటుంబ ఆలనలో, పాలనలో ముందుకు నడిచే మంచి నడవడికను ప్రసాదించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## నాలుగవ స్థలము
## దేవమాత తన కుమారునికి ఎదురుపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

బిడ్డ పుట్టగానే తల్లిదండ్రులకు ఎనలేని సంతోషం. ముద్దుగా పెంచి పోషించి, విద్యాబుద్ధులు చక్కగా నేర్పిస్తారు. బంగారు భవిష్యత్తుకై కలలు కంటారు. గొప్ప ప్రయోజకులుగా తయారుకావాలని వారి క్షేమం కోసం ఎన్నో త్యాగాలు చేస్తారు. ఒకవేళ బిడ్డలు కష్టాలలో, బాధలలో ఉంటే ఓదార్చి, వారి కోసం తపిస్తారు, ప్రార్థిస్తారు. కాని ఇప్పటి తరాలలో బిడ్డ మనస్తత్వాలు మారిపోతున్నాయి. తల్లిదండ్రులు బిడ్డలపై పెట్టుకున్న ఆశలు కలలుగానే మిగులుతున్నాయి. బిడ్డల జీవితాలు తల్లిదండ్రులకు తీరని వేదనను కలిగిస్తున్నాయి. ఐనను తల్లిదండ్రుల ప్రేమ బిడ్డలపై అనంతం, అపారం. ఆ గొప్ప ప్రేమను గూర్చి ధ్యానించుదము గాక!

మా రక్షకుడైన యేసువా! మా తల్లిదండ్రులు మాపై పెట్టుకున్న ఆశలకు తగ్గట్లుగా, వారి ఆలోచనల ప్రకారము జీవించుటకు మంచి నడవడికను ప్రసాదించండి. నిరాధరణ నీడలో ఇక మా జనని జనకులను వదిలివేయకుండా, వారిని ఎల్లప్పుడు సంరక్షిస్తూ, ఆదరిస్తూ జీవించే వారిగా మలచమని మిమ్ము ప్రార్థించుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామి!
**అం:** మా మీద దయగా నుండండి స్వామి!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఐదవ స్థలము

## స్లీవను మోయుటకు సిరేనియా సిమోనుడు తోడ్పడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

కుటుంబ జీవితం అంటే భార్యభర్తలు, తల్లిదండ్రులు, అక్క చెల్లెల్లు, అన్నదమ్ములు, వీరంతా ఐక్యమత్యముగా జీవించుటయే కుటుంబ జీవితానికి సంపూర్ణత. కాని ప్రస్తుత ఆధునిక కాలమాన పరిస్థితులలో మనము చూస్తున్నది, అనుభవిస్తున్నది వేరొక కుటుంబ జీవితం. కుటుంబములో అన్నదమ్ముల మధ్య ప్రేమలు, శాంతి సమాధానాలు, సౌభ్రాతత్వం, సోదర భావం, రక్త సంబంధాలు కనుమరుగవుతున్నాయి. ఒకరికొకరు సహాయం చేసుకోకుండా, గౌరవించుకోకుండా, ప్రేమించకుండా చివరికి చెల్లాచెదురుగా విడిపోయి, ఆత్మీయ బంధాలను కోల్పోతున్నారు. ఆనాడు, క్రీస్తు ప్రభువుకి స్లీవను మోయుటకు సిరేనియా సీమోనుడు తోడ్పడినట్లే, ఈనాడు మన అన్నదమ్ములు ఒకరికొకరు సఖ్యతతో కూడిన జీవితాన్ని, ప్రేమానురాగాలతో నిరంతరం జీవించాలి. దేవుడు తల్లిదండ్రుల ద్వారా మనలో నింపిన ప్రేమను గూర్చి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! మా కుటుంబంలో అన్నదమ్ముల మధ్య ఆత్మీయ బంధాలనూ పెంపొందించి, సహృదయ భావాన్ని దృఢపరచండి. అదేవిధంగా, మా కుటుంబంలో కనుమరుగైన శాంతి సమాధానాలను, ప్రేమ ఆప్యాయతలను మీ పరిశుద్ధ సిలువ మహిమ ద్వారా ఐక్యతను చేకూర్చి చేదోడువాదోడుగా మునుముందుకు సాగే భాగ్యాన్ని ప్రసాదించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఆరవ స్థలము

## వెరోనికమ్మ క్రీస్తునాధుని ముఖమును తుడుచుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

మనం చాలాసార్లు మన అనుదిన కుటుంబ జీవితాల్లో మన తోటి కుటుంబ సభ్యుల కంటే మన అందచందాలకు, భౌతికమైన దేహానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటాము. అదే విధముగా కొంతమంది మనుష్యులు చీమలకు పంచదార, పాములకు పాలుపోసి, కుక్కలకు మంచి పౌష్టికాహారము పెట్టి, బాగా ఆదరిస్తూ చివరికి పూజిస్తున్నారు. అదేమిటంటే, మాకు జీవులపై గల దయ అని, పెద్ద వివరణ చెపుతారు. చీమా, పామూ, కుక్క అన్నవి కూడా మన తోటి జీవులే అని వారు జీవకారుణ్యాన్ని గూర్చి ప్రసంగిస్తారు. కాని అదే తోటి మనుష్యులలో కులం, రంగు, జాతి, ధనిక, పేద అంటూ భేదాభిప్రాయాలు, వ్యత్యాసాలు, అసమానతలు చూపిస్తారు. కుటుంబములోనే ఎన్నో అసమానతలను వేలెత్తి, వారి కష్టాలలో, కన్నీళ్లలో వెరోనికమ్మలాగా ముందుకు వచ్చి సాయం అందించడానికి నిరాకరిస్తారు. ఆమె ప్రభువు పట్ల చూపిన ప్రేమను గూర్చి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! మేము అనేకసార్లు ఈ ఇహలోక వస్తువులకు, అందచందాలకు ప్రలోభపడి నిజదేవుడయిన నిన్ను మరచిపోతూ, మీ యొక్క పోలికలో సృష్టించిన మనుష్యలందరిని తక్కువగా చూచి, ఏ జంతువుకో, వస్తువుకో అధిక ప్రాధాన్యత ఇస్తున్నందుకు మమ్ములను క్షమించి బలపరచండి. ఇకనైనా తండ్రీ! మేమందరం మా కళ్లు, హృదయాలు తెరచుకొని మా తోటి వారిని గౌరవిస్తూ, ప్రేమించే గుణాన్ని ఒసగమని ప్రార్థిస్తున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఏడవ స్థలము
## యేసునాధుడు రెండవసారి స్లీవక్రింద తూలిపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

కని, పెంచే తల్లిదండ్రులే కనిపించే దైవాలు. అహంతో, స్వార్థంతో, కళ్లు కావరమెక్కి ఎవరైనా కాదన్నా ఇదే సత్యం. ఎందుకంటే అమ్మ, నాన్న లేనిది ఈ సృష్టిలో జన్మలేదు. "తల్లిదండ్రులను గౌరవించుదువుగాక" (నిర్గమ 20:12) అనేది దేవుని ఆజ్ఞలలో నాలుగవదిగా చిన్ననాడే నేర్చుకున్న మనం, ఎంతో సునాయాసంగా దేవుని శాసనాన్నే కాలరాస్తూ కఠినమైన మనసులతో, మన ఇంట్లోని ప్రత్యక్ష దైవాలను చిత్రహింసలు పెడుతూ, తోబుట్టులపై అజమాయిషి చేస్తూ, వారి ఎదుగుదలకు అడ్డుపడుతూ వారిని కుంగదీస్తాం. వారి పతనానికి కారణమౌతాం. అలా కాకుండా కష్టసమయాల్లో కూడా ఇతరుల అభివృద్ధికై పాటు పడుతూ... క్రీస్తునందు నిలబడుతూ ముందుకు సాగుటను గూర్చి ధ్యానించుదము గాక!

మా రక్షకుడైన యేసువా! మా అనుదిన జీవితాల్లో మేము మా తల్లిదండ్రులను కంటతడి పెట్టకుండా, గౌరవించే బిడ్డలుగా మలచండి. మాలో ఉన్న దురభిప్రాయాలకు, కఠినమైన మనస్సులకు, రాతి హృదయాలకు స్వస్తి చెప్పి బలహీనతతో పడిపోయినను మరల మీయందు నిలబడి మా అమ్మ, నాన్నల ఆలనలో, పాలనలో ముందుకు నడిచే భాగ్యాన్ని ప్రసాదించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఎనిమిదవ స్థలము
## యేసువు పుణ్య స్త్రీలను ఓదార్చుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

బిడ్డ జన్మించినప్పటి నుండి దేవుని భయభక్తులతో పెంచాలి. "తల్లిదండ్రులారా! మీ పిల్లలకు కోపము రేపక వారిని క్రమశిక్షణలోను, ప్రభువు బోధనలోను పెంచుడి" (ఎఫెసీ 6:4). వారి బాల్యదినములందే సృష్టికర్తను స్మరించే వారినిగా చేసి, దేవునిని విస్మరించకుండా కతోలిక సత్యములోను, పుణ్య మార్గములోను, మంచి సద్గుణాలలో నడిపించాలి. లేనిచో, నేటి ఆధునిక ప్రపంచములో మనము చూస్తున్నట్లుగా అనేక కుటుంబాలలోని తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కుమారులు, కోడళ్లు, కుమార్తెలు మనోవేదనకు గురి చేస్తున్నారు. ఆ విధముగా కాకుండా, మన తల్లిదండ్రులను మానసికముగా, శారీరకముగా వారి బాగోగులను చూసుకుంటూ, ఆ క్రీస్తువలె వారిని పరిపూర్ణమైన మనస్సుతో ప్రేమించి ఆదరించుటను గూర్చి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! ఆనాడు మీరు స్లీవను మోస్తున్నప్పుడు మీకు ఎదురైన పుణ్యస్త్రీలకు ఓదార్పును, అభయాన్ని ఒసగినటులనే మేమందరము కూడా మా తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు వృద్ధాప్యంలో ఆదరణను, అభయాన్ని, కరుణను, మంచి హృదయంను, ప్రేమను చూపించే బిడ్డలుగా మలచమని మిమ్ము ప్రార్థించుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## తొమ్మిదవ స్థలము

## ప్రభువు మూడవసారి స్లీవ క్రింద బోర్లపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

నవమాసాలు మోసి, కని, పెంచిన బిడ్డలే ఆస్తి కోసం, పొలాల కోసం, స్థలాల కోసం తల్లిదండ్రులను హింసించి బాధిస్తున్నారు. వారి తదనంతరం ఆస్తులు పిల్లలకే వస్తాయని తెలుసు. కాని ముందే కావాలి, ఆస్తులే కావాలి... తల్లిదండ్రులు వద్దు. ఇలా మారిపోయింది నేటి సమాజ పరిస్థితి. ఆస్తులు ఇవ్వని తల్లిదండ్రులను హింసించడమే కాదు, అవసరమైతే చంపడానికి వెనకాడని బిడ్డలు ప్రస్తుత సమాజంలో ఎందరో ఉన్నారు. ప్రియులారా! ఆనాడు క్రీస్తుప్రభువు మూడవసారి స్లీవ క్రింద బోర్లపడినట్లే, ఈనాడు మనమందరం కూడా మన సొంత జనని, జనకులను, నవమాసాలు మోసి, పెంచిన వారిని బాధపెట్టకుండా, వారిని హింసించకుండా, వారు పంచిన ప్రేమ ఆప్యాయతలను, మనలో నింపిన దైవభక్తిని విశ్వాసమును ఆదర్శ జీవితమును గురించి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! మా కుటుంబంలో తల్లిదండ్రులు, బిడ్డల మధ్య ప్రేమానురాగాలను, అన్యోన్య పరస్పర బంధాలను పెంపొందించండి. మాలో ఉన్న ఇహలోక ఆకర్షణలకు స్వస్తి చెప్పి బలహీనతలో పడిపోయినను తిరిగి నీతో కలిసి నిలబడి పరలోక సంపదలకై తహతహలాడే హృదయాలుగా మార్చుమని ప్రార్థిస్తున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదవ స్థలము

## యేసునాధుని వస్త్రములను ఒలుచుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

వృద్ధులు రాచమర్యాదలు కోరరు. వారికి ఒక్క పలకరింపు చాలు. అమ్మ తిన్నావా? నాన్నా తిన్నావా? ఆరోగ్యం ఎలా ఉంది? ప్రేమగా ఇలాంటి మాటలు అడిగితే చాలు. వారి హృదయం ఆనందముతో పొంగిపోయి హాయిగా ఉంటారు. నీ కోసం ఎన్నిసార్లు పస్తులున్నారో? భర్త, తల్లిదండ్రులను గౌరవిస్తే భార్య కూడా అత్త, మామలను గౌరవిస్తుంది. అప్పుడు పిల్లలు కూడా పెద్దలను గౌరవిస్తారు అన్న గొప్ప సూత్రాన్ని మేము మా కఠిన హృదయాలలో యింకా తెలుసుకోలేక పోతున్నాము. అలా కాకుండా, మనమందరం మన తల్లిదండ్రుల యొక్క ఔన్నత్యాన్ని తెలుసుకొని, వారు మనకి ఒసగిన సద్గుణాలను గౌరవ మర్యాదలను గూర్చి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! ఆనాడు నీ సొంత ప్రజలే నీ యొక్క వస్త్రములను ఒలుచుటకు కారకులైరి. అటువంటి దుస్థితినే నేడు మేమందరము మా అమ్మ నాన్నలను మా మాటల ద్వారా, చేష్టల ద్వారా ఆదరించకుండా భౌతికంగా, మానసికముగా గురి చేస్తున్నాము. మాలో ఉన్న ఈ చెడు మనస్తత్వాన్ని తీసివేసి, నిర్మలమైన మనస్తత్వాన్ని మా తల్లిదండ్రుల యెడల కలిగి ఉండునటుల దీవించమని ప్రార్థిస్తున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

### పదకొండవ స్థలము

## యేసుని స్లీవపై కొట్టుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

"వివాహము అందరి చేతను గౌరవింపబడవలెను" (హెబ్రీ 13:4) అను దైవవాక్యం వివాహ ఘనతకు నిలువెత్తు సాక్ష్యం. వివాహ బంధంలో ఒకటై కష్టంలోను, సుఖంలోను, వ్యాధిలోను, సౌఖ్యంలోను, నీకు ప్రామాణికముగా ఉందునని మాట ఇచ్చుచున్నాను. ప్రతి నిత్యము నిన్ను ప్రేమించి, గౌరవించెదను" అని వధూవరులు గురువు, విశ్వాసుల సాక్షిగా చేసే ఈ నిత్యప్రమాణంలో ఎంతో ధైర్యం ఉంది. కాని, ఈ జ్ఞానవివాహం అనే దివ్యసంస్కారమును మనము దృఢపరచకుండా మన యొక్క అవసరతలను బట్టి జతపరచిన జంటను వేరుపరుస్తున్నాము. అంతేకాకుండా, రచ్చబండ పంచాయితీలు చేసి, విడాకులంటూ కోర్టుల కెళుతూ, నీవు ఇవ్వని అధికారాన్ని పక్కాగా సొంతం చేసుకొని చక్కని కాపురాలు కూలుస్తూ, క్రీస్తు విలువలను సిలువ వేస్తున్నాం. ఈనాడు మనమందరం కూడా దేవుడు ఏర్పరచిన ఈ పవిత్ర వివాహ అంతస్తును దానిలోని ఘనతను, మర్మాన్ని గుర్తెరిగి, వివాహం ప్రతి సృష్టికి మూలం అని గుర్తిస్తూ, దేవుని ప్రేమను గూర్చి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! మీరు స్థాపించిన జ్ఞానవివాహం అనే పవిత్ర దివ్యసంస్కారమును మేము దృఢపరుస్తూ, మీరు జతపరచిన జంటను వేరుపరచకుండా నిండు నూరేళ్లు, మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లునట్లు మీ యొక్క సృష్టిని ముందుకు నడిపించే భాగ్యాన్ని ప్రసాదించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పన్నెండవ స్థలము

# ప్రభువు స్లీవపై మృతిచెందుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

(క్రైస్తవ ధర్మం ప్రకారం వివాహం ఒక స్త్రీ ఒక పురుషుడు స్వచ్ఛందంగా, యిష్టపూర్తిగా చేసుకొనే ఒక ఒడంబడిక, నిబంధన. ఆ నిబంధన జ్ఞానస్నానం పొందిన స్త్రీ పురుషుల మధ్య జరుగుతున్నప్పుడు ప్రభు క్రీస్తు అనుగ్రహంతో ఆ వివాహబంధం ఒక దివ్యసంస్కార స్థాయికి చేర్చబడి, క్రైస్తవ దంపతులకు దిశా నిర్దేశం చేస్తుంది. కాని, మన క్రైస్తవ కుటుంబం, వివాహ, సమాజ వ్యవస్థలను మనము సరియైన మార్గ నిర్దేశములో అనుసరించకుండా వరకట్నాలు, పురషాధిక్య భావాలు, స్త్రీల పట్ల చిన్న చూపు, శ్రమ దోపిడీ, అణచివేత, ఆడసంతానం వద్దు – మగసంతానం ముద్దు, లింగ వివక్ష, బానిసత్వం వంటి అవమానకర ఆచారాలకు, సంప్రదాయాలకు బానిసలమై వాటిని ప్రశ్నించకుండానే గుడ్డిగా మన క్రైస్తవ కుటుంబ జీవితాల్లో పాటిస్తున్నాం. అలా కాకుండా కుటుంబ జీవితానికి ఆదర్శమైన, మూలమైన యేసు, మరియ, యోసేపు గార్ల వలె జీవించటాన్ని గూర్చి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! ఏ విధముగానైతే ఆనాడు మీరు స్లీవపై మృతి చెందినారో, ఈనాడు మేమందరం కూడా మా క్రైస్తవ కుటుంబ, వివాహ, సామాజిక వ్యవస్థలో ఉన్న అవమానకర ఆచారాలకు, సంప్రదాయాలకు మరణిస్తూ యికనైనా మీయందు మా కన్నులకు, హృదయాలకు కనువిప్పు కలిగి ఒక సక్రమమైన మార్గములో నడిచే బిడ్డలముగా మలచమని ప్రార్థిస్తున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదమూడవ స్థలము
## క్రీస్తు ప్రభు శరీరమును స్లీవ నుండి దించుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

మనిషికి ఉన్న శ్రేష్టమైన హోదా ఆత్మగౌరవము. మనుష్యుల మధ్య వంశం, వర్ణం, సాంఘిక స్థితిగతులు, భాష, ప్రాంతం, మతం మున్నగు కారణాల వలన అంతరాలు ఏర్పడ్డాయి. వీటి వలన గౌరవమర్యాదలలో కూడ వ్యత్యాసం కనిపిస్తుంది. స్వంత ఆలోచనలు, స్వీయ జీవిత విధానం, వివిధ విషయాలలో ఏర్పరచుకొనిన స్వీయ దృక్పథాలు ఒకనికి ఉన్న ఆత్మగౌరవాన్ని సూచిస్తాయి. ఒక ఉద్యోగం వలనగాని, ఒక పెద్ద వంశస్థుడని గాని, ఒక అందంవలనగాని, పొందే గౌరవం కన్నా ఒక వ్యక్తి తనకున్న అభిరుచులను బట్టి, తాను పాటించే గుణగణాలను బట్టి పొందే గౌరవం చాలా గొప్పది. ఆ విలువ, గౌరవం క్రీస్తునందు మాత్రమే లభించునని ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! మేమందరం కూడా నీ సృష్టిలోని ప్రతిబింబాలము, దైవస్వరూపాలము. ప్రతి ఒక్కరిని మేర మర్యాదలతో చూడాలని చెప్పావు. నిన్ను నీవు ప్రేమించుకొనునట్లు ఇతరులను కూడ గౌరవించమని తెలియజేసావు (యోహాను 13:34). "మేమందరం మా దేహాల్ని గౌరవించాలని, మా అవయవములను అపవిత్రపరచకూడదని, వాటిని దుర్నీతి సాధనములుగా మార్చకూడదని" (రోమా 6:13). పునీత పౌలు భక్తుడు ద్వారా హెచ్చరించావు. అయిననూ మా బలహీనత వలన, మా పొరుగువారిని, మా కుటుంబాల్లో ఉన్న వారిని అవమానపరుస్తూ, వారి ఆత్మగౌరవాన్ని మట్టిపాలు చేసితిమి. తండ్రీ! ఇకనైనా మా పొరుగువారి యొక్క ఆత్మగౌరవాన్ని మట్టిపాటు చేయకుండా, ఆత్మవంచన చేయకుండా రెట్టింపు గౌరవంతో ఆదరించే బలాన్ని దయచేయుమని ప్రార్థిస్తున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదునాలుగవ స్థలము
## యేసునాథుని శరీరమును సమాధిలో ఉంచుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

కుటుంబం ఒక చిన్నపాటి ప్రేమ సమాజం. కుటుంబాన్ని ఐక్యతలో నడిపించేది ప్రేమ. మన కుటుంబాల ఐక్యతకు మాదిరి దేవుడే. పునీత రెండవ జాన్‌పాల్ పాపుగారు చెప్పినట్లు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తుంది, బలపరుస్తుంది. కాని, మనం మాత్రము మన కుటుంబాలలో ప్రేమ అనే సుగుణంతో జీవించకుండా, నాది – నేను అన్న స్వార్థపూరితమైన హద్దులతో జీవిస్తూ, కుళ్లు కుతంత్రాలు, చెడు ఆలోచనలు,చెడు భావాలు, అసూయ, ఈర్ష్యతో ముందుకు కొనసాగుతున్నాం. ఆ విధముగా కాకుండా భార్యభర్తలు, తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లెల్లు మధ్య ప్రేమ ఐకమత్యముతో ఉండి, ఒకరియెడల ఒకరు ప్రత్యేక శ్రద్ధను కలిగి ఉండేలా జీవించటాన్ని గూర్చి ధ్యానించుదముగాక!

మా రక్షకుడైన యేసువా! ఆనాడు మీరు ఏవిధముగానైతే సమాధిలో ఉంచబడినారో, ఈనాడు మేమందరం కూడా మాలో ఉన్న స్వార్థపూరితమైన భావాలను, చంచల మనస్తత్వాలను చెడు ఆలోచనలను సమాధి చేయండి. ఇక నుండయినా మా కుటుంబాలు యేసు, మరియ, యోసేపుల పరిశుద్ధ కుటుంబము వలె విలువలతో, సుగుణాలతో, సద్గుణాలతో వర్ధిల్లు క్రైస్తవ కుటుంబాలుగా జీవించే గొప్ప భాగ్యాన్ని ప్రసాదించమని ప్రార్థిస్తున్నాము తండ్రీ, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## జపము

హే రక్షకుడా! మా అనుదిన కుటుంబ జీవితాలలో ఎన్ని ఆటుపోటులు, ఒడిదుడుకులు, రాగద్వేషాలు, సవాళ్లు వచ్చిన వాటిని మేము ధైర్యముగా ఎదుర్కొనే శక్తిని, దృఢత్వాన్ని మా కుటుంబాలలో ఉన్న ప్రతి ఒక్క బిడ్డకి దయచేయండి. వ్యక్తిత్వ స్వీయవాదం, సౌఖ్యవాదం, భౌతికవాదం, వినిమయవాదం, గర్భ నిరోధక మనస్తత్వం, సాంకేతిక జీవన శైలి అనే అంశాలు, మా కుటుంబ వివాహ దాంపత్య జీవితానికి, శాశ్వతత్వానికి, స్థిరత్వానికి వ్యతిరేకముగా పనిచేస్తున్నాయి. కాబట్టి పెండ్లి, కుటుంబం దేవుని ప్రణాళిక అనే దాన్ని మరియొకసారి దృఢపరచండి. అదే విధముగా తండ్రీ! మా పొరుగువారి కుటుంబ జీవితాల్లో ఉన్న సమస్యలను అర్థము చేసుకొని వారిని ఖండింపక, గృహస్థ శ్రీసభలో చేర్చుకొనే మంచి మనస్సును దయచేసి, కుటుంబం సంపూర్ణ మానవ వికాసానికి దోహదం చేసే పాఠశాలని, ఆ పాఠశాలలో భార్యాభర్తల మధ్య సఖ్యత, స్నేహభావం, పిల్లల మధ్య ప్రేమ, వృద్ధుల పట్ల దయ, అన్యోన్యతను వెల్లివిరిసే కుటుంబాలుగా మమ్ములను ముప్పదంతలుగా, అరువదంతలుగా, నూరంతలుగా ఆశీర్వదించమని ఈ యొక్క పరిశుద్ధ స్లీవ మార్గములో మిమ్ములను అర్థిస్తున్నాము తండ్రీ! ఆమెన్.

(పరిశుద్ధ పాపుగారి తలంపు కొరకు 1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

ఉత్తమ మనస్తాప జపము.

❊ ❊ ❊ ❊

# 3. దైవకారుణ్య కోణంలో సిలువ మార్గము

- బ్రదర్ బొట్టె మనోహర్



కారుణ్య క్రియలు చేస్తున్న వారిని గూర్చి ప్రభువుకు అమితమైన సంతోషం కలుగుతుంది. వీటి ఆధారంగానే ప్రభువు కడరా దినమందు ప్రతి ఒక్కరిని తీర్పు చేస్తాడని మనకు బాగా తెలుసు (మత్తయి 25:31-46). కారుణ్య క్రియలను ఇతరులకు చేసినపుడు తనకే చేసినట్లు ఆయన భావిస్తాడు. ఈ విషయంలో మనము అశ్రద్ధ చూపితే ఆయన సహించడు. అతడు పడిన సిలువ వేదనలను, శ్రీసభ సభ్యులయిన తనవారిలో ఇపుడు ఆయన పడుతున్న శ్రమలను మనం పట్టించుకొని, మన హృదయాలలో నిజమైన కనికరం కలగాలి. మొదటగా ఆయన శ్రమలను సిలువ మార్గమందు ధ్యానించి, ఇతరుల బాధలను గమనించి, వారికి సేవచేయ మనము పూనుకోవాలి. అందుకు మన ప్రార్థన ద్వారా ఆయన మన మనసులలో ప్రభావాన్ని లోతుగా నాటగలడు. కనుకనే ఆయన జీవితమును, పడిన శ్రమలను ధ్యానిస్తూ ఉంటాము. ఉత్సాహంతో కృషిసల్పి, ఇతరులకు ఉపశమనం కలిగించి, సేవా కార్యక్రమాలను నెరపాలి. ఆవిధంగా ఇతరులలో క్రీస్తును దర్శించుకోవాలి. అలానే ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టి, ఇతరులకు రక్షణను అందివ్వాలి. ఇందుకుగాను "దైవకారుణ్య కోణంలో సిలువ మార్గము"ను బ్రదర్ బొట్టె మనోహర్ రూపొందించాడు. దీనిని మనం ఉపయోగించుకొని కారుణ్యంతో నిండిన మనుష్యులముగా సంఘంలో జీవింప ప్రయత్నించుదము.

ఇట్లు దీవెనలతో...

**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**

## పీఠమునకు ముందు వేడుకొను జపము

కరుణాసాగరులైన సర్వేశ్వరా! మీరు ఇశ్రాయేలుల పట్ల ఎనలేని కరుణ, ప్రేమ, విశ్వసనీయతను చూపి, వారిని బానిసత్వము నుండి విడిపించారు. అంతటితో మీ కరుణా ప్రవాహమును చాలించుకోక మీ ఏకైక కుమారుని ఈ లోకరక్షణార్థం అవమానాలు, బాధలు అనుభవించి స్లీవమీద మృతినొందుట ద్వారా మరియొకసారి నూతన ఇస్రాయేలు ప్రజలమైన మాకు మీ రక్షణకార్యాన్ని ప్రత్యక్షపరచారు. ప్రభూ! విరిగి, నలిగి, కృంగి కృశించిన వారిని లేవనెత్తి బలపరచి ఆదరించారు. మానవ నేత్రములకు అంతుపట్టని కరుణను కన్నులకు కట్టినట్లు మీ కుమారుడు సిలువ మోయుటలో చూపించారు. ఎంతటి ఘోరపాపినైన క్షమించి కరుణించారు. మా రక్షకుడైన యేసును యూదులు హత్యచేయుటకు తీసుకుపోయిన ఈ కఠినమార్గమందు కూడా మీరు మీ కరుణను అనేక విధాలుగా కురిపించారు. తండ్రివలె కనికరము కలిగి జీవించమని ఈ పరివుద్ధ సిలువ మరణం ద్వారా మాకు నేర్పించారు. పవిత్ర సిలువ మరణం ద్వారా ఆధ్యాత్మికముగా, సాంఘికముగా ఎన్నో కారుణ్యక్రియలు చూపారు. ప్రభువా! మేము ద్రోహము చేసినందుకుగాను మహా ఆవేదనతో ఈ స్లీవ పాటులను ధ్యానించుకొనుచున్నాము. కావున ప్రభూ! మేము మీకు విరుద్ధముగా చేసిన పాపములను లెక్కింపక ఈ పవిత్ర సిలువ మార్గంలో భక్తితో పాల్గొనడం ద్వారా మీ కరుణతో మమ్మల్ని నూత్నీకరిస్తారని ఆశించుచున్నాము. ఆమెన్.

## మొదటి స్థలము
## కరుణామయునికే కనికరములేని తీర్పు

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

మంచి సమరీయుని సామెత మానవ జీవితము యొక్క అర్థాన్ని తెలియజేస్తుంది. దేవుడే స్వయంగా మన వద్దకు వచ్చాడు. మనపట్ల సోదరుడుగా ప్రవర్తించాడు. క్రీస్తు ద్వారా మన గాయాలకు కట్టుకట్టాడు. మన మంచి సమరీయుడు అతడే. అందువలన ధర్మశాస్త్ర బోధకుడు తన పాత ఆలోచనల్ని పూర్తిగా మార్చుకోవాలని క్రీస్తు హెచ్చరించాడు. సోదరుడు అనేవాడు మనకు వెలుపల ఉండడు. మనలోని సోదరభావం నుండి సోదరుడు అనే వానిని మనం కనుగొంటాం. అప్పుడు మనము ఇతరునికి సోదరుడుగా ఉంటాం. పొరుగువాని పట్ల కనికరంతో ప్రవర్తిస్తాం. మన కంటికి కనిపించే పొరుగు వానిని ప్రేమిస్తూ అదే ప్రేమను కంటికి కనబడని దేవుని మీద ప్రేమగా మార్చుకుంటాం. పొరుగు వానిని ఆదరించే ప్రేమలో, దేవుని ఎడల ప్రేమ ప్రతిబింబిస్తుందని ధ్యానించుదము.

రక్షకుడైన క్రీస్తు ప్రభువా! నీకు నీవు తగ్గించుకొని పేదరికంలో దీనస్థితిలో జన్మించావు. కుష్ఠ రోగులకు స్వస్థతను, కుంటి వారికి నడకను, గ్రుడ్డివారికి చూపును, ఆకలితో ఉన్న వారికి ఆహారమును, వ్యభిచారంలో పట్టుబడిన స్త్రీకి విముక్తిని, మరణించిన వారికి జీవమును ఇచ్చావు. చివరకు పెద్దల చేత ధర్మశాస్త్ర బోధకుల చేత తిరస్కరింపబడి, మరణతీర్పు పొందావు. ప్రభూ! మేము ఈ భూలోకంలో సత్యాన్ని సమాధి చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నామే కాని సత్యమునకు సాక్షిగా నిలువలేకపోతున్నాము. మీ కరుణ ద్వారా మేము సత్యమునకు సాక్షిగా ఉండే బిడ్డలుగా మార్చుమని వేడుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## రెండవ స్థలము
## కరుణామయుని భుజముపై కఠిన సిలువ

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసుప్రభువు మన పాపములు బలహీనతల సమ్మేళనమైన స్లీవను సహనంతో మోయుటకు పూనుకున్నాడు. ప్రభువు మోసే స్లీవ మనము మోయవలసి ఉన్నది. కాని యేసే సహనంతో ఒక్క మాటైనా అనకుండా సకల మానవాళిని రక్షించాలనే తలంపుతో స్లీవను ప్రేమతో స్వీకరించారు. ప్రభువు కనబరచిన సహనం, కరుణ అంత ఇంత కాదు. కరుడుగట్టిన పాపాత్ముల పట్ల కూడా తన సహనాన్ని కోల్పోలేదు. ఏ క్షణానైతే క్రీస్తు స్లీవను స్వీకరించాడో అప్పుడే లోకానికి కళ్యాణం వచ్చిందని చెప్పవచ్చు. సహనం అనే సద్గుణముతోనే ప్రభువు చివరి వరకు తండ్రి ప్రణాళికను కార్యరూపం దాల్చుటకు పూనుకొనుటను ధ్యానించుదముగాక.

ప్రభువా! మేము మా జీవితాలలో సహనం లేక నానా శ్రమలు అనుభవిస్తున్నాము మానవుల పట్ల మీరు ప్రదర్శించిన సహనాన్ని గ్రహించక తోటివారి యెడల నిర్ధాక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నాము. కోపతాపాలతో ఇతరులపై మా ప్రతాపమును చూపిస్తుంటాము. గోటితో పోయేదాన్ని గొడ్డలి వరకు తెచ్చుకుంటు న్నాము. మేము సహనం కలిగి ఉండడం దైవ వరమని, అది సర్వాన్ని సాధిస్తుందని, అది గట్టి విశ్వాసాన్ని ప్రసాదిస్తుందని తెలిసికొనుటకు కావలసిన జ్ఞానమును దయచేయుమని వేడుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## మూడవ స్థలము
## కరుణామయుడు మొదటిసారి స్లీవ క్రింద పడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

"భారముచే అలసిసొలసియున్న సమస్త జనులారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి ఒసగెదను. ఎందుకన నా కాడి సులువైనది నా బరువు తేలికైన"దని అందరి బరువులు తేలిక చేశాడు. కాని మనము మాత్రం లేనిపోని నిందలు వేసి సిలువ భారాన్ని ఆయనపై మోపాము. ప్రభుని శరీరము గాయాలమయమై నడవడానికి కూడా శక్తిలేక సిలువను మోస్తూ మొదటిసారిగా స్లీవక్రింద పడినాడు. కాని ఆయన కల్వరి ప్రయాణం అంతటితో ఆగిపోలేదు. మరల లేచి తన కరుణా ప్రవాహాన్ని కల్వరి ప్రయాణంతో కొనసాగించాడు. ప్రభువుకి ఇది ప్రారంభమేనని ఇంకా చాలా ఆవేదన అనుభవించాల్సి ఉందని స్పష్టంగా తెలుసు. అందుకే భారమైన స్లీవమ్రానును తిరిగి స్వీకరించాడని ధ్యానించుదము గాక.

ప్రభువా! నిజానికి నిన్ను బాధపెట్టినది ఆ స్లీవమ్రాను కాదు. ఆ స్లీవమ్రానులా గట్టిగా మొద్దుబారిన మా హృదయాలే. ఆనాటి యూదులు మిమ్ము ఒక్కసారి మాత్రమే స్లీవను మోయించి, హత్య చేశారు. కాని మేము మాత్రం మా కోపము, అసూయ, అవినీతి అనే దుర్గుణాల ద్వారా అనుక్షణం నిన్ను మా స్లీవ భారంతో పడవేస్తున్నాము. మేము మా జీవితాలలో అపజయాల పాలైనప్పుడు కృంగిపోకుండా సమస్యలను ఎదుర్కొనే ధైర్యమును ప్రసాదించమని నిన్ను వేడుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## నాలుగవ స్థలము

## దివ్యకారుణ్యము కనికరమాతకు ఎదురుపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

కరుణ హృదయం గల యేసుప్రభుని సమస్త ప్రపంచమునకు చూపించింది కృపారసముగల మరియమాత. 'కృపారసము గల మాత' అని ఆమెను కొనియాడుటకు రెండు కారణాలున్నాయి. మొదటిగా, మరియ కృపామయుడు, కరుణామయుడైన యేసుప్రభువుకు జన్మనిచ్చింది. రెండవదిగా, తన ద్వారా తన కుమారుని కారుణ్యాన్ని మనకు తెలియజేసింది. ఆయన కారుణ్యము వలన మనం పొందే నూతన జీవితాన్ని కూడా అనుగ్రహించాడు. సృష్టిలో ఉన్న పాపాత్ములను రక్షించుటకు వారిని తన బిడ్డలుగా అక్కున చేర్చుకొని కృపారసముగల మాతగా తన కుమారుని కరుణను వారికి ఒసగుటను ధ్యానించుదముగాక.

ప్రభువా! కిరాతకులు నీకు కలుగజేసే శారీరక వేదన కన్నా నీవు మరియమాతకు ఎదురుపడినపుడు నీవు అనుభవించిన మానసిక వేదన భరించరానిది. ప్రభూ! మేము మా జీవితంలో కష్టాలలో ఉన్న వారికి ఎదురవుతాము. అలాంటి సందర్భాల్లో వారిని మేము హేళన చేయక మరియమాత వలె కనికరముతో కష్టాలలో ఉన్న వారిని ఓదార్చే సోదరభావాన్ని దయచేయుము. వ్యాకులముతో నిండిన కనికరమాత! మా చూపులతో, ప్రవర్తనతో తోటి వారికి కరుణను పంచే సుగుణాన్ని దయచేయుమా. పాపాత్ములమైన మా కోసం, పాపాత్ములైన సమస్త ప్రజల కోసం ప్రార్థించి, దేవుని దయకు, యేసుప్రభుని కారుణ్యమునకు పాత్రులను చేయుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఐదవ స్థలము

## కరుణామయుని స్లీవను సిరేనియా సీమోనుడు చేకొనుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసుప్రభువు అనేకమంది రోగులను స్వస్థపరిచారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను నయం చేశాడు. ఆయన రోగిని తాకి స్వస్థపరిచాడు. ఆయన అంగీ అంచును తాకిన రక్తస్రావ రోగికి స్వస్థతనిచ్చాడు. జ్వరపీడితురాలైన పేతురు అత్తను సందర్శించి ఆమెను స్వస్థపరిచాడు. ప్రభువు మనల్ని కూడా ప్రతి నిత్యము ఆరోగ్యవంతులుగా చేస్తున్నాడు. కావున మనం, పేతురు అత్తగారు స్వస్థత పొందిన తరువాత ప్రభువుకు పరిచర్య చేసినట్లు ప్రభువుని రోగుల్లో దర్శించి, వారికి సేవలు చేయడమే మనం ప్రభువునకు చేసే పరిచర్య. అందుకే "రోగినై ఉన్నప్పుడు నన్ను పరామర్శించితిరి" అని ప్రభువు పలికినట్లు రోగులను పరామర్శించాలి. రోగులను పరామర్శించడమంటే అనారోగ్యంగా ఉన్నవారికి ఏది అవసరమో, వాటిని తక్షణమే ఇచ్చి, వారిని ఓదార్చుటను ధ్యానించుదముగాక.

ప్రభువా! మీరు సిలువను మోయు మార్గంలో అణువణువున మాకు ఎన్నో పాఠాలు నేర్పిస్తున్నావు. మీరు రక్షణ ప్రణాళికను కార్యరూపం దాల్చుటలో ఎంతోమంది ఎన్నో విధాలుగా సహకరించారు. మేము కూడ ఇతరులు చేరుకోవలసిన గమ్యాలకు మా ప్రార్థన, క్రియలతో కూడిన విశ్వాసం ద్వారా సహకరించే గొప్ప భాగ్యాన్ని దయచేయుము. హృదయాంతరంగంలో బాధపడే వారిని, హృదయ వేదనను బయటికి చెప్పుకోలేనివారిని, ప్రేమానురాగాలను పొందలేని వారిని మేము పరామర్శించేలా చేయుము. మేము ఈ భూలోకంలో ఇతరులు మోక్షం చేరుటకు మా వంతు కృషి చేసే మంచి మనస్సును దయచేయుము, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఆరవ స్థలము

## కరుణామయుని కస్తిని చూచి స్పందించిన వెరోనిక

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసు సిలువ పయనంలో అందరు ప్రేక్షకులే కాని కొందరు మాత్రమే పాత్రదారులు అయినారు. ఎందరో ప్రభుని శరీరంపై పారే రక్తధారలను చూస్తున్నారే కాని ఎవరూ స్పందించలేకపోతున్నారు. కాని ఒక స్త్రీ మాత్రం ఎవరు ఏమైనా అనుకోని అని బిడియం, భయం వదిలి ప్రభు చెంతకు వచ్చి రక్తసిక్తమైన ముఖమును తుడిచెను. ఆమెయే పునీత వెరోనిక. నిజమైన కనికరం అంటే "అయ్యో" అనే భావాన్ని వెళ్లడించి తప్పుకోవడం కాదు. కాని, అవసరములోనో, బాధలోనో ఉన్న వానిని పట్టించుకోవడం. కనుకనే వెరోనిక క్రీస్తుప్రభుని ముఖమును ధైర్యంతో తుడిచి తను పుణ్యమును మూటగట్టుకున్నది. క్రీస్తుకు నిజమైన సహోదరినిగా మారింది. కనికరం అనేది క్రియాశీలంగల గుణం. అది ఎంతైన త్యాగం చేస్తుంది. అన్ని విధాలా బాధ్యతలను చేపడుతుంది. శాయశక్తుల కృషి సల్పుతుంది. పూర్తి సహాయాన్ని అందించి పనిని పూర్తి చేస్తుంది. పునీత మిలాన్ ఆంబ్రోసుగారి మాటల్లో "ఒకనిని తోడివానికి సోదరునిగా మార్చేది కనికరమే కాని బంధుత్వం కాదు" అని ధ్యానించుదముగాక.

ప్రభువా! మీరు మమ్మల్ని మీ పోలికతో సృష్టించావు. అందమైన నీ గుణగణాలను సమానంగా ఎటువంటి పక్షపాతం లేకుండా ఇచ్చావు. కాని మేము మాత్రం మా పాపముల ద్వారా నిన్ను అందవికారంగా తయారు చేసాము. యూదులు విస్మరించిన మానవతా ధర్మాన్ని వెరోనిక చక్కగా నిర్వహించింది. ఒకనికి దేవునిపట్ల ప్రేమ ఉన్నంత మాత్రాన, అది పొరుగువారి మీద ప్రేమకు సూచన కాదని మాకు తెలియజేసావు. కావున ప్రభూ! మేము మీ కరుణాకటాక్షము వలన వెరోనికకున్న ధైర్యమును ఒసగి, ఒకరినొకరు ప్రేమించుకునేలా తయారు చేయుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)
**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఏడవ స్థలము
## కరుణామయుడు రెండవసారి స్లీవక్రింద తూలిపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

ప్రభువు నడక వేగం తగ్గింది. ప్రభుని చూసి సైనికులు హేళనగా నవ్వుతూ గర్వంగా తలలెత్తి ప్రభుని హింసిస్తూ నడువమని తొందర చేసారు. కల్వరి దగ్గరకు వెళ్తున్న కొలది సిలువ భారమైపోతున్నది. సిలువ మోయాలనే దృఢ సంకల్పం ఉంది కాని శరీరం సహకిరంచక తూలి రెండవసారి సిలువక్రింద పడిపోయాడు. ఒక సమయంలో నాయకుడు లేని జనాన్ని చూచి, కరుణామయుని ప్రేవులు తరుగుకొనిపోయాయి. అది గుర్తుకువచ్చి ఆత్మబలాన్ని పుంజుకొని మన దీనావస్థను గమనించి లేచి మరలా స్లీవను మోయుటను ధ్యానించుదముగాక.

ప్రభూ! మేము మా అనుదిన జీవితంలో ఎన్నో అపజయాలను ఎదుర్కొని కృంగి కృశించిపోతున్నాము. ముఖ్యంగా యువతీ యువకులు ఆత్మహత్యలకు లోనై నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మేము అపజయాలే విజయానికి సోపానాలని, ఓటమే గెలుపుకి తొలిమెట్టని మరచి వెనుకకు మరలిపోతున్నాము. మేమంత ఆరంభశూరులమే గాని కార్యసాధకులము కాలేకపోతున్నాము. ప్రభూ! మేము అపజయాలను ఎదుర్కొన్నప్పుడు నిరాశకు లోనుకాకుండా మా తప్పులను తెలుసుకొని, అవి పునరావృతం కాకుండా చేసుకొని, మరలా విజయం వైపు మా ప్రయాణాన్ని కొనసాగించునట్లు దీవింపుడని వేడుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఎనిమిదవ స్థలము

## దయార్థ్ర హృదయుడు పుణ్యస్త్రీలను ఓదార్చుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

ప్రభువు యెరుషలేమును సదా ఓదార్చి నిజంగా ఆదరించాడు. "నా ప్రజలను ఓదార్చుడు, ఓదార్చుడు" అని ప్రభువే ఆశిస్తున్నాడు (యెషయా 40:1). "ఆకాశమా! ఆనందనాదము చేయుము. భూమీ! సంతసింపుడు, పర్వతములారా! సంతసముతో పాడుడు. ప్రభువు తన ప్రజలను ఓదార్చును. బాధలకు గురియైన తన జనుల మీద జాలిచూపును (యెషయా 49:13). ఈ రీతిగా తన ప్రజల్ని ఓదార్చుతూ వచ్చాడు. అతడు అన్ని రూపాలలో వాళ్లను కనికరిస్తూ, ఆదరిస్తూ, ఆదుకొంటూ ఉంటాడు. అతడు చూపే ఆదరణకు హద్దులు లేవు. క్రీస్తుప్రభువు వ్యాధి బాధలతో కృంగిపోయిన వారి మనవులను ఆలకించాడు. వారికి కావలసిన స్వస్థతను, ఓదార్పును ఇచ్చాడు. ఒక కుష్టరోగి వచ్చి ఆయన ముందు మోకరించి, "నీకు ఇష్టమైనచో నన్ను స్వస్థపరచును" అని ప్రాధేయపడగా ఆయన వాని మొరను ఆలకించి జాలిపడి వానిని స్వస్థపరచుటను ధ్యానించుదముగాక.

నేను ఓదార్చువాడను అని పలికిన ప్రభువా! మా సంతోషము ఒకరి దు:ఖంపైనను, మా విజయం ఒకరి అపజయాలపైన, మా శాంతి ఒకరి అశాంతిపైన ఆధారపడి ఉన్నాయి. ఒకరు బాధపడుతుంటే మేము ప్రత్యక్షంగా, పరోక్షంగా హేళన చేసి ఆనందపడ్డామే కాని మేము వారిని ఓదార్చలేకపోతున్నాము. ప్రభూ! మేము మా పొరుగువారి దు:ఖాలను అధికమించడంలో మేము ఒక ఆశాజనకంగా మారడానికై కృషి చేయ అనుగ్రహించండి. మీరు ఒసగిన కనికరంతో దీనులను ఓదార్చి, వారి బాధలను తొలగించే వరాన్ని దయచేయుము. ప్రభూ! నిన్ను అనుసరిస్తున్న మేము మానసికంగా వ్యాధి బాధలతో కృంగి కృశించిపోయిన వారి సమస్యలను తెలుసుకొని కనికరంతో ఓదార్చే ఓర్పును దయచేయమని ప్రార్థించుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)
**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## తొమ్మిదవ స్థలము
## కరుణామయుడు మూడవసారి స్లీవక్రింద బోర్లపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

భారమైన స్లీవమ్రాను మోయడం దాదాపు చివరి దశకు వచ్చింది. కాని మాటలతో చెప్పినంత సులువుకాదు, ఆ భారమైన స్లీవ మోయడం. గాయాలతో కొరడా దెబ్బలతో యేసుని శరీరం నీరసించి బలహీనమైనది. ప్రభువుకు కదులుటకు కూడా శక్తి లేదు. సైనికులు మాత్రం దయాదాక్షిణ్యములేక ప్రభుని కొరడాలతో కొట్టడం మాత్రం మానలేదు. మానవత్వం మంటగలిసింది అనే విధంగా కిరాతకులు హింసిస్తున్నారు. తాను ప్రేమించిన ప్రజలే అలా నరకయాతన పెడుతుంటే బాధను భరించలేక భారమైన స్లీవక్రింద మూడవసారి బోర్లపడిపోవుటను ధ్యానించుదము గాక.

ప్రభూ! మేము నీ సాన్నిధ్యమును మా హృదయాలలో, మా సంఘంలో గమనింపక ఎన్నోమారులు పాపములు చేసియున్నాము. మా పాపముల వలననే మేము నిన్ను అనేకమార్లు క్రింద పడద్రోస్తున్నాము. నీవు మాకు శక్తిని కరుణను ఒసగి నీవు బలహీనుడిగను, దీనుడిగను మారావు. ప్రభూ! మేము చేసిన పాపమునే మరలా చేస్తూ పాప ఊబిలో కూరుకుపోయి లేవలేకపోతున్నామనే నిరాశలో మాకు నూతన ఆశను చిగురింపజేయుము. మేము మా పాపములను పూర్తిగా విస్మరించి జీవించి నీ కరుణావస్త్రమును కప్పి మంచి క్రైస్తవ బిడ్డలుగా తయారు చేయుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదవ స్థలము

## నిర్ణయాలు వరపుత్రున్ని వివస్త్రున్ని చేయుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

"వస్త్రహీనులకు వస్త్రములను ఇచ్చుట" అనునది కారుణ్యంతో చేయవలసిన ధార్మిక కార్యము. ఒంటిమీద బట్టలు లేకుండా ఉండడాన్ని మనం మొదటగా అవమానకరమైన స్థితిగా చూడవచ్చు. మానవుడు పాపం కట్టుకున్న తరువాత తన పాపఫలంగా దిగంబరుడయ్యాడని మనకు తెలుసు. ఇంకో మాటలో చెప్పాలంటే "సిగ్గుమాలిన స్థితియే వస్త్రహీనత". వస్త్రహీనత మృత్యువునకు, పాపమునకు గుర్తుగా ఉంటుంది. పూర్వవేదంలో బానిసల స్థితి, బందీల దైన్యస్థితి కూడా వస్త్రహీనతే. సైనికులు క్రూరమృగాల్లా ప్రవర్తించారు. ఖైదీని నగ్నంగా సిలువవేయు దురాచారాన్ని పాటిస్తూ యేసుప్రభుని వస్త్రములను తీసివేసి, అదృష్టపు చీట్లు వేసుకుంటున్నారు. ఇక్కడ కూడా ప్రభువు వస్త్రదానము చేసి కరుణను చూపుతున్నాడని ధ్యానించుదము గాక.

ప్రభూ! మేము స్వార్థలో పొరుగువారి అవసరాలను గమనింపక మా అవసరాలకు మించి వస్త్రములను ప్రోగుచేసుకుంటూ ఇతరులను దిగంబరులుగా చేస్తున్నాము. నీవు చెప్పిన విషయాలను వినసొంపుగా వింటున్నామేకాని వాటిని ఆచరించలేక మా అనుదిన జీవితాలలో విఫలమవుతున్నాము. కట్టుబట్టలులేని నిరుపేదలను మేము అనుక్షణం చూస్తున్నామేకాని మా క్రియల ద్వారా స్పందించలేకపోతున్నాము. కట్టుబట్టలులేక కలవరపడుతూ జీవించే పేదలపట్ల జాలి, దయ, కనికరం, ఆదరణ కనబరచే బిడ్డలుగా మమ్ములను తయారుచేయుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదకొండవ స్థలము
## దాక్షణ్యధాముని సిలువపై నాటుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

మానవుల రక్షణే దేవుని లక్ష్యం. కరుణామయుని ప్రేమ, రక్షణాయుతమైన ప్రేమ. ఆయన తన ప్రేమ ద్వారా సమస్త మానవాళిని రక్షించాడు. ఆయనొక్కడే తన కరుణ వలన రక్షింపగలిగినవాడు. అందుకే ఆయన ఇలా పలుకుతున్నాడు. "నేను మాత్రమే ప్రభువును. నేను తప్ప రక్షించువాడు ఎవడును లేడు" (యెషయ 43:11). తాను పలికినట్లు ఆయన తన ఏకైక కుమారుని మన రక్షణార్థమై అర్పించి తాను మనలను ఎంతగా ప్రేమించెనో ఈ లోకమునకు తెలియపరచెను. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించి, తన ఏకైక కుమారుని ప్రసాదించెను. ఆయనను విశ్వసించు ప్రతివాడును నాశనము చెందక నిత్యజీవమును పొందుటకై అట్లు చేసెను. దేవుడు తన కుమారుని లోకమును రక్షించుటకు పంపెనేకాని, దానిని ఖండించుటకు పంపలేదు" (యోహాను 3:16,17) అని ధ్యానించుదముగాక.

ప్రభూ! మీరు పరలోకమును వీడి భూలోకమునకు ఏతెంచి, మా మధ్య నివసించి తండ్రి వద్ద వినిన వాటినన్నిటిని మీ బోధనల ద్వారా, చేసిన అద్భుతాల ద్వారా సమస్త మానవాళికి తండ్రి ప్రేమను చూపి, అందరిని రక్షించావు. కరుణామయుడవై అమితమైన తండ్రి ప్రేమను మాకు చూపి, అనేక బాధలను, శ్రమలను అనుభవించి, సిలువలో మరణించి మమ్ములనందరిని ఎంతగా ప్రేమించావో చాటిచెప్పావు. కరుణామయుడవైన దేవా! మాకొసగిన పవిత్రాత్మ ద్వారా మీ ప్రేమతో మా అందరి హృదయాలను నింపి, మీ కారుణ్య సంద్రం నుండి వెలువడే ప్రేమను వ్యక్తపరచండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పన్నెండవ స్థలము
## కరుణామయుడు సిలువపై కన్నుమూయుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

దేవుడు నరునిమీద కనబరచే కనికరానికి పరిమితి లేదు. అయినా నరుడు మాత్రం దేవుని మాట పెడచెవిన బెట్టి, మొండితనంతోను, దుష్టస్వభావంతోనూ జీవిస్తున్నాడు. మానవాళి రక్షణార్థమే సమస్తమున్నది, సమస్తము ప్రేమ నుండి వచ్చింది. కొరడాదెబ్బలకు, ఇనుప చీలలకు నుజ్జయిన పవిత్ర దేహం సిలువపై మహా వేదనతో భరించరాని కస్తిని అనుభవించి ఆత్మను తండ్రి చేతులలో ఉంచి ప్రాణం విడిచారు. లోకమంతా చీకటిమయం. మనిషిని మనిషిగా బ్రతకనివ్వండి అని, మానవత్వంతో జీవించమని, సోదరప్రేమ కలిగి జీవించమని, సృష్టికర్త దేవునికి కృతజ్ఞతలు కలిగి జీవించమని చెప్పినందుకు మానవుడిచ్చిన గొప్ప తీర్పు మరణం. తన మాటల ద్వారా క్రియల ద్వారా చెప్పిన రీతిగా సకలం చేసిన కరుణామూర్తి, చివరి క్షణంలో కూడా “వారు ఏమి చేయుచున్నారో వారు ఎరుగరు”, “నీవు కూడా నాతో పరలోకంలో ఉంటావు” అనే మాటలు పలికి కరుణకు కీర్తికిరీటం సాధించుటను ధ్యానించుదముగాక.

నిత్యజీవపు మాటలుగల ప్రభూ! నీ సిలువ మరణము ద్వారా ఈ లోకానికి రక్షణ తెచ్చావు. నీ సిలువ మరణం మాకు శరణం. నీవు అన్యాయంగా తీర్పుకు గురయ్యావు. పాపాలను భుజాన వేసుకొని మాకు బదులుగా నీవు మరణించి, మాకు జీవాన్ని ప్రసాదించావు. సర్వస్వాన్ని మాకై ధారపోశావు. మేము శారీరకంగా జీవిస్తున్నప్పటికి మేము నీకు ఇష్టపూర్వకముగా జీవించలేక సత్యంను పాటించలేక అనుక్షణం ఆధ్యాత్మికంగా మరణిస్తూనే ఉన్నాము. మేము కూడా మా పొరుగువారి కొరకు శ్రమించి అవసరమైతే ప్రాణం ధారపోసే క్రైస్తవులుగా మమ్ములను దీవించ ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదమూడవ స్థలము

## సహాయమాత ఒడిలో నిస్సహాయకుడిగా దైవకుమారుడు

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

మరియమాత మన తల్లిగా, మన జీవిత వివిధ దశలలో తోడై ఉండి, తన ప్రార్థన ద్వారా సాతాను నుండి సంరక్షిస్తుంది. మనం సాతానుకు లొంగి మన జీవితాలను పాపకూపంలో గడుపుతూ, దేవుని కారుణ్యానికి ఎంతో దూరంగా జీవిస్తుంటే కృపారసముగల మాత మనకై, మన రక్షణార్థమై తన రక్తాన్ని కన్నీరు కారుస్తుండటం మన జీవితంలో మన చుట్టూ జరిగే ప్రస్తుత సంఘటనల ద్వారా చూస్తున్నాం. ఎన్నోసార్లు సాతాను పన్నిన చిక్కుల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడుతుండగా మనకై చింతించి, తన కనికరపూరితమైన దృష్టిని మన రక్షణపై సారించి, సంరక్షిస్తూ తన మాతృత్వ ప్రేమను పంచుతుంది. కనుక దేవుని కృపావర శ్రేషిలో తొలివరుసలో మరియమాత కృపారసముగల మాతగా నిలిచి ఉండుటను ధ్యానించుదముగాక.

వ్యాకులములతో నిండిన మరియా! నీకు ఉన్న ఒక్కగానొక కుమారుని మృతదేహాన్ని ఒడిలో ఉంచుకొని మీరు అనుభవించిన దు:ఖం ఎవరికి వర్ణింప సాధ్యం కాదు. బాలయేసుని నీ స్వంత హస్తాలతో లాలించిన నాటి నుండి కల్వరి వరకు జరిగిన సంఘటనలన్నీ నీ మనస్సులో పదిలపరచుకున్నావు. మేమును మిమ్ము పూర్ణమనస్సుతో నిన్ను తల్లిగా స్వీకరిస్తున్నాము. మా బాధలలో కష్టాలలో మేము మిమ్ము వేడినప్పుడు మాకు ఓదార్పును, కష్టాలనధిగమించు బలమును ప్రసాదించమని వేడుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదునాలుగవ స్థలము
## బలియాగమూర్తి దేహాన్ని సమాధిలో ఉంచుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

మనిషి ఇహలోక జీవితంలో చివరి ఘట్టం మరణం. ఇది మనిషిని పూర్తిగా నిస్సహాయుని చేస్తుంది. మనం మరణించిన వారిని భూస్థాపితం చేయడం ఒక కారుణ్యక్రియగా భావించాలి. అది చేయకుంటే మానవ శరీరానికి మనం చేసే ఘోరావమానం. మృతులను ఖననం చేయడం భక్తి జీవితంలో భాగంగానూ, భక్తివంతమైన క్రియగాను తల్లిశ్రీసభ "దైవకారుణ్య పుణ్యక్రియగా" ప్రోత్సహించింది. మనిషి పుట్టినప్పుడును, గిట్టినప్పుడును గౌరవానికి అర్హుడు. క్రైస్తవ దృష్టిలోను అదే వాస్తవం. కాబట్టి మృతిచెందిన వాళ్లను గౌరవప్రథంగా భూస్థాపనం చేయడం కారుణ్యంతో కూడిన పుణ్యం. కరుణామయుని భూస్థాపితం చేసే భాగ్యం కేవలం అరిమత్తయి నివాసియైన యోసేపుకు, మరియకు, కొందరు స్త్రీలకు, ఒకరిద్దరు అపోస్తులులకు మాత్రమే కలుగుటను ధ్యానించుదుముగాక.

కరుణామయా! పరిశుద్ధ దేహంను అరిమత్తయి యోసేపు శ్రద్ధతో సిలువ నుండి క్రిందకు దించి, తన కోసం చక్కగా మలచబడిన క్రొత్త సమాధిలో ఎంతో గౌరవంగా క్రమపరచి, ప్రపంచ చరిత్రలో ప్రశంసనీయుడయ్యాడు. దేవాలయం లాంటి ఈ దేహమునకు మేరమర్యాదలు చూపునట్లు కరుణించుము. ప్రభూ! మేమునూ చనిపోయిన మృతదేహాలను గౌరవ మర్యాదలతో భూస్థాపనం చేసి, ఈ కారుణ్యక్రియ ద్వారా ఉత్థాన జీవితం మీద నమ్మకాన్ని లోకానికి వెల్లడించగల వరం మాకు ప్రసాదించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

# ప్రార్థన

యేసుప్రభూ! దయగల నీ హృదయం నుండి దైవప్రేమను, కారుణ్యాన్ని దివ్యసత్ప్రసాద రూపంలో మాకు అనుగ్రహిస్తున్నందుకు నీకు నిండు వందనాలు. మా జీవితాలు నీయందు కేంద్రీకృతమై మేము పొందిన కరుణను మా చుట్టూ ఉన్న తోటివారికి చూపాలన్నదే నీ సంకల్పం, చిత్తము. క్షణభంగురమైన మా జీవితాన్ని కరుణింప పూనుకున్న క్రీస్తువా! నీకు వందనాలు. బలము ఉండి బలహీనుడిగా, అన్నీ ఉండి అభాగ్యుడిగా ఈ లోకానికి వచ్చి అభాగ్యుడిగానే తిరిగి వెళ్లావు. నీవు ఇచ్చిన నూతన ఆజ్ఞను, దైవప్రేమ, సోదరప్రేమ నీవే ముందుగా పాటించి తండ్రి ప్రణాళికను తు.చ. తప్పక పాటించి దేవుని సంపూర్ణంగా ప్రేమించావు. హింసిస్తున్న సోదరులకు సంపూర్ణ ప్రేమను చూపించావు. ప్రభూ! ఈ లోకంపై నీకున్న ఎనలేని ప్రేమకుగాను నీకు మా కృతజ్ఞతలు. ఈ లోకంలో ఉన్న ప్రజలందరిపై నీ ప్రేమను సిలువ మరణం ద్వారా ఋజువుపరిచారు. అనుక్షణం ఈ సిలువ పయనంలో మా కోసమే శ్రమించావు. కరుణ కలిగిన ఓ మరియతనయుడా! మేము నీ అనంత కారుణ్యాన్ని అర్థం చేసుకుని మేము పొందిన కరుణను నీదైన శైలిలో మా పొరుగువారితో పంచుకునే మంచి మనస్సును దయచేయమని నిన్ను వేడుచున్నాము. తద్వారా మృత్యువు నుండి జీవమునకు, చీకటి నుండి వెలుగునకు, అసత్యము నుండి సత్యమునకు నడిచే కరుణను కలిగియుందుముగాక. ఈ మా మనవులన్నియు నీ తిరుముఖమును జూచి వేడుకొనుచున్నాము. ఆమెన్.

(పరిశుద్ధ పాపుగారి తలంపు కొరకు 1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

ఉత్తమ మనస్తాప జపము.

❋ ❋ ❋ ❋

# 4. పర్యావరణ కోణంలో సిలువ మార్గము

**- బ్రదర్ పుల్లా కిరణ్ తోమాస్**



ప్రకృతిని, మన చుట్టూ ఉన్న పరిసరాలను, వన్య మృగాలను, అడవులను కలుషితం నుండి కాపాడుకుంటూ, వాటని అభివృద్ధి పరచుకోవటం గురించి నేడు మనం అధికంగా వింటున్నాం. నీరు కలుషితం, గాలి కలుషితం అయినపుడు జంతుజాలంతో సహా మానవుల మనుడగకే ముప్పు కలుగుతుంది. కలుషితం వలన ఓజోను పొర శిథిలమౌతుంది. దీని మూలంగా చర్మ క్యాన్సర్ వచ్చే అవకాశాలు మెండు. కలుషితమైన ఆహార పదార్థాల వలన శరీరంలోని అనేక అవయవాలు దెబ్బతినే ప్రమాదముంది. కలుషిత వాయువులు వలన భూగోళం వేడెక్కి విపరీత ఉష్ణోగ్రతలను మనం అనుభవిస్తున్నాం. అడవుల నరికివేత, కావలసిన దానికంటే వనరుల అధిక వాడుక, నీటి ఎద్దడి, ఇంకను అనేక విధాలైన తారుమారులను గమనిస్తున్నాము. ఆదిలోనే భగవంతుడు ఆదాముకు ఈ లోకాన్ని అప్పగించి, దానిని పాలించమన్నాడు. దేవుడు మనకిచ్చిన ఈ భూగోళాన్ని మనమే కాపాడుకోవాలి. సహజ వనరుల వాడుకపై తగిన ఆంక్షలను బిగించాలి. ఆధునిక పరికరాల చెడు ప్రభావాలను అరికట్టాలి. చెత్తాచెదారాలను పునరుపయోగించాలి. సరళమైన విధానంలో రాజకీయ, ఆర్థిక, సాంఘిక కార్యక్రమాలను నిర్వహించాలి. దేశాలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ముఖ్యంగా క్రైస్తవులు ఈ వరవడిలో ముందుకు వచ్చి, పార్యవరణంను పరిరక్షించడానికి నడుం బిగించాలి. ఇందుకు తగిన విధంగా మేత్రాసనాలు, విచారణలు, ఇతర సంస్థలు ఫ్రాన్సిస్ పాపుగారు **"లౌదాతొ సి"** ద్వారా ఇచ్చిన సూచనలను పాటించాలి. ఈ శృతితో బ్రదర్ పుల్ల కిరణ్ "పర్యావరణ కోణంలో సిలువ మార్గము" అను దిశాత్మకను ఇచ్చాడు. ఈ పాస్కాయత్త కాలంలో ఉపయోగించి, ధ్యానపూర్వకంగా మన బాధ్యతను తెలుసుకుందాము.

ఇట్లు దీవెనలతో...

**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**

## పీఠమునకు ముందు వేడుకొను జపము

ఆదిలో వాక్కు ఉండెను, ఆ వాక్కు దేవునియందు ఉండెను, ఆ వాక్కే దేవుడయ్యెను. ఆ వాక్కే సర్వత్ర సర్వమునైన ప్రపంచంను సృష్టించెను. చివరికి ఆ వాక్కే మానవ పాప ప్రక్షాళనకై మరణ తీర్పు పొందెను. నా ప్రాణహితుడవైన యేసువా! యూదులు నిన్ను హత్యజేయుటకు తీసుకుపోయిన ఈ కఠిన మార్గమందు కేవలం ఈ మట్టి నుండి రూపం పొందిన నా కొరకు అత్యంత ప్రేమతో నడిచితివి. నేను లెక్కలేనిమారులు మీ ప్రేమకు రూపం అయిన ఈ సృష్టిని బాధించినను, నీవు ఒక్కమాట అయిన పలుకలేదు. నీకును నీ రూపంలో ఉన్న ఈ సృష్టికి ద్రోహము చేసినందుకు నిండు మనస్తాపముగా ఉన్నాను. నా తప్పులను మన్నించండి. ఈ దు:ఖ మార్గమందు నిన్ను వెంబడించి వచ్చుటకు నాకు అనుగ్రహము దయచేయుము. నీ ప్రేమకు చిహ్నం అయిన ఈ సృష్టిని మరింతగా పర్యవేక్షించుకునే దయాపూరిత హృదయాన్ని ప్రసాదించండి. తద్వారా నా అనుదిన సిలువను నీ సిలువతో మోయగలిగే అనుగ్రహాన్ని పొంద ఆశించుచున్నాను. ఆమెన్.

## మొదటి స్థలము
## యేసునాధుడు మరణ తీర్పు పొందుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసుప్రభువు అన్యాయంగా మరణ తీర్పు పొందుట. ప్రభుని శరీరాన్ని, రక్తాన్ని మానవాళి పాపపరిహారమై అన్యాయంగా సిలువ కొయ్యపై అంటగొట్టుటకు విధింపబడుట. నీవు సృష్టిని ఎంతో అందంగా కలుగజేసి, దానికి కిరీటంగా మానవుని నియమించావు. కాని ప్రభువా! మానవులమైన మేము అన్యాయంగా ఈ సకల విశ్వాన్ని మా స్వార్థం కోసం వినియోగించుకుంటూ వినాశనం గావిస్తున్నాం. కాలుష్యపూరితంగా మారిన నీరు, అందరహితంగా మారిన ఈ నేల, పంటలు పండని పొలాలు, అంతరించిపోతున్న జీవజాతులు, అకాల వర్షాలు, అవాంఛిత భూకంపాలు, వాతావరణ ఉపద్రవాలు, పెరుగుతున్న ఆధునిక యంత్రా వినియోగం, నిర్మూలనకు గురి అవుతున్న అడవులు, ఖనిజాల స్వార్థపూరిత వినియోగం, ఇవన్నీ మాలో పెరుగుతున్న స్వార్థానికి స్వలాభానికి నిలువెత్తు నిదర్శనాలు. ఈ సృష్టిలో ఏర్పడుతున్న కాలుష్యానికి మనమెంత బాధ్యులమో ధ్యానించుదము.

నా రక్షకుడైన యేసువా! ఈ విశ్వానికి అధినేతవు నీవే. ఈ సృష్టి అంతటికి వాస్తుశిల్పి నీవే. సూర్యుని, చంద్రుని, తారల్ని, భూగోళాన్ని, నీళ్లను, నీళ్లలో జీవించే జీవుల్ని, భూమిమీద, గాలిలో జీవించే ప్రతి ప్రాణిని సృష్టించింది నీవే. కాని మా స్వార్థం కోసం నిన్నే మరణ తీర్పునకు విధించాము. మా హృదయ కాఠిన్యాన్ని క్షమించుము. ప్రభువా! సకల వస్తువులకంటే నిన్ను అధికముగా ప్రేమించే భాగ్యాన్ని మాకు ప్రసాదించుము. మీరు కానుకగా ఒసగిన ఈ సృష్టిని మా స్వార్థపూరిత వినియోగానికై గాక, దీనిని సంరక్షించుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించే అనుగ్రహాన్ని ప్రసాదించమని మిమ్ము వేడుకొనుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## రెండవ స్థలము
## యేసుప్రభువు స్లీవను మోయుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

అవహేళనమైన స్లీవను మానవాళి రక్షణకై నీ భుజాలపై వేసుకొని కడు ప్రేమతో కల్వరికి సాగిపోయాడు. మా ప్రతి పాపం నీ సిలువ భారాన్ని అధికం గావించడం వల్ల మోయుటకు బలహీనత ఏర్పడింది.

నీవు మాపై చూపిన ప్రేమలో కొంత కూడా నీ ప్రతిరూపాలమైన ఈ సృష్టిపై చూపించలేకపోతున్నాము. మా అత్యాశ, నిర్దయ, అజాగ్రత్త వల్ల ఈ భూగోళాన్ని వేడెక్కిస్తున్నాం. సహజ వనరులు, అమూల్య సంపదలతో అలరారే ఈ భూగోళాన్ని వినాశనం గావిస్తున్నాం. అనేక రకాల విషవాయువుల వినియోగంతో పర్యావరణాన్ని కలుషితపరుస్తున్నాం. మా బాధ్యతారహిత ప్రవర్తనతో యావత్ జీవరాసుల ఉనికే ప్రమాదంలో పడే స్థితికి తెచ్చాం. ఈ విశ్వంపై స్నేహరహిత, స్వార్థపూరిత వైఖరితో మనం మెలగుతున్న విధానాన్ని ధ్యానించు కుందము.

మా రక్షకుడైన యేసువా! ఈ సృష్టిని మానవులకు ఒక దీవెనగా నీవు బహూకరించినావు. మానవుల వినియోగానికై సకల ప్రకృతిని అందుబాటులో ఉంచారు. ఈ సృష్టిని కేవలం నీ కొరకుగాక ఈ లోకం సకల మానవాళి నిమిత్తం సృష్టించారు. నీకు ఏ విధంగా మరణదండన విధించామో అదే విధంగా ఈ సృష్టిని కూడా మా స్వార్థానికే ఉపయోగించుకుంటున్నాం. ఈ సృష్టి యెడల నిర్ధయతో మా స్వలాభానికి వాడుకుంటున్నాం. మా అంధకారపు ఆశలను తొలగించి, ఈ సృష్టియెడల బాధ్యతను కలిగి జీవించే బిడ్డలుగా దీవించమని నిన్ను అర్థించుచున్నాము, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## మూడవ స్థలము
## యేసుప్రభువు మొదటిసారి స్లీవక్రింద పడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

ఆది నుండి ఇప్పటి వరకు మా పాప విమోచకుడిగా నీవు పడిన పాటులు నిజంగా వర్ణణాతీతం. మీ శరీరంపై సైనికుల కొరడాలు నాట్యమాడటం వలన నీవు రాతిస్తంభమున పొందిన దెబ్బల వలన నీవు నడచుటకే శక్తిలేనంత బలహీనత ఏర్పడెను. నీ శరీరం నుండి రక్తం ధారాళముగా కారిపోయినందున మొదటిసారి సిలువ క్రిందపడినాడు.

ప్రభువా! ఈ సృష్టి స్థితిగతులు నీకు మానవాళి యెడల గల నిరంతర నీ ప్రేమను తెలియపరుస్తున్నాయి. ఈ భూమిని నీ సాన్నిధ్యానికి, రక్షణకు నిలయంగా చేశావు. కాని ఈ మన్ను నుండి జన్మనొందిన మేము ఏ మాత్రం కృతజ్ఞత భావం లేకుండా అనేకమైన విషపూరిత రసాయనాల వినియోగంతో ఈ నేలను నిస్సారం గావిస్తున్నాం. మా జీవన ఆధారమైన పంటలకు అనుకూలమైన నేలను పారిశ్రామికరణ పేరుతో నాశనం చేస్తున్నాం. ఈ భువిలో ఉన్న రత్నరాసులైన ఖనిజ సంపదలను, సహజ వనరులైన ఇంధనాలను విచ్చలవిడిగా దోచు కుంటున్నాం. మన భోగాలకై ఎంతోమంది పేదవారిని ఆకలికి బానిసలుగా చేస్తున్నా మన్న కరుడుగట్టిన హృదయాలను ఓసారి ప్రశ్నించుకుందాం.

నా రక్షకుడైన యేసువా! సర్వఅధిపతియైన నీవు మమ్ము నీ పోలికగా మట్టి నుండి సృష్టించావు. కాని ఈ మట్టి నుండి పుట్టిన మేము అత్యాశ, స్వార్థం, నిర్దయలతో ఈ మట్టిని దోచుకుంటున్నాం. అనేక ఇసుక భూములను పిండి నీ హృదయాన్ని గాయపరుస్తున్నాం. ప్రభువా! నీ యెడల, ఈ నేల నుండి మేము చేసిన హాని నిమిత్తం మమ్ము క్షమించుము. నిన్ను అతి భారమైన సిలువ క్రింద పడవేసినది మా స్వార్థమే, ఇప్పుడు ఈ నేలను నాశనం చేస్తున్నది మా స్వార్థమే! తండ్రీ! ఈ సృష్టి నుండి రూపాన్ని బడసిన మేము వివక్షణతో మా మనుగడను సాగించేలా దీవించమని నిన్ను ప్రాధేయపడుతున్నాము, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## నాలుగవ స్థలము
## యేసుప్రభువు తమ దివ్యమాతకు ఎదురుపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

ప్రభువా! మీ జీవితంలో ప్రతి ప్రముఖ ఘట్టంలో నీ దివ్యమాత, పవిత్రమూర్తి అయిన మరియమ్మగారు నీకు తోడుగా నిలిచారు. ఆ తల్లి గర్భములోబడిన ఘడియ నుండి నీ వేదనభరిత సిలువ మరణం వరకు ఆమె మధ్యవర్తిత్వం మరువలేనిది, మరపురానిది. అలాగే మనుష్యులమైన మేము స్వయం పోషకులం కాదు, మేము తినే ఆహారం కొరకుఈ ప్రకృతిపైనే ఆధారపడుతున్నాం. ప్రతి మనిషి పుట్టినప్పుడు చెట్టుకు కట్టి ఊపే ఊయల నుండి మరణించినప్పుడు స్మశానానికి మోసే భారం మొత్తం ఈ ప్రకృతిదే. ఈ ప్రకృతి ప్రతి మనిషికి సత్రంగా మారింది. నీ తల్లి నీకు తన జీవితాన్నే త్యాగం చేసింది, అదే రీతిలో ఈ ప్రకృతి కూడా తాను స్వయంగా తయారుచేసుకున్న పండ్లను, ఆహారాన్ని మా కొరకు ఇచ్చి మమ్మల్ని బ్రతికిస్తుంది. ఈ స్థలమందు ఈ సృష్టికి మనం కల్పిస్తున్న ఆకలి వేదన గురించి ధ్యానించుదము.

నా రక్షకుడైన యేసువా! నీ జీవితంలో చివరి వరకు నీకు జన్మనిచ్చిన మరియ తల్లికి విధేయులై జీవించావు. ఆమె ప్రేమను, ఆదరణను పొందావు. ఆ మాతృమూర్తి త్యాగానికి ఫలితంగా ఏ స్త్రీకి దక్కని అరుదైన గౌరవాన్నిచ్చి ఆమెను నీ శ్రీసభకు మాతగా నియమించావు. నీ దు:ఖకర సిలువ మార్గంలో నిన్ను చూచిన ఆమె హృదయం దహించిపోయింది. యేసువా! మాకును తల్లివంటి ప్రకృతికి ప్రేమ ఆదరణతో చూసే గుణాన్ని ఇవ్వుము. ఆమె ఒడిలో అనునిత్యం ఒదిగి, తన కష్టసమయాలలో తోడుగా ఉండే అనుగ్రహాన్ని ఒసగమని నిన్ను అర్థించుచున్నాము తండ్రీ, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఐదవ స్థలము

# యేసుప్రభువు శ్లీవను మోయుటకు సిరేనియా సీమోనుడు తోడ్పడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము

**అం:** ఏలయన మీ పరిశుద్ధ శ్లీవచేత లోకమును రక్షించితిరి

అధికమైన సిలువ భారం, ప్రేమతో, నిట్టూర్పుతో సాగుతున్న ప్రయాణం, ఎంతో నెనరుతో మోస్తున్న సిలువ నిన్ను బలహీనునిగా చేసిన తరుణంలో మీ కారుణ్య సిలువ భారంలో సిరేనియా సీమోనుడు పాలుపంచుకున్నాడు.

ప్రభువా! నీ స్వహస్తాలతో మన్నును తీసుకొని రూపాన్ని ఒసగిన మానవుడు ఒకవైపు నిన్ను వేదనభరిత సిలువను మోయిస్తుంటే, ఇంకొక వైపు అదే మానవజాతి మనుష్యుడు నీకు సిలువను మోయుటలో సహాయపడ్డాడు. ఒకే మన్ను నుండి పుట్టిన వ్యక్తుల్లో రెండు వేరు వేరు వ్యక్తిత్వాలు. ఇక్కడ మానవత్వాన్ని కోల్పోయిన వ్యక్తికి, అదే మానవత్వానికి ప్రతీకగా మారిన ఇంకొక వ్యక్తికి మధ్య సాగిన విభేదం ఆ విభేదంలో మొదటి నుండి ఆఖరి వరకు బహు బాధ నొందింది మీరే తండ్రి. మరి యేసు పొందిన వ్యధలో మన భాగస్వామ్యాన్ని గురించి ధ్యానించుదము.

మా రక్షకుడైన యేసువా! ఈ సృష్టికి నిర్మాత ఆధారభూతులు నీవే. పూర్వపు స్థితికంటే ఎక్కువగా మాతో ఐక్యమై జీవించాలనే ఉద్దేశంతో భువికేతెంచి, సిలువ పాటులనొంది మరణాన్ని పొందావు. నీవు మాపై చూపిన అచలంచల ప్రేమ, కనికరంలో కొంతైనా ఇతరులపై చూపే భాగ్యాన్ని మాకు ప్రసాదించండి. మా దురాశతో, నిర్లక్ష్యంతో ఈ నేలను కాలుష్యపరుస్తున్నాం. ఒక ప్రక్క అణుబాంబుల యుద్ధాలు, రక్షణ దళాల దాడులు, సహజ వనరుల దుర్వినియోగం వల్ల, ఈ నేలను నాశనం చేస్తున్నాం. ఇంకొక వైపు మాలో పెరుగుతున్న దురాశ, నిర్లక్ష్యం, స్వార్థం ద్వారా మానవత్వాన్ని కోల్పోయి కాపరులుగా ఉండవలసిన మేము దోపిడి దారులుగా మారుతున్నాం. ప్రభువా! నీవు మానవుని కొరకు సృష్టించిన ఈ ఉద్యానవనమైన విశ్వాసి జాగ్రత్తగా పరిరక్షించుకునే భాగ్యాన్ని ప్రసాదించమని నిన్ను ప్రాధేయపడుతున్నాం తండ్రీ, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!

**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఆరవ స్థలము
## వెరోనికమ్మ యేసుప్రభు ముఖమును తుడుచుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

అసూయకు క్రూరమైన మనిషి గుణానికి, ఎంతో సుందరమైన ప్రభువు ముఖం రక్తసిక్తంగా మారింది. మానవాళి దోషపూరిత చర్యకు ఆయన ముఖం అందవిహీనంగా మారింది. ఈ సృష్టిని అవధుల్లేని ప్రేమతో సృష్టించారు. మీ దివ్యరూపాన్ని ప్రతిబింబించేలా ఈ విశ్వాన్ని అందమైన అడవులతో, మానవాళి జీవనోపాధికి ఉపయోగపడే విధంగా పండ్లనిచ్చు చెట్లతో దీవించారు. మీ కన్నులకు ఇది బాగుగా అగుపించింది. ఈ సృష్టిని సుందరమైన ఉద్యానవనాలతో, సెలయేళ్ల ఉనికితో, ఎత్తైన పర్వతాలతో సృష్టించారు. ఈ సృష్టి కూడా మీవలె అందముగా ఉంది. ఆ అందమైన ముఖమును ముద్రపట్టిన వెరోనిక ధైర్యాన్ని, జాలి గుండెను ధ్యానించుదము.

నా రక్షకుడైన యేసువా! ముందు మీ తిరుముఖమువలె ఈ సృష్టియు అందముగా నుండెను. కాని ఇప్పుడు మా స్వార్ధముతో, దురాశతో వినాశం గావింపబడి విరూపముగా నున్నది. మా హద్దుల్లేని ఆశతో, అడవులను, చెట్లను నరకడం వల్ల పర్యావరణంలో సమతుల్యత కోపించింది. అనాలోచిత గనుల తవ్వకం ఫలితంగా చాలా ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదవుతుంది. మీరు మా అవసరానికి మించిన వనరులతో ఎన్నోరెట్లు ఈ సృష్టిని సమకూర్చినారు. కాని మా సాధారణ అవసరాలను మించి విలాసవంతమైన అవసరాలను తీర్చుకునేందుకు ఈ సృష్టిలో నిక్షిప్తమైయున్న సహజ అటవీ సంపదలను దుర్వినియోగపరుస్తూనే ఉన్నాం. మా బండబారిన హింసాపూరిత మనస్తత్వాలను మీ ప్రేషిత రక్త ప్రోక్షణతో తిరుగ ప్రేమపూరితముగాను, స్వార్ధరహితముగాను జేయు శక్తి కలిగియున్నారు. మీ ప్రేషిత సృష్టికార్యంలో బాధ్యతాయుతంగా మీ విలువలకై పాటుబడే ఔన్నత్యాన్ని ప్రసాదించండి తండ్రీ, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఏడవ స్థలము
## యేసుప్రభువు రెండవసారి స్లీవక్రింద తూలిపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము

**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

కఠినమైన కలువరిగిరి ప్రయాణం, కదులుటకే శక్తిలేని తరుణం, కాని తెగిపోయిన మానవ బంధాలను ఏకం చేయుటకు సృష్టికర్త పడుతున్న వర్ణణాతీత ప్రయాస మళ్లీ రెండో మారు స్లీవ క్రింద తూలిపడేలా చేసింది. ఆయన శరీరం నందు గల గాయములలో మళ్లీ నొప్పిగలిగాయి.

నీ రూపున మమ్ము మలచి మా ముక్కు రంధ్రములలో ప్రాణ వాయువు ఊది మాకు జీవాన్ని ఇచ్చావు. ప్రతి జీవరాశి కోసం శ్వాసను ఈ సృష్టి అంతట నింపావు. కాని ప్రభూ! మాకు ఒసగిన ప్రాణ వాయువును మేము కర్మాగారాల నుండి వెలువడు హానికర వాయువులతో మిళితం చేసి కలుషితం చేస్తున్నాం. మా జీవనానికి మీరిచ్చిన జీవవాయువునే కాలుష్యభరితం చేస్తున్నాం. మనము ఈ హానిపూరిత చర్యను గురించి కొంచెం సేపు ధ్యానించుదము.

మా రక్షకుడైన యేసువా! మా సౌలభ్యం కోసం, ఈ పర్యావరణాన్ని విషభరితం గావిస్తున్నాం. మా అజాగ్రత్తతో సరళంగా మాపైపడే సూర్యకిరణాల నుండి రక్షించే ఓజోను పొరను నాశనం చేస్తున్నాం. నీవు ఒసగిన ప్రాణ వాయువును త్రోసిపుచ్చి, మా సుఖం కోసం మేము సృష్టించుకుంటున్న హానికర వాయువులతో మా మనుగడకు అంతాన్ని తయారు చేసుకుంటున్నాం. ఆ హానికర వాయువులు ఆమ్ల వర్ష రూపంలో ఈ ప్రకృతిలో ఉన్న మొక్కలను, జంతువులను చివరికి మనుష్యులను అనేక విషపూరిత జబ్బులకు దారితీసేలా చేసుకుంటున్నాం. వాహనాల నుండి వెలువడే అతి ప్రమాదకరమైన వాయువులు పర్యావరణంపై చాలా దారుణ ప్రభావం చూపిస్తున్నాయి. దానికి మూలంగా అకాల తుఫానులు, భూకంపాలు, మంచు పర్వతాలు కరిగే విధంగా దోహదం చేస్తున్నాం. మా ఈ అవివేక బుద్ధిమాలిన జీవన విధానాన్ని క్షమించండి తండ్రీ, ఈ ప్రకృతిని దయతో సామరస్యంతో చూచుకునే చిత్తశుద్ధిని ప్రసాదించండి తండ్రీ, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!

**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఎనిమిదవ స్థలము

## యేసుప్రభువు పుణ్యస్త్రీలకు ఊరట చెప్పుట

**ఓ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

మానవత్వంలేని సైనికుల అతిక్రూర చర్యకు నలుగగొట్టబడిన ప్రభు దేహం నుండి రక్తం ధారాళముగా కారుటను కొంతమంది స్త్రీలు చూచి హృదయవేదనతో విలపించారు. ప్రభువు! వారల ఏడుపును చూచి 'యెరూషలేము కుమార్తెలారా! నా కొరకు ఏడువక మీ కొరకును మీ బిడ్డల కొరకును ఏడువండి' అని చెప్పాడు.

మనము మాత్రం ఈ సృష్టిలో అంతరించిపోతున్న మొక్కలకు, చెట్లకు, పక్షులకు, జంతువులకు ప్రత్యక్ష కారకులమౌతున్నాం. ఈ ప్రకృతిపై సంపూర్ణ అజమాయిషి చూపుచు, మన వ్యక్తిగత లాభం కొరకు అతి విచక్షణారహిత మనస్తత్వంతో దీన్ని కొల్లగొడుతున్నాం. ఆ యెరుషలేము స్త్రీలు ఆయన దీన అవస్థ చూచి బహు బాధతో విలపించారు, కాని ఈ సృష్టి మన వల్లనే నాశనం అవుతున్న ఎలాంటి బాధ లేకుండా, రానున్న భావితరాల గురించి ఆలోచన లేకుండా, దాన్ని సంరక్షించాల్సిన బాధ్యతను వదిలిపెట్టాం. ఆయనతో సహపనివారలుగా ఉండాల్సిన మనము అతని సహనాన్ని పరిక్షిస్తున్నాం.

మా రక్షకుడైన యేసువా! మా జీవితాలు వాడిపోయిన పువ్వుల్లా, ఇంకిపోయిన చెరువుల్లా తయారయ్యాయి. దీనికి కారణం మాలో ఉన్న బాధ్యతా రాహిత్యమే. మా స్వార్థపూరిత క్రియల వల్ల ప్రకృతిలో ఉన్న జీవవైవిధ్యం ప్రమాదంలో పడింది, సహజ వనరులన్నీ ఇంకిపోయాయి. మేము ఈ ప్రకృతి యొక్క ఆవశ్యకతను మరచి రానున్న తరాలకు అందవలసిన ఐశ్వర్యాన్ని కాలరాస్తున్నాం. ఈ ప్రకృతి యెడల దయను కలిగి పరిరక్షించుకునేందుకు నిరంతరం కృషి సలిపి, మంచి కార్యాచరణతో కాపాడుకునే అంకిత భావాన్ని ప్రసాదించుము. నీవు ఆదిలో అప్పగించిన బాధ్యతను సర్వసమయములందు జ్ఞప్తికి తెచ్చుకొని, ఈ సృష్టిని కాపాడి, పోషించి, సంరక్షించుకునే మంచి సుగుణాన్ని ప్రసాదించుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఓ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## తొమ్మిదవ స్థలము
## యేసుప్రభువు మూడవసారి స్లీవక్రింద బోర్లపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

కొరడా దెబ్బల వలన కలిగిన గాయాలతో మాంసపు ముద్దగ మారిన ఆయన శరీరం, కదులుటకు కష్టతరమైన అడుగులు, పచ్చి పుండులా మారిన ఆయన దేహంతో, శక్తి మొత్తం కూడగట్టుకొని యాత్ర సాగిస్తున్న కరుణామయుడు మూడోసారి సిలువక్రింద కూలిపోయాడు.

మూడు సంవత్సరాల బహిర్గత సువార్తా వ్యాప్తికై ముప్ఫై సంత్సరాల అకుంటిత దీక్ష, మూడు గంటల సిలువ ఆవేదనకై ముప్ఫై మూడేళ్ల కఠోర పరిత్యాగంతో కూడిన ప్రయాస. ఈ సృష్టిలో నీవు చివరిగా సృష్టించిన మనిషి కొరకు ప్రాణత్యాగానికి వెనుకాడలేదు. కాని ప్రభువా! మా నిర్లక్ష్యధోరణి వల్ల ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి. ఎంతో సుందరమైన ఈ లోకం మా వలన కళారహితంగా తయారవుతుంది. మాలో పెరిగిన ఆధునిక పరికరాల వినియోగం, అవి ఉత్పత్తి చేసే హానికరమైన తరంగాల కారనంగా చిన్న చిన్న జీవులు తమ ప్రాణాలే గాక తమ ఉనికినే కోల్పోతున్నాయి. దీనికి కారణం మాలో పెరిగిన అలసత్వం, అసంతృప్తి, నిర్లక్ష్యం. నీవు సృష్టించిన ఈ విశ్వంలో చివరికి మిగిలేది మాలో పేరుకుపోయిన ద్వేషం, స్వార్ధం మాత్రమే.

నా రక్షకుడైన యేసువా! మీరు సృష్టించిన ఈ విశ్వం ఇంతకు ముందు అందముగ ఉండింది. కాని ఇప్పుడు పెరుగుతున్న ఆధునికతను బట్టి మొత్తం నిర్మానుష్యంగా మారుతుంది. ఆనందం కోసం మేము చేస్తున్న కార్యాలలో చాలా శాతం ఈ సృష్టి నాశనానికి గురి అవుతుంది. ముఖ్యంగా ఎన్నో నోరులేని మూగజీవులు మా నిర్లక్ష్యం వల్ల సంభవించే వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల తమ ఉనికిని కోల్పోతున్నాయి. మానవుడే ఈ సృష్టిని అభివృద్ధి పరచి, ఫలింపజేసి సర్వసుందరంగా తీర్చిదిద్ది, నీవు ఆశించిన మంచిని ఈ సృష్టిలో పున:నిర్మించాలన్నదే నీ ప్రగాఢ కోరిక. సృష్టి ఆరంభం నుండి నీవు మాకు అప్పగించిన ప్రేసిత కార్యం చక్కగా జరిపించునట్లు మమ్ములను దీవించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)
**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదవ స్థలము

## యేసు ప్రభువు యొక్క వస్త్రములను ఒలుచుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసు ప్రభువు యొక్క వస్త్రములను ఒలుచుట. ప్రభువా! మీకంటు ఈ ప్రపంచంలో ఏమీలేదు. చివరకు మీ వస్త్రములను కూడా చీట్లు వేసుకొని ఊడబెరికారు.

మీ వేదన సమయంలో, తమ ఆహ్లాదం కోసం ఆ దుర్మార్గులు నీ శరీరానికి కరుచుకొని ఉన్న వస్త్రాలను దారుణంగా పెరికినప్పుడు వాటితో నీ మాంసం ఊడి వచ్చెను. ఈ సమయమందు నీవు పొందిన బాధ వర్ణనాతీతము. తండ్రి! అదే రీతిలో జంతువులను అది దారుణంగా హింసిస్తున్నాం. వాటి చర్మాన్ని ఒలిచి వ్యాపారం సాగిస్తున్నాం. వాటి ప్రాణాలతో వ్యాపారం చేస్తూ మా భోగాలను పెంచుకుంటున్నాం. మా అందం మరియు సోకుల నిమిత్తం మూగ జీవులను అన్యాయంగా వధిస్తున్నాం. ఆనాడు నీవు శరీరమందు పడిన వ్యథ, ఇప్పటి మా క్రూర ప్రవర్తన ద్వారా మూగ జంతువులు కూడా అనుభవించేలా చేస్తున్నాం.

నా రక్షకుడైన యేసువా! మాకు మీ పోలికలో సృష్టి నుండి రూపునిచ్చారు. కాని ఈ ప్రకృతి నుండి రూపాన్ని బడసిన మేము ఈ ప్రకృతితోను, జంతు సంపదతోను సంఘీభావం కలిగి జీవించలేకపోతున్నాం. మా దోషపూరిత అత్యాశకు అనేక జంతువులు బాధకు కారణమవుతున్నాం. పెరుగుతున్న పారిశ్రామీకరణతో జంతు హింసను వాణిజ్యపరంగా తయారు చేసుకున్నాం. వాటిపట్ల నిజమైన జాలితో, వాటిని సంరక్షించుకునే మంచి మనస్సును మాకు ప్రసాదించమని నిన్ను అర్థిస్తున్నాం తండ్రీ, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదకొండవ స్థలము

## యేసు ప్రభువు స్లీవమీద కొట్టబడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసుప్రభువు తన వేదన భరితమైన కల్వరి పయనం ముగిసిననంతరం, కిరాతకులు అతనిని స్లీవ ప్రానుపై పరుండబెట్టి, అతి కిరాతకంగా ఆయనను సిలువకు అంటగొట్టారు.

మనము మితిమీరిన అజ్ఞానంతో, అర్ధంలేని ఆచారాలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తు జంతువులను బలిగా అర్పిస్తున్నాం. ఆయన బోధించిన విషయాలను పెడచెవిన పెట్టి జంతువుల జీవహింసకు కారకులమౌతున్నాం. కొన్ని సందర్భాలలో జంతువుల మధ్య పోటీలు పెట్టి, వాటి బాధను మనము సంతోషంగా అనుభవిస్తున్నాం. మాలో పెరుగుతున్నటువంటి పైశాచికత్వం ఈ జంతు హింసలలో విశదమౌతుంది. మన సరద కోసం, ఆనందం కోసం వాటిని క్రీడా వస్తువులుగా పరిగణిస్తున్నాం. మనలో పేరుకుపోయిన ఈ గుణాన్ని గురించి కొంత సమయం ఆలోచిద్దాము.

నా రక్షకుడైన యేసువా! ఏ విధంగా అయితే యూద పెద్దలు అయిన పరిసయ్యులు, ధర్మశాస్త్ర బోధకులు ఈ సిలువ మరణమందు సంతోషాన్ని, ఆనందాన్ని వెతుక్కుంటున్నాం. మా హృదయాంతరంగాలలో ఏర్పడిన ఈ అసత్వపు నిర్లక్ష్య ధోరణిని తొలగించి, మా మనస్సులను హృదయాలను నీవలె సుందరంగాను, దయాపూరితంగాను మార్చుకునే అవకాశాన్ని ప్రసాదించుము. మాలో దాగియున్న చీకటి నీడలను మీ కృపతో తిరుగి సౌందర్యవంతంగా మార్చుము తండ్రీ, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పన్నెండవ స్థలము

## యేసుప్రభువు స్లీవమీద మృతి చెందుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

నీ ఎల్లలులేని ప్రేమకు అల్పులమైన మేము ఇచ్చిన బహుమతి, హాస్యాస్పద ముళ్ళకిరీటం, కొరడా దెబ్బలు, వేదనభరితమైన సిలువ మరణం. ప్రభువా నీవు పొందిన ఈ పాటులకు మరణానికి కారణం నా పాపము, నిర్లక్ష్యమే. అప్పటి నుండి ఇప్పటికి నిన్ను నా పాపములచే సిలువ మోయిస్తున్నాను. పరిశుద్ధతకు ప్రతిరూపం అయిన నీటిని కాలుష్యపరుస్తున్నాం. ఈ నీటికి సాంస్కృతి పరంగా, మతపరంగా, లౌకికపరంగా, పర్యావరణపరంగా, వాణిజ్యపరంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. మానవ అవసరాలను తీర్చుటలో ముఖ్య పాత్ర పోషించేది ఈ నీరే. అందుకే మీ మరణం ముందు వరకు దప్పికతో ఈ నీటి కొరకై పరితపించారు. కాని మేము కర్మాగారాల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలను, అనేక విషపూరిత రసాయనాలను నీటిలో కలుపుతున్నాం. దానికి మూలంగా నీటిలో జీవిస్తున్న జీవకోటి అంతరించిపోయేలా చేస్తున్నాం. నీరు పారే నదుల నుండి లభించు ఇసుకను అక్రమంగా దోపిడి చేస్తూ దాని గుండెను పిండి చేస్తున్నాం. మా ఈ కరుడు గట్టిన హృదయాలను నీ సిలువ మరణంతో ఏకం చేసి చింతించు చున్నాము.

నా రక్షకుడైన యేసువా! ఈ నీటిని జీవమునకు ఊటగా సృష్టించావు. ఆ నీటిని తీర్థాలుగా మార్చి ప్రోక్షించిన స్థలమందెల్ల దుష్టాత్మలు పోయి పవిత్రాత్మ నివసిస్తుందని నీవు తెలియజేసారు. కాని ప్రభువా! నీటిని అనేక విధాలుగా దుర్వినియోగ పరుస్తున్నాం. చివరికి నీటిని వ్యాపార వస్తువులుగా మార్చుకున్నాం. మా దోపిడితనాన్ని క్షమించు. ఈ సృష్టిలో ఉచితంగా లభించే ఈ నీటిని కాలుష్య పరపకుండునట్లు మమ్ము దీవించుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

### పదమూడవ స్థలము

## యేసుప్రభువు స్లీవ నుండి దింపబడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసు అతి విలువైన తన ప్రాణమును మానవాళి రక్షణకు, పాప క్షమాపణకై విడిచిన తరువాత, ఆయనను సిలువ నుండి దింపి మిక్కిలి దు:ఖముతో నిండిన అతని తల్లి ఒడిలో ఉంచారు. ప్రభువా! నీవు సృష్టించిన ఈ సృష్టిని చూచి మీరే తన్మయం చెందారు. ఇంత అందమైన ప్రకృతి నీ మరణంతో దు:ఖ సంద్రంలో మునిగిపోయింది. చీకటి కమ్ముకుంది, దేవాలయపు తెర నడిమికి చినిగిపోయింది. ఏవిధంగా అయితే నీ జీవం కోల్పోయిన శరీరాన్ని నీ తల్లి చేతులకు అప్పగించారో, అదే విధంగా మా విచక్షణారహిత ధోరణి వల్ల నిర్జీవంగా మారిన ఈ సృష్టిని నీ చేతులకు అప్పగిస్తున్నాం. ప్రభువా! నీవు మాకు సహప్రాణులుగా సృష్టించిన జంతువులను, పశుపక్ష్యాదులను, మిగతా జీవరాసులను కారుణ్యంతో సంరక్షించకుండా, వాటిని హింసిస్తు మా పొట్టకూటి కోసం వాటి ప్రాణాలు తీసి జీవరహితంగా చేస్తున్నాం. అని బాధపడుతుంటే చూస్తూ ఊరుకుంటున్నాం. పూర్తిగా శాఖాహారులం కాకున్నా మితం మించి మాంసాహారులం కాకుండునట్లు ప్రయత్నించుదము.

నా రక్షకుడైన యేసువా! ఈ పర్యావరణాన్ని నీవు ఎంతో ప్రేమించావు. అందుకే మీరు జీవాన్ని విడిచినప్పుడు ఈ ప్రకృతియు సకల మానవాళితో కలిసి ప్రతిస్పందించింది. ప్రభువా! ఆకలితో అలమటిస్తున్న జంతువుల యెడల పశు పక్ష్యాదుల యెడల కనికరం కలిగి స్పందించేలా దీవించుము. పంట పొలాల యందు పెరుగుతున్న రసాయనిక ద్రవ్యాల వినియోగం వల్ల జంతువులకు ఆహారం విషపూరితంగా మారుతుంది. ఇందు మూలంగా అవి అవాంఛిత మరణాలకు గురికావడం జరుగుతుంది. ప్రభువా! నీ సృష్టియందు ప్రతి ప్రాణిపట్ల ప్రేమను, కారుణ్యాన్ని కలిగివుండే బిడ్డలుగా మమ్ము మలచుము తండ్రీ, ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

### పదునాలుగవ స్థలము

## యేసు ప్రభుని శరీరమును సమాధిలో ఉంచుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

నీ జీవిత కాలంలో నడవలేని వారికి నడకను, చూడలేని వారికి చూపును, వినలేని వారికి వినికిడిని, చలనంలేని వారికి చలనాన్ని ప్రసాదించావు. ఇలా అందరకు అన్ని ఇచ్చి చివరకు నీవు అన్నీ కోల్పోయి మౌనంగా, దీనంగా, వినయంతో మీ తనువును ఈ భూమిలో నిద్రింప అనుమతించావు. ఏవిధంగా అయితే మరియమ్మ గర్భంలో నిన్ను చూసి ఎలిజబేతమ్మ గర్భంలో యోహాను గంతులు వేసారో, అదే విధంగా మీ తనువు తాకిన ఈ పుడమి గర్భం పునీతమైంది. కానీ ప్రభువా! ఈ భూమియందు లభించే ఖనిజ వనరుల కోసం దురాశతో ఈ పుడమిని దారుణంగా గాయపరుస్తున్నాం. అత్యాశతో అధికమైన చమురు తోడకం వల్ల అవాంఛనీయ ప్రమాదాలకు మమ్ము మేము సిద్ధపరచుకుంటున్నాం. వ్యర్థ పదార్థాలయిన ప్లాస్టిక్, కంప్యూటర్ వంటి పరికరాలను సరిగ తరలించక వాటిని అజాగ్రత్తతో వదిలివేయడం ద్వారా అవి మట్టిలో మట్టికాని వస్తువులు కాబట్టి, ఎక్కువ శాతం భూమికి అపాయకారణంగా మారాయి.

నిత్య ప్రాణధాత! ఈ సృష్టి వస్తువైన సిలువ కొయ్యపై నీవు పొందిన పంచగాయాలతో మొద్దు బారిన మా హృదయాలను తాకండి. తద్వారా జీవించినంత కాలము ఈ సృష్టిని మా విలాసవంతమైన అవసరాలకు గాకా, సాధారణ అవసరాలకు మాత్రమే వినియోగించుకునే నైతిక వికాసాన్ని అనుగ్రహించుము. అదే విధంగా నీవు మాకు ప్రసాదించిన ఈ సహజ వనరులను వృధా చేయకుండా బాధ్యతతో ఉపయోగించుకునేట్లు నీ దీనత్వములో పాలుపంచుకునే లక్షణాన్ని ఇవ్వండి. వస్తు పునరుపయోగం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుని రానున్న భవిష్యత్తరాలకు వీటిని భద్రపరిచే గుణాన్ని మాలో కలుగజేయుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## జపము

నా రక్షకుడైన యేసువా! సర్వసృష్టికి అధిపతి అయిన నీవు మానవాళి పాపపరిహారమునకై సిలువ రమణంకు కూడా వెనుకాడలేదు. నీ ప్రేమకు చిహ్నంగా ఈ సమస్త సృష్టిపై ఆధిపత్యం మాకు ప్రసాదించారు. కాని ప్రభువా! మా అవధులులేని అత్యాశకు, స్వార్థానికి, స్వీయ లాభానికై ఈ సృష్టిని దొంగల వలె దోచుకుంటున్నాం. మా అవసరాల కంటే ఎక్కువ మోతాదులో సృష్టిలోని ఖనిజ సంపదను వినియోగిస్తూ పర్యావరణాన్ని కాలుష్యపరుస్తున్నాం. వనరుల ఊట అయిన ఈ సృష్టిని నిర్జీవంగా మారుస్తున్నాం. మాలో పెరిగిన అత్యాశకు ఫలితం ఎన్నో అడవుల నరికివేత, జీవ సంపదల కనుమరుగుకావడం, నీరు లేక బీటలు వారిన పొలాలు, మూగ జీవులు ఉనికి కోల్పోవడం, ఖనిజ సంపద కనుమరుగు కావడం; వీటితో పాటు వాయు కాలుష్యం, నీరు కాలుష్యం, ధ్వని కాలుష్యం భూమి కాలుష్యంతో ఈ విశ్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాం. చివరికి నీవు సృజించిన కొయ్యపైన నిన్ను అతి అవమానకరంగా బాధాకరమైన మరణ శిక్షకు విధించిన మా బండబారిన హృదయాలను క్షమించుము. ఈ యావత్తు సృష్టిని విశ్వమును రక్షింపవచ్చిన ప్రభువా! నేనును నీ యందు పరిపూర్ణ రక్షణను పొందునటుల కృపజూపుము తండ్రీ, ఆమెన్.

(పరిశుద్ధ పాపుగారి తలంపు కొరకు 1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము) ఉత్తమ మనస్తాప జపము.

✻ ✻ ✻ ✻

# 5. ప్రసార సాధనాల కోణంలో సిలువ మార్గము

**- బ్రదర్ దారా షడ్రక్**



శబ్దాన్నిగాని, ప్రతిరూపాలనుగాని, రేడియో టీవీల ద్వారా ప్రసారం చేయటానికి ఉపయోగించు యంత్రాలను ప్రసార సాధనాలని అంటాం. రేడియో, టీవీ, పత్రికలు వంటివి సాధనాలని మనకు తెలుసు. 1901లో మార్కోని తీగలేమిని (Wireless) కనుగొన్న తరువాత వర్థమానులు ప్రసారం చేయుట మొదలుపెట్టారు. అనతి కాలంలోనే ఈ ప్రసార సాధనం ప్రపంచమంతటా వాడుకలోకి వచ్చింది. 1930 నుండి టీవీ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 1954-60 కంతా రంగులలో ప్రసారాలు మొదలయ్యాయి. ఈనాడు అవిలేని జీవితాన్ని ఊహించుకోలేని స్థితిలోకి ఎదిగాము. ఏదియేమైనా, ఈ ప్రసార సాధనాన్ని సక్రమంగా, సంసూచకంగా ఉపయోగించుకుంటె ప్రజలకు విషయాలు అందుబాటులో ఉంటాయి. వెంటవెంటనే తెలుస్తాయి. సువార్తీకరణ విషయంలో కూడ ఈ సాధనాలను వాడుకలోకి తెచ్చుకున్నాం. ఇప్పుడు ప్రపంచమంతటా ఈ ప్రసార సాధనాల ద్వారా సువార్తను బోధించడం జరుగుతుంది. తెలుగు కార్యక్రమాలు "రేడియో వేరితాస్" ద్వారా ప్రసారమయ్యాయి. ఇటీవలనే "దివ్యవాణి" చానల్ ద్వారా కదంబం మొదలయ్యింది. అయితే వీటన్నింటి కన్నా వ్యక్తిగతంగా, మన నడవడి ద్వారా క్రీస్తు సువార్తను, సుగుణాలను ప్రసారం చేయగలిగితే మరింత శక్తివంతమైన సాధనంగా ఉంటుందని బ్రదర్ దారా షడ్రక్ "ప్రసార సాధనాల కోణంలో సిలువ మార్గం" ద్వారా తెలియపరుస్తున్నాడు. ఈ ప్రార్థనలను పాస్కకు తయారవుతున్న కాలంలో వినియోగించి, నిజమైన, సహజమైన సాధనాలుగా మారుదాము.

ఇట్లు దీవెనలతో...

**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**

## పీఠమునకు ముందు వేడుకొను జపము

సిలువను ప్రసార సాధనముగా ఎన్నుకొనిన మా రక్షకా! మా పాపములే ఈ సిలువ మరణమునకు కారణమై నందున చింతించుచున్నాము. మమ్ములను రక్షింపవలెనన్న ఆశయముతో నీవు ఎన్నుకున్న ఈ సిలువే ప్రసార సాధనమయింది. మమ్ములను రక్షింపవలెనన్న ఆశయములతో నీవు ఎన్నుకున్న ఈ సిలువే ప్రసార సాధనమయింది. అటువంటి సిలువ సాధనను భక్తితో ముద్దు పెట్టుకొనుచున్నాము. నీ యీ సిలువ ప్రయాణములో మేమును సజీవ ప్రసార సాధనములుగా ఉండుటకు మాకు తోడ్పడండి. ఈ సిలువ సాధనము ద్వారా నీవు మృత్యువును గెలిచావు. అదే విధముగా మేము కూడ నిన్ను అనుసరించుట వలన మా జీవితాలలో ఎదురయ్యే కష్టాలను, బాధలను గెలిచే శక్తిని మాకు ప్రసాదించండి. నీ బాధాకర ప్రయాణములో మేమును భాగస్తులమై నీవు అనుభవించిన కఠోర వేదనలందు, బాధలందు మేము పాలు పంచుకొనుటకు సహాయము చేయుము. అదే విధముగ మాతోటి వారరి కష్టాలందు తోడ్పడుటలో సహాయ సాధనాలుగా ఉండుటకు మాకు ధైర్యమును, మంచి మనసును, కష్టాలందు తోడ్పడుటలో సహాయ సాధనాలుగా ఉండుటకు మాకు ధైర్యమును, మంచి మనసును, శక్తియుక్తులను దయచేయుమని ఈ పరిశుద్ధ స్లీవ మార్గమునందు ప్రార్థించుచున్నాము. ఆమెన్.

## మొదటి స్థలము
## యేసునాధుడు మరణతీర్పు పొందుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

అన్యాయంగ యేసుకు మరణ దండన విధించారు. కాని ప్రభువు మౌనంగ సిలువను స్వీకరించాడు. ఇది ప్రభువు యొక్క అనంత ప్రేమకు చిహ్నము. తనకు తానుగా అధికారుల చేతికి అప్పగించుకున్నాడు. ఈ విధంగ తన తండ్రి ప్రేమను మనతో పంచుకున్నాడు. ఆయన జీవితమే ప్రేమకు నిదర్శనము. ప్రతి ఒక్కరికి తండ్రి దేవుని అనంత ప్రేమను అందించాలని ఆయన జీవితమే ప్రేమకు నిదర్శనము. ప్రతి ఒక్కరికి తండ్రి దేవుని అనంత ప్రేమను అందించాలని ఆయన ఒక ప్రసార సాధనంగా మారాడు. ప్రతీ మానవుడు ఒక రోజు పరలోకంలో తీర్పునకు గురి అవుతాడు. ఇక ఇదే శాశ్వితమైన తీర్పు అని ఈ అశాశ్వితమైన మరణ తీర్పు ద్వారా యేసు తెలియజేస్తున్నాడు. ఈ తీర్పుతో తన రక్షణ సిలువ ప్రసారము ప్రారంభమయింది. యేసు పాటించిన మౌనము కూడ తన ఓర్పుకు ఒక ప్రసార సాధనమేనని ధ్యానించుదము.

ఓ ప్రభువా! పిలాతు, యూదా నాయకులు, ప్రజలు, మేముకూడ నీవు దేవుని కుమారుడవని గుర్తించక గ్రుడ్డి వారమయ్యాము. అందుకే నిన్ను సిలువ శిక్షకు గురిచేసాము. గిట్టని వారిపట్ల కారుంగూతలు కూసినట్లు నీపట్ల అన్యాయముగా వ్యవహరించాము. మహా పాతకానికి పాల్పడ్డాము. అయినా, నీ క్షమాపన మాకు ఒసగి, దైవప్రేమను ప్రసరించావు. మంచిని ప్రసారము చేయ మాకు నేర్పించావు. ప్రతి ఒకరిని ప్రేమించటము ద్వారా సాటి మనిషిని తీర్మాణించక నీవలె క్షమించగల గుణమును మాకు ప్రసాదించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## రెండవ స్థలము
## యేసునాథుడు స్లీవను మోయుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసు తన రక్షణ ప్రసార సాధనమైన సిలువను ముద్దుతో స్వీకరించాడు. సిలువ భారము గురించి బాధపడలేదు. కాని మన పాపపు మూటే అతనికి భారమయింది. తండ్రి చిత్తము నెరవేర్చాలంటె, తప్పనిసరి సిలువ మరణం పొందాలని యేసుకు తెలుసును కాబట్టి సిద్ధపడ్డాడు. అది ఆయన ద్వారా మాత్రమే పరిపూర్తి కాగలదు. ప్రవక్తలు ముందుగా ప్రవచించి, ప్రసారము చేసారు. మానవుని సరిచేయ, మానవాళి పాపాలను తన భుజాన వేసికొని రక్షణ ప్రసార యజ్ఞాన్ని సాగించాడు. యేసు ఒక్కడే తండ్రి ప్రణాళికను అనుగుణముగా జీవించాడు. తండ్రి తనకు ఏర్పాటు చేసిన ప్రచార సాధనాన్ని సిలువ రూపంలో అందుకున్నాడు.

నా రక్షకా! సిలువను ఎత్తుకొని, మీ వెంట రావాలని ఆహ్వానించావు. మా కష్టాలను బాధలను మేమే భరించి, నిన్ను వెంబడించు ధైర్యమును మాకు ప్రసాదించుము. ఈ బాధలకు భయపడక, మా పాపాలను మోసిన మిమ్మును వెన్నంటి సాగి పోవునటుల మమ్ము దీవించుము. మీవలె మేముకూడ సజీవ ప్రచార సాధనముగ తయారగుదుముగాక. మా పంచేంద్రియములను, శబ్ద స్పర్శ రూప రస గంధాలను చక్కగా గ్రహించే సాధనములుగా మారి మీ శుభవర్త మానమును వెల్లడిచేయ ఉపయోగింతుముగాక! ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## మూడవ స్థలము
## యేసునాథుడు మొదటిసారి స్లీవక్రిందపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసు రక్షణ ప్రచారం ప్రారంభించిన ప్రయాణంలో మొదటిసారి స్లీవక్రిందపడ్డారు. అందుకు కారణం తాను సృజించిన ఆ సిలువ కలప కాదు, మన పాపముల భారమే. క్రీస్తు పడిన పాటులు ఆయనకు కపటముతో వేసిన శిక్ష, కాని అదే మనకు రక్ష, ఏ విధంగానైనా యేసు అనుభవించిన శ్రమలనుండి తప్పనిసరిగా మంచి జనిస్తుంది, పడిపోయిన ప్రతీసారి దాని అంతరార్థం తెలుసుకొని, దానినుండి బయటపడాలి. పడిపోయినందుకు క్రుంగిపోక, ధైర్యంగా పైకి లేచి, ప్రచార సాధనంగా క్రీస్తుతో నడవాలి. మన శ్రమలే మన విజయానికి సాధనాలని ధ్యానించుదము.

ప్రభూ! బలవంతుల్లో, ఉత్సాహం ఉరకలు వేసేవారిలో, మంచివారిలో నిన్ను చూడటం తేలిక. కాని పట్టెడన్నం కోసం ఉసూరుమనే వారిలో నిన్ను చూడటం నేర్పించు. క్రిందపడిన వారిని ప్రేమతో లేవనెత్తి, ఆదరించు గుణం మాకు దయచేయుము. విసిగి వేసారై పడినవారు కొందరు, అలసిసొలసి పడినవారు మరికొందరు, నిరాశచెంది నిస్పృహతో పడిన ఇంకొందరు ఉంటారు. వారిని పసిగట్టి చేయూత నిచ్చుటకు కావలసిన ధైర్యమును మాకు దయయచేయుమని వేడుకొనుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## నాలుగవ స్థలము
## యేసునాధుడు తన దివ్యమాతకు ఎదురుపడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

ప్రేగు తెంచుకు పుట్టిన తన కుమారుడు తన కళ్లముందె అన్యాయంగ శ్రమలు అనుభవిస్తూ సిలువ మోస్తుంటే ఆమె యెదలో పొందిన భాదను వర్ణించుట సాధ్యంకాదు. ఆమె మౌనంగ వేదనను దిగమింగుతూ యేసుతోపాటు తానుకూడ రక్షణ ప్రసార సాధనంగ ప్రభుని వెంబడించింది. మొదటినుండి మరియతల్లి తండ్రి దేవుని మాటను అంగీకరించి, క్రీస్తు సువార్తా ప్రసారంలో ఇతోదికంగ తోడ్పడుతుంది. కానాపల్లి పెండ్లి విందులో క్రీస్తు ఉనికిని చాటుటలో ప్రసార సాధనంగ మారింది. ఇప్పుడు వారు ఎదురుపడుట కూడ తల్లి కుమారుల అనుబంధానికి ప్రత్యక్ష సాధనమే. ఆ తల్లితో మనకున్న బంధమును గూర్చి ధ్యానించుదము.

ప్రభూ! నీవు మరియను నీకు తల్లిగా ఎన్నుకొని, ఆమె అంగీకారాన్ని, చక్కని ఆమె జీవన పోకడలను నీ ప్రచార సాధనాలుగా మలిచావు. అదే విధంగ మా జీవితాలను చక్కదిద్ది, మమ్ములను నీ సువార్తా సాధనాలుగా ఉపయోగించండి. నీ తల్లి మరియమాత వలె మేముకూడ జీవితాంతము నీ సువార్త ప్రసారములోను కొనసాగుటకు శక్తిని దయచేయండి. ఆమె యొక్క ప్రార్థన సహాయాన్ని మేము అందుకొని, ఇతరుల బాధలకు స్పందించి, తోడ్పడునట్లు కనికరించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఐదవ స్థలము
## యేసునాధునకు సిరేనియా సిమోనుడు తోడ్పడుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

యేసుని రక్షణ ప్రణాళికలో మరియొక సహాయక ప్రసార సాధనము సిరేనియా సిమోనుడు. ఈ రక్షణ ప్రసార తోడ్పాటు గురించి మనము గమనిస్తే, బలవంతం అయినప్పటికి, ప్రసార పనిలో యేసుకు కాస్తంత సాయం చేసిన వ్యక్తి సిరేనియా సిమోనుడు. మొదట సహాయం చేయడానికి అయిష్టతను వ్యక్తం చేసినా, తరువాత సిలువను మోయుటకు ఒప్పుకున్నాడు. చేసిన సాయం చిన్నదే అయినా ప్రభువు దృష్టిలో అది ఘనమైనది. మనముకూడ అతనివలె ప్రసార సాధనంగా మారాలి. చిన్నవైనా అవి ఇతరులను ప్రభావితం చేస్తాయి. మనం చేసే చిన్న పనులను దేవుడు ఆశీర్వదించుటను ధ్యానించుదముగాక!

ప్రభూ! ఈ భూమిమీద నీవు పడిన చిత్రహింసలను మేము గుర్తించేలా చేయండి. మా బాధలను, పాపాలను నీవు మోయకుంటె మానవుల గతి మరీ అధ్వానంగ ఉండేది. క్రైస్తవులు అన్న పేరును సార్థకం చేసుకోగల బలమును ప్రసాదించు, నిస్సహాయులు, నిరుపేదలు, బడుగు వర్గాలవారు బాధలలో మ్రగ్గిన విషయాలను పత్రికల ద్వారా, రేడియో టీవిల ద్వారా తెలిసి కొనినపుడు సత్వర సహాయక చర్యలు చేపట్టుటకు మాకు మంచి మనసును దయచేయండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఆరవ స్థలము
## వెరోనిక యేసునాధుని ముఖమును తుడుచుట

**ఒ:** యేసుక్రీస్తువా మిమ్ము ఆరాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము
**అం:** ఏలయన మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి

రక్షణ మార్గంలో మరియొక సహాయక ప్రచార సాధనం వెరోణిక. యేసు గాయాలనుండి వస్తున్న రక్తం చూచి, ఆమె హృదయం ద్రవించింది. వెంటనే ఒక తెల్లని వస్త్రంతో ప్రభు ముఖాన్ని తుడిచింది. ఏ అచ్చుయంత్రం వేయలేని ముద్రను ప్రభువు తన ముఖమును ఆ వస్త్రంపై ముద్రించాడు. ఆ విధంగా తొలి సృష్టిలో మానవునికి ఇచ్చిన దేవుని పోలిక ఈ నూతన సృష్టిలో ప్రతిబింబమై వెలసింది. ఆయన ఇచ్చిన ఆ ముఖ కవలికలను మన హృదిలో ఎటుల ముద్రింపవలెనో ధ్యానించుదముగాక!

ప్రభూ! నీవు కరునామయుడవు, దయార్థ హృదయుడవు. నాయకుడు లేని ప్రజలను చూచినంతనే నీ ప్రేమలు తరుగుకొన్నవి. కుమారుడు మరణిస్తే ఆ విధవరాలిపై జాలిని చూపావు. కుష్టురోగులకు స్వస్థతనిచ్చి, కుంటి గుడ్డివారిని బాగుచేసావు. ఆ విషయాలను ఎవరితోను చెప్పవద్దని ఐహిక ప్రచారాన్ని నిరాకరించావు. పేరుప్రతిష్టల గురించిగాక, వెరోనికవలె సహాయ గుణమును మాకును అనుగ్రహింపుము ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఏడవ స్థలము
## యేసునాధుడు రెండవసారి స్లీవక్రింద తూలిపడుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

ఈ ఘట్టం ప్రతి ఒక్కరికి దేవుని ప్రేమను తెలియజేస్తుంది. మనం పాపాత్ములం అయినప్పటికి దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని, మనపై తన కరుణను కురిపిస్తున్నాడని అనటానికి ఇది నిదర్శనం. మన పాప భారంతో తూలిపడ్డాడు యేసు. మారు మనసు పొంది, తండ్రికి ప్రియ బిడ్డలుగ, సజీవ ప్రసార సాధనాలుగా మనం మారాలని ప్రభువు ఆశిస్తున్నాడు. ప్రజల ప్రయోజనార్థం ఆయన క్రింద పడ్డాడు. మన బలహీనతలు ఆయనను బలహీన పరచాయి. ఆయన మనలను సాధనాలుగా మార్చుటను గురించి ధ్యానించుదముగాక!

ప్రభూ! మాలో నిరుత్సాహం, నిరాశ చోటు చేసుకోకుండ, నీవలె మా సర్వశక్తలను కూడగట్టుకొని, మీ మార్గాలను కనుగొన, మీ సువార్తా ప్రసార పనిని కొనసాగించుటకు విధులను నేర్పించు. ప్రతికూల శక్తులు నిజమైన పనులకు ఆటంకం కలిగిస్తున్నాయి. వీటి నన్నింటిని ఎదుర్కొనే శక్తిని ప్రసాధించి, ఒడుదొడుకులకు తూలిపోక, మాకు బలాన్ని దయచేసి, నీకును, నీ రాజ్యమునకును తగు ప్రచార సాధనములుగా ఉండునట్లు మమ్ములను మలచుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఎనిమిదవ స్థలము
## యేసునాధుడు పుణ్య స్త్రీలకు ఊరట చెప్పుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

యేసుప్రభుని సువార్త ప్రచారంలో ఆయన బోధనలను ఆలకించిన కొందరు యెరూషలేం స్త్రీలు ఈ కఠోరమైన సంఘటనను చూచి, వారు రోధిస్తున్న సమయంలో ఆయన యెడల సానుభూతి తెలిపే సాధనాలుగా మారారు. కాని, ప్రభువు అంటున్నాడు: “నాకోసం ఏడువక మీ కోసం, మీ బిడ్డలకోసం ఏడువండి.” అంతటి దుర్భర సమయంలో కూడ యేసు తన కరుణను కురిపిస్తున్నాడు. తన గురించిగాక, వారి బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించుకోమని బోధపరుస్తున్నాడు. ప్రభువుకి తన గురించి తనకు బాధలేదు. అంతా మన గురించే ఆయన ఆలోచనని ధ్యానించుదముగాక!

ప్రభూ! అవసరాల రాపిడిలో అల్లాడిపోయె అభాగ్యులను ఆదుకొని ఊరడించి, బలము చేకూర్చేలా మమ్ము దీవించు. జీవితాంతము సహాయక సాధనంగ ఉండే శక్తిని మాకు దయచేయుము. ఎటువంటి కీడు, బలహీనతలు కలుగకుండ మమ్ము కాపాడుము. ఎల్లప్పుడు నీ సేవకులుముగా, నీ అనుచరులుముగా, నీకు సాక్షులుగా, మీ పరిచారక సాధనాలుగా మమ్ములను మలచమని ప్రార్థించుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## తొమ్మిదవ స్థలము
## యేసునాథుడు మూడవసారి స్లీవక్రింద బోర్లపడుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

తప్పుచేస్తే దండించే దైవం, క్రింద పడినపుడు మనలను లేవనెత్తే దైవం ఇపుడు నేలమీద బోర్లాపడింది. మనలను రక్షించాలని యేసు పొందిన తపన అంతా ఇంతా కాదు. మన భారాన్ని తన భారంగ భావించి, తన భుజాలమీద వేసుకున్నాడు. తండ్రి రాజ్యానికి మనలను వారసలుగా మార్చాడు. ఆయన క్రింద పడింది మనలను చేయిపట్టి, పాపపు అగాధంనుండి లేవ నెత్తుటకేనని మనం గ్రహించాలి. ఆయన మనలను రక్షించు సాదు గొర్రె పిల్లయని ధ్యానించుదముగాక!

ప్రభూ! నీవు సాక్షాత్తు దేవుని కుమారుడవు. నిప్పుకు తుప్పు పట్టదు. అలానే నీకు పాపం సోకదు. అయినా మా బలహీనతలు నీకు తెలుసు గనుక, మాపట్ల సానుభూతిని చూపావు. మా బాధలను భరించుట ద్వారా దేవుని ప్రేమ మాకు నేర్పావు. మా బాధలను నిరసించక, వాటిని మేము భరిస్తూ సాటి మనిషికి సహాయపడగల మంచి సాధనాలుగా మమ్ములను తయారుచేయుము. ప్రేమకు ప్రతి రూపాలుగా మమ్మును తీర్చిదిద్దుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదవ స్థలము
## యేసునాథుని వస్త్రములను ఒలుచుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

మొదట మానవులు దిగంబులుగ ఉండుట చూచి, దేవుడు వారికి వస్త్రాలను ఇచ్చాడు. కాని, ఇపుడు ఆ మానవులే ఆయన వస్త్రాలను ఒలిచారు. మానవుని మనసు ఎంత క్రూరంగ మారిందికదా! అయినను ప్రభువు అంతకు మించిన ప్రేమను చూపించాడు. ఆయనకున్నదంతా వెచ్చించాడు. తన జ్ఞానాన్ని, శక్తిసామర్థ్యాలను, చివరకు తన ఒంటిపైగల వస్త్రాలను సహితం ఇచ్చివేసాడు. ఆ విధంగ ప్రభువు ధరించిన వస్త్రాలు తిరిగి మనుష్యులను, చేరి, వారలకు దైవ వారసుల హోదాను ఇచ్చుటను ధ్యానించుదముగాక!

ప్రభూ! నీ వస్త్రాలను ఒలుచుట ఆనాడే కాదు. ఈనాడు కూడ జరుగుతుంది. మానవుల పైశాచిక క్రియల వలన, కోపం, ద్వేషం, పగల వలన కొందరిని వివస్త్రులను చేసి, ముష్కరులు పాపం కట్టుకుంటున్నారు. ప్రభూ, ఇటువంటి చెడు క్రియలకు దూరంగ ఉండి, బట్టలు లేక జీవిస్తున్న వారికి సహాయం చేయ మంచి గుణమును మాకు ప్రసాదించుము. ఆధునిక అలంకరణలకు పోయి, వస్త్రధారణలో కనబరచే వారి అసభ్యతను మార్చి, పరువుగల వారినిగా చేయుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదకొండవ స్థలము
## యేసునాధుడు సిలువమీద కొట్టబడుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

న్యాయాన్యాయాల తీర్పరి భగవంతుడు. కాని లోకంలో న్యాయాన్ని అన్యాయం అణచివేయాలని చూస్తుంది. అవినీతికి పాల్పడి, నీతిని సిలువకు అంటగొట్టింది. శరీరాన్ని చీల్చుతూ, కాళ్ళను చేతులను మేకులతో సిలువకు బిగించింది. వాక్ స్వాతంత్ర్యం చట్రంలో బందీ అయింది. కాని, ప్రభువుకు ప్రతి ఒక్కరి రక్షణే ధ్యేయం, ఆకాంక్ష. అందుకే ఒక్క మాటకూడ మాట్లాడలేదు. మౌన ప్రసారం సాగించాడు. చివరి క్షణాలలో సిలువపై ప్రేమను పరాకాష్ఠకు చేర్చాడు, విజయాన్ని సాధించాడు. ఆ ప్రేమ, విజయాలను గూర్చి ధ్యానించుదముగాక!

ప్రభూ! మా స్వార్థం, బలహీనతల వలన నిన్ను పదేపదే సిలువ వేసినను క్షమించుచున్నావు. ఈ ప్రచార సాధానాలను దుర్వినియోగపరచి, ఇతరుల పేరు ప్రతిష్ఠలను పాడు చేయుటకు వాటిని వినియోగించుచున్నాము. విశేషాలను సాటి మనిషి సౌభాగ్య కోసం వినియోగించచుటను మాకు నేర్పించుము. నీతిని, ధర్మాన్ని సిలువ వేయక, వాటిని పరిరక్షింప మాకు అనుగ్రహమును పాలింపుము. మీవలె శుభవార్తను ప్రసారము చేసి, తండ్రి రాజ్యమును వ్యాపింప చేయుటకు కావలసిన శక్తిని దయచేయుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పంద్రెండవ స్థలము
## యేసునాథుడు సిలువమీద మృతిచెందుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

యేసుని భూలోక ప్రచారం ముగిసింది. రిక్తునిగా దివిని వీడి, భువికి ఏతెంచి, తన పనిని పరిపూర్తి చేసాడు. దైవ రాజ్యాన్ని స్థాపించాడు. తండ్రి చిత్తాన్ని నెరవేర్చాడు. ఆయన మరణం - మృత్యు నాశనం, సాతానునికి అపజయం, దైవరాజ్య శుభారంభం. ఈ ప్రభంజనం కోసం యేసు తన ప్రాణాలను సహితం విడిచాడు. మనసా, వాచా, కర్మేణా తననుతాను అర్పించుకొనుట అసలైన ప్రేమకు నిదర్శనం. ఆ నిజమైన ప్రేమ స్వరూపాన్నే మనకు బోధించాడు. ప్రచారానికై దేహం, మనసు, మేథస్సు, ఆలోచన, ఉద్దేశాలు, అన్నింటిని స్వేచ్ఛా పూర్వకంగా అర్పించాడు. అలా మనమును చేయగలమానని ధ్యానించుదముగాక!

ప్రభూ! "గోధుమ విత్తనం భూమిలోపడి నశించినవే తప్ప ఫలింపదు" అని పలికావు. మీవలె మేము కూడ మా చెడు ఆలోచనలను, ఉద్ధేశాలను చంపుకొని, తండ్రి దేవునికి మమ్ములను మేము సంపూర్తిగా సమర్పించుకొనేలా దీవించుము. మమ్ము మంచి ప్రచార సాధనాలుగా మార్చుమని ప్రార్థిస్తున్నాము. మానవ జీవానికి నీ జీవమే అవసరమని, అలానే జీవము పోయుటకు జీవాన్నే ఇవ్వగలిగనది నిజమైన ప్రేమని మాకు నేర్పుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదమూడవ స్థలము
## యేసునాధుడు సిలువనుండి దింపబడుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

వెలుగుయొక్క గొప్పతనాన్ని మనం గుర్తించాలంటె చీకటి గురించి తెలియాలి. చీకటి లేకుంటే వెలుగుకుగల ఔనత్యం మనకు అర్ధంకాదు. యేసు విజయాన్ని సాధించాడు. తాను అనుకున్న పనిని ముగించాడు. అతని జీవన పత్రికలో చక్కని సామెతలు, అర్ధవంతమైన విషయాలు, మౌలిక సూత్రాలు, దైవాంశాలు ముద్రించారు. యేసు పార్థివ శరీరాన్ని తన తల్లి వడిలో ఉంచారు. తన ఏకైక కుమారుని దేహంను చూచి, తల్లి హృదయం ద్రవించింది. అయినా రక్షణ కార్యం ముగింపుకు వచ్చిందన్న సంతృప్తి ఆమెను ఓదార్చింది. ఆమె యొక్క ద్వంద స్థితులను ధ్యానించుదముగాక!

ప్రభూ! ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలకు ప్రాణాలు తీయడం పరిష్కారం కాదని మాకు తెలుసు. అయినా ఏదో అసంతృప్తి, ఆవేదన. హింసలకు పాల్పడే వారి కఠిన మనసులను మార్చుము. మారణాయుధాలలో నమ్మకం ఉంచక, ప్రేమలో నమ్మకమును కలిగించుము. ప్రేమతో సేవలందించు గుణం మాకు అబ్బునట్లు చేయుము. వార్తా పత్రికలలో మేము మానభంగాలు, హత్యలు, ఆత్మహత్యలు, ధారుణ ప్రమాధాల గురించి చదివినపుడు మాలో నిజమైన స్పందన, సానుభూతి, సహాయక చర్యలకు దారితీయునట్లు కరునింపుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదునాలుగవ స్థలము
## యేసునాధుని శరీరమును సమాధిలో ఉంచుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

కరుణకార్యం సంపూర్ణమయింది. యేసు జననం ప్రత్యేకమయింది. ఆయన జీవితం ప్రత్యేకమైంది. ఆయన మరణం కూడ ప్రత్యేకమైంది. ఎందుకంటె పుట్టినపాక ఆయనదికాదు. తనకంటూ సొంత ఇల్లు లేదు. మరణించిన కల్వరి ఆయనది కాదు. ఇపుడు దేహాన్ని ఉంచిన సమాధి కూడ అతనది కాదు. కాని నేడు ఆ స్థలాలు ప్రసార యాత్రా స్థలాలుగా, పుణ్య క్షేత్రాలుగా మారాయి. ఆ విధంగా కూడ ఉద్యమం పరిపూర్తి అయింది. భక్తి పూర్వకంగ ఆయన దేహాన్ని సమాధిలో ఉంచారు. పెద్ద రాతిని అడ్డంగా పెట్టారు. దీనితో కథ ముగియలేదు. ఇపుడే అసలు కథ మొదలౌతుంది. అదే క్రైస్తవ వెల్లువ, విశ్వాసపు సింధువు, నూతన జీవ శకారంభం అని ధ్యానించుదముగాక!

ప్రభూ! మాలో జీవించు, మాతో జీవించు, సాటి మనిషికి మేము చేసే ప్రతి ఉపకారం నీ జనానికి మాతృకగ ఉండనిమ్ము. ప్రపంచాన్ని నడిపించు. ఈ క్రైస్తవ సమాచారానికి ప్రారంభం ముగింపు నీవేనని అందరు విశ్వసించునట్లు దీవింపుము. సూర్యచంద్రులు ఉన్నంతవరకు క్రైస్తవ విశ్వాసం నిలిచి ఉండునను సత్యాన్ని గ్రహించునట్లు దీవింపుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

# జపము

నా రక్షకుడా! మేమును నీవలె మంచి కొరకు పాటుపడు సాధనాలుగా మార్చుము. నీ ప్రచార సాధనలో భాగస్తులమై, జీవితాంతము వరకు మా నడవడి ద్వారా ప్రసారమును సాగిస్తూ, నీ ప్రేమను ఇతరులకు పంచగలుగుదముగాక! అదేవిధంగ సృష్టిలోని ప్రతి వస్తువును నీ సాధనముగా మలచమని అర్థిస్తున్నాము. ముఖ్యంగా మా మంచి వ్యక్తిత్వం ద్వారా ఇతరులకు సమాతృకను అందించి, అనేక మందికి మార్గదర్శులము కాగలుగుదముగాక! మా జీవితములో మీ వాక్కును ఇముడ్చుకొని, ఇతరులకు మా ప్రవర్తనలో ఆ వాక్కులు ప్రతిబింబించునటుల చేయుము. పవిత్రాత్మ ప్రభావమును మేము విశ్వాసంలోను, ప్రేమతోను జీవించునట్లును,, తద్వారా అన్యులు మిమ్మును తెలుసుకొనునట్లును ఈ సిలువ మార్గములో పాల్గొన్న వారినందరిని ఆశీర్వదించుమని వినయ పూర్వకంగా వేడుకొనుచున్నాము. ఆమెన్.

(పరిశుద్ధ పాపుగారి తలంపు కొరకు 1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము) ఉత్తమ మనస్తాప జపము.

❊ ❊ ❊ ❊

# 6. మూఢనమ్మకాలు - దురాచారాలను ఖండిస్తు సిలువ మార్గము

- బ్రదర్ సూరెపల్లి అరుణ్ జోసఫ్



ప్రపంచంలో ఏమూలన చూసినా ఈ మూఢ నమ్మకాలు తాండ విస్తుంటాయి. పిల్లి ఎదురు పడకూడదు. బల్లి మీద పడకూడదు. ఇలా రకరకాలయిన శకునాలు ఉన్నాయి. ఇందులో మంచివి, చెడ్డవి కూడ ఉన్నాయి. ఇక వాస్తుకు సంబంధించిన అనేక విధులు, విధానాలు ఉన్నాయి. ఈ ఆధునిక యుగంలో కూడ వీటిని నిష్ఠతో పాటించే వారున్నారు. ఇక దురాచారాలకు వస్తే, ఇప్పటికీ ఇవి కోకొల్లలుగా కనిపిస్తాయి. ఆరోగ్య సూత్రాలు అనేకమైనవి దైవారాధనతో ముడిపెట్టి, పాటించినవారు మంచివారని, పాటింపనివారు చెడ్డవారని, భ్రష్టులని రకరకాలుగా వాదిస్తుంటారు. దీని మూలంగ మంచి మనసున్నవారు కూడ దెబ్బతినుట జరుగుతుంది. వరకట్నం, పురుషాధిక్యం వంటి దురాచారాలు సంఘంలో మనిషిని మనిషిగా బ్రతకనివ్వవు. వీటి వలన కుటుంబాలు విచ్ఛిన్నమై అథోగతి పాలవటం కద్దు. ఇటువంటి నమ్మకాలను, ఆచారాలను క్రైస్తవ కుటుంబాలలో కనిపించటం మనలను ఆశ్చర్యానికి గురుచేస్తుంది. క్రీస్తుప్రభువుని నమ్ముకున్న వారికి మూఢనమ్మకాలు ఉండ కూడదు. దేవుడు సృష్టించిన సమస్తమూ మంచిదే. మేలుకీడు దినాలను ఎంచవలసిన అవసరం లేదు. సంఘంలో గల సంస్కృతిని, మంచి ఆచారాలను మనం గ్రహించవచ్చు. అంతేగాని, ప్రతిదానిని స్వీకరించకూడదు. భగవంతుని మీద పూర్తి నమ్మకంతో పరిపూర్ణ జీవితాన్ని జీవించాలి. ఈ బాణీలో మూఢ నమ్మకాలను, దురాచారాలను ఖండిస్తూ బ్రదర్ సూరెపల్లి అరుణ్ మనకు ఒక సిలువ మార్గాన్ని అందిస్తున్నాడు. క్రీస్తు ఉత్థానానికి తయారువుతున్న మనం ఈ ధ్యానపూర్వక మార్గాన్ని ఉపయోగించి, అనాచారాలకు దూరంగాను, క్రీస్తుకు దగ్గరగాను జీవించుదాం.

ఇట్లు దీవెనలతో...

ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్

## పీఠమునకు ముందు వేడుకొను జపము

ప్రభూ నీ ఈ సృష్టి అద్భుతం, అందులోని మానవ జన్మం అపూర్వం. మీరు మానవుని ఎంతో ప్రేమించి మీ అమోఘమైన జ్ఞాన సంపదను దయచేసారు. విజ్ఞాన, సాంకేతిక, విద్యా, వైద్య పరిజ్ఞానముతో మానవుడు ఎన్నో ఫలితాలను సాధిస్తున్నాడు. కాని ఇంకా చాలా మంది మూఢ నమ్మకాలు సాంఘిక దురాచారా వలయంలో చిక్కుకొని జీవిత ఔన్నత్యాన్ని ఆస్వాదించలేకపోతున్నారు. తెలివి తక్కువైన బుద్ధి వికాసానికి విరుద్ధమైన ఆచారాలను పాటిస్తూ తోటి మానవుల ఆత్మ గౌరవాన్ని అవమానిస్తున్నారు. ప్రభు ఇటువంటి కల్లోల జీవన ప్రయాణంలో మా జీవితాలను అర్థవంతంగా జీవింప వరాన్ని మాకు ప్రసాదించండి.

మీ సిలువ యాత్రలో మీతో ప్రయాణం చేస్తున్న మమ్ము మీ ప్రియమైన వారిగా మలచండి. మాలోని అసమానతలను, దూరాచారాలను తీసివేసి సోదర భావంతో సౌభ్రాతృత్వంతో శాంతియుతంగా, సమాధాన పూర్వకంగా మిమ్ము పోలి జీవించే వరాన్ని, మా స్వార్థం కోసం ఇతరులను హింసించకుండా వారిని మీవలే ప్రేమించు మీ దివ్య అనుగ్రహాన్ని మాకు ప్రసాదించండి. ఆమెన్.

## మొదటి స్థలము
## యేసుకు మరణ శిక్ష విధించుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

ప్రభువు జీవితం అంతా సమాజంలోని అన్యాయాన్ని, అర్థంలేని ఆచారాలను నమ్మకాలను సరిచేయుటకు సరిపోయింది. ప్రభు ఒక ప్రక్క మనుషులంతా ఒక్కటేనని వారి మధ్య తార తమ్యాలు లేవని ప్రభోదిస్తుంటే. ఆనాడు బుద్ధి విచక్షణ లేని కొందరు చాందస వాదులు దైవాన్ని నిరంతం కొలిచే పండితులు తమ స్వార్థం కోసం, సాక్షాత్తు దైవాన్నే నేరస్తునిగా గణించి శిక్షకు గురిచేసారు. ఈనాడు ఎంతో మంది క్రీస్తుని క్రీస్తునివలే విజ్ఞానవంతులు దేవుని సేవకులమని చెప్పుకుంటున్న వారు సాటి మనిషిని జాతి, కుల, వర్గం, వర్ణం, మతం కారణంగా శిక్షకు గురి చేస్తున్నారు. ఈ కలుషిత సమాజం నుండి ఆచారాల నుండి ప్రతి మనిషి మిముక్తి కావాలని ప్రార్థించుదము.

మీరు ఎవరికి తీర్పు విధించకండి అన్నారు. కాని ప్రభూ మాస్వలాభం కోసం మా తోటి వారిని అన్యాయంగా తీర్పునకు గురిచేస్తూ వారిని బాధిస్తున్నాం. అంతకాకుండా ఎంతో మందిని అన్యాయంగా అర్థంలేని ఆచారాలను సాంప్రదాయాలకు బలి అవుతుంటే అతి తప్పు అని తెలిసిన మేము ఏనాడు నోరు మెదపలేదు. కులం కట్టుబాట్లు, మత ఆచారాలు సమాజ సాంప్రదాయమంటూ ఎంతో మందిని మానసికంగా, శరీరకంగా హింసలు పాలు చేసి వారిని బాధించాము. ప్రభూ మా ఈ క్రియలకుగాను మమ్ము మన్నించి. ఈ మూఢ నమ్మకాలు, ఆచారాలకు విరుద్ధంగా జీవించే దైవానుగ్రహన్ని మా అందరికీ దయచేయండి. వీటిని సమాజం నుండి దూరం చేసి, క్రొత్త జీవితాన్ని జీవించే వరాలను మాకు అనుగ్రహించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## రెండవ స్థలము
## యేసు స్లీవను మోయుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

మనిషి జీవితం కష్ట సుఖాల సమ్మేళనం, మానవులు ప్రతిదినం తమ జీవిత భారాన్ని అది కుటుంబ బాధ్యత రూపంలోనే సమాజిక పరమైన బాధ్యత రూపంలోనో కావొచ్చు మోస్తుంటారు. మనిషి భరించే బాధ్యతలు సమాజిక లేక వ్యక్తిగత లేక ఇతరులు శ్రేయస్సుకై మోస్తే అది శ్రేయస్కరమేకాని, ఎంతో మంది సమాజ కట్టుబాట్లు అంటూ సాటి మనుషులపై అవసరం లేని భారాన్ని మోపుతున్నారు. మత స్వేచ్ఛ సౌభ్రాతృత్వం, సమానత్వం అంటూ ఎంతో చక్కగా మాట్లాడుతూనే ఆచరణలో వాటిని అనాధారం చేస్తూ అనాగరిక ఆచారాలకు, నమ్మకాలకు బానిసలుగా మారుతూ అని అసాధారణం అయినా వాటిని మోస్తూన్నాం. ఈ ప్రయాణంలో ఏవి మన నిజమైన ఆచారాలు, బాధ్యతలు, సాంప్రదాయాలో ఎరిగి వేటిని మనం ఆచారించాలో వేటిని మనం త్యజించాలో ధ్యానించుదము.

ప్రభు మీరు మామీద ప్రేమ వలన మా భారాన్ని మోస్తూ మమ్ములను స్వేచ్ఛావంతులను, చేసారు. కాని నేటి మా జీవిత యానంలో ఆ స్వేచ్ఛను సక్రమంగా వినియోగించుకోలేక పోతున్నాం. అను నిత్యం మా సంఘపరంగా మాకు కలిగే ఆటంకాల వలనను మతపరంగా ఎదరయ్యే ఆటంకాల వలనను మేము ఎప్పుడూ బానిసలుగానే జీవిస్తున్నాం. మా ఈ బానిస సంకేళ్ళ నుండి విముక్తులను చేసి మమ్ము స్వేచ్ఛావంతులను చేయండి. సమాజంలో ఉన్న అంధకారాన్ని రూపు మాపుటకు అన్యాయవంతమైన ఆచార సాంప్రదాయాలోకు బానిసలము కాకుండుటకు మీ అనుగ్రహాలను మాకు దయచేయండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## మూడవ స్థలము
## యేసు మొదటిసారి శ్లీవ క్రిందపడుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ శ్లీవచేత లోకమును రక్షించితిరి.

నేటి సమాజంలోని ప్రజల జీవితం కొందరి ఆచారాల వలన, సాంప్రదాయాల వలన, అధికారం వలన నిర్వహించబడుతుంది. వారి జీవితాలు మోయడానికి భారమైన సిలువలుగా మారిపోతున్నాయి. బాల్య వివాహాల వలన, కొందరి ఆడపడుచుల జీవితాలు, ఏర్పాటు వాదం వలన మరికొందరి జీవితాలు మోయడానికి భారమైన సిలువలుగా మారి ఆ సిలువక్రింద పడి నలుగుతున్నాయి. పెళ్లి అయి కాళ్ళ పారాణి ఆరక ముందే విడాకులంటు కోర్టు కెక్కుతున్న జీవితాలు. అక్రమ సంబంధాల వలన ఎన్నో జీవితాలు ఈ సిలువ క్రింద పడి నశిస్తున్నాయి. మానవత్వం మచ్చుకైనా తేనె ఈ సమాజం గురించి కొంత ధ్యానించదము.

ప్రభూ సిలువ ప్రయాణంలో మీరు పడిలేస్తున్నారు. కాని మేము మా చేయుదము వలన ఎప్పుడు పడిపోతూనే ఉన్నాము. మేము సమాజంలో మోయలేనన్ని శిలువలను, బాల్య వ వివాహల రూపంలోనో, వ్యభిచారం, పేదరికం ఇతర రూపాలలో మోస్తుపడిపోతూ లేవలేని స్థితిలో ఉన్నాము. ప్రభూ మమ్ము దయతో ఆదరించి మా జీవన స్థితి గతులను మార్చి మాకు మా శిలువలను మోయుటకు శక్తిని పడిపోయిన ప్రతిసారి నిరాశ చెందక మిమ్ము చూస్తు పైకి లేచి మా జీవనయానమును సాగించుటకు మీ కృపావరాలను మాకు దయచేయండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## నాలుగవ స్థలము
## యేసు తన తల్లిని కలుసుకొనుట

**ఓ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

ఈ సమాజం కల్లోలిత సమాజం ధనం ఉన్న వారిదే రాజ్యం, ధనంలేని పేదవారు పొట్టకూటికై పరుగెత్తాల్సిందే. నిస్సాహాయిలై దిక్కు తోచక కన్నీళ్ళు కారుస్తు పేదరికం అనే మహమ్మారి మాయలో ఉన్న ఎంతో మంది తల్లులు తల్లడిల్లుతూ తమ ఆడకూతుళ్ళను బానిసలుగా చేస్తున్నారు. ఎంతోమంది తల్లులు పట్టిడన్నం పెట్టలేక తల్లడిల్లుతూ వారిని అమ్మివేయడమో లేక వెట్టిచాకిరికి బలి చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు వదంతులు ఎన్నో ఎనేన్నో మనం ఈనాటి సమాజంలో చూస్తున్నాం. కాని మరియతల్లి మౌనంగానే సమాజాన్ని ఎదురించి ధైర్యంగా నిలిచి ప్రతి తల్లికి ఆదర్శవంతురాలైంది. ఆమె నేర్పిస్తున్న పాఠం ఒక్కటే కష్టాలను సమాజీక రుగ్మతలను, బాధలను పూల బాటులుగా మార్చుకొని నిలబడటమే. కొద్దిసేపు బాధభరితమైన మన జీవితాలను మరియతల్లి జీవితంలో పోల్చుకుంటు ఎంత వరకు మనం మన కష్టాలను అధికమించుటలో దైవ సాన్నిధ్యాన్ని చేరుతున్నామో ధ్యానించుకుందాం.

ప్రభూ మీరు మీ తల్లిని ప్రేమించి ఆదిరించావు. ఈ లోకంలో ఎంతోమంది తల్లులు పేదరికంలో జీవిస్తు సరైన కూడు, గుడ్డు, గృహం లేక కట్టు ప్రక్కనో మరికి వాడలలోనో జీవితాలను గడిపేస్తున్నారు. ఇలాంటి వారిని మేము పలుమార్లు చూచినప్పటికి మా హృదయాలు ఎన్నడు చలించలేదు. ప్రభూ మమ్ము క్షమించండి. మా సొంత తల్లులవలే మేము వారిని ఆదరించి మా వంతు కృషి సహయం చేసి హృదయాన్ని మాకు దయచేయండి. పేదరికాన్ని భరించలేక తమ పిల్లలను అమ్మడమో లేక ఇతర చెడు మార్గాలకు పురిగొల్పుతున్న తల్లులను ఆదరించి వారి స్థితిగతులను మార్చుటకు మాకు తోచిన సహాయాన్ని అందించుటకు అపారమైన దయను యేసు దయచేయండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఓ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఐదవ స్థలము
## కురేనియా సిమోను సిలువను మోయుటకు యేసుకు సహాయపడుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

ఈ లోకంలో మనిషికి మనిషే శత్రువుగా మారుతున్నాడు. సహాయం చేసే గుణం రోజు రోజుకు క్షీణిస్తుంది. ఘోరమైన వ్యాధితో బాధపడుతున్న మనుషులు ఒకవైపు ఆహారం, నీళ్ళు లేక ఎండి పోతున్న గొంతులు బ్రతుకులు ఒకవైపు వస్త్రహీనంగా ఉన్న శరీరాలు మరొవైపు. ఇది ఇలా ఉంటే మనిషిని అంటుకుంటేనే మలినమైపోతామని భావించే మత పండితులు. మత బోధకులు మరొవైపు ఇది ఈనాటి సమాజ స్థితి, దుస్థితి అందరు నాలాంటివారే నా సొదరులే అని చెప్పుకుంటునే నేటి సమాజం అంటరాని తనం అనే ముసుగును ధరించి మనుషుల మధ్య అడ్డుగొడలను కడుతుంది. పేరుకొసం ప్రాకులాడే వారే కాని నిజంగా ఇతరులకు నీతిగా నిజాయితిగా సహయం చేసే కురేనియా సిమోనులు మన సమాజంలో ఎంతమంది ఉన్నారో ధ్యానించుదము.

ప్రభూ నీవు ఈ లోకంలో అందరిని సమానంగా ప్రేమించావు. ఎవరని నీ నుండి గెంటివేయలేదు. కాని ప్రభూ మేము మా సొదరి, సోదరుల పట్ల వివక్ష చూపుతూ జీవించిన రోజులు ఎన్నో ఎన్నెన్నో కష్టాలలో ఉన్న వారిని అంటరానితనం అనే రుగ్మతతో దూషించి మీకు విరుద్ధంగా ద్రోహము చేసితిమి. బాధలలో ఉన్న సోదరి, సోదరులను చూచి నవ్వుకున్నామేకాని ఒక అడుగు ముందుకు వేసి వారికి బాసటగా నిలువలేదు. ప్రభూ మా ఈ తప్పిదములకుగాను మమ్ము మన్నించి మాకు మా పొరుగు వారిని ఎటువంటి వివక్షతో దూషించకుండా ఉండుటకు వారి యందు ప్రేమ కలిగి జీవించుటకు మాకు మీ అనుగ్రహ వరాలను దయచేయండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఆరవ స్థలము
## వెరోనిక యేసు ముఖమును తుడుచుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

నేటి ఆధునిక కాలంలో అయిన, గతించిన పూర్వకాలంలోనైన స్త్రీ అంటే ఒక అభలగా, నిస్సహాయురాలుగనే గుర్తిస్తాం. ఆమెను ఒక వస్తువుగానే చూస్తుంటాం. ఇదే భావనలు క్రీస్తు కాలంలోనూ ఉన్నాయి. యేసు సిలువను మోస్తున్నపుడు అనేకమంది స్త్రీలు ఆతంతును చూస్తున్నారు. ఆయన నిస్సహాయిడై పడిపోతే ఎవరూ ముందుకు రావడానికి సాహసించలేదు కాని ఒక సామాన్య, అనాగరికురాలు సమాజం గీసిన గీతను దాటి, ధైర్యంగా ముందుకు మీ అడుగువేసి, ప్రభుని సమీపించింది. ఆ వనిత ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకుంటూ మన సమాజం అడవాళ్ళ ఎడల అనుసరిస్తున్న విధానాన్ని ధ్యానించుదము.

ప్రభూ ఈ పురుషాధిక్య సమాజంలో అభివృద్ధి అందనంత స్థాయికి చేరిన మహిళకు భద్రత ఎక్కడ కనిపించడం లేదు. ఈ సమాజంలో అబలల మానభంగాలు ఆగడం లేదు. పైగా వారిని ఒక వస్తువుగా వాడుకకోవడం లేదా అమ్మివేయడం జరుగుతుంది. కొన్ని సార్లు కట్టుబాట్లు వలన ఇంటికి వారిని పరిమితం చేస్తున్నారు. ఇటువంటి ఈ సమాజ దృక్పథాన్ని మార్చండి. స్త్రీలు కూడా మీ రూపంలోనే సృష్టించబడ్డారన్న సత్యాన్ని గ్రహించ వివేకాన్ని, వారిని గౌరవించ తెలివిని, మనసును మాకు దయచేయండి. వారిని మాటద్వారా కాని చేతల ద్వారా గాని కించపరచకుండా వారి ఆత్మగౌరవాన్ని, స్వేచ్ఛను పరిరక్షించే వ్యక్తులుగా మమ్ము మలచమని మిమ్ము వేడుచున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఏడవ స్థలము
## యేసు రెండవసారి తూలిపడుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

ప్రతి పతనం ప్రగతికి సోపానం అని పడి లేస్తున్న ప్రభువు మనకు బోధిస్తుంటే నేటి సమాజంలో విధ్యావంతులైన, విజ్ఞులైన సంస్కారవంతులైన వారు, ఏది తప్పో ఏది ఒప్పో తెలిసిన జ్ఞానవంతులు తమ ఆధ్యాత్మిక గ్రుడ్డితనం వలన భక్తి అనే పేరుతో తమ శరీరాలను గాయపరచుకోవడం ఇలాంటి దుష్ట ఆచారాల ఆచరణలో నిమగ్నమై సత్యాన్ని గ్రహించలేక గ్రుడ్డి వారుగా మిగిలిపోతున్న మనుషులు ఎందరో ఉన్నారు. క్రైస్తవులని చెప్పుకుంటున్న మనం ఈ దురాచారాలకు మన విశ్వాసాన్ని బలిచేస్తున్నామా లేక మనం కూడా ఈ దురాచారల వలలో చిక్కుకొని జీవిస్తున్నామో ధ్యానించుదము.

ప్రభువా నీవు సత్య స్వరూపునిగా వచ్చి బోధించిన సత్యం నేటి సమాజంలో అడుగంటిపోతుంది. మా ఆధ్యాత్మిక గ్రుడ్డితనం వలన సత్యాన్ని గ్రహించలేక పోతు మమ్ము హింసించుకుంటు దేవాలయం లాంటి మా శరీరాలను బాధలకు గురిచేస్తు మా జీవిత ప్రయాణాన్ని సాగించలేక పడిపోతున్నాం. ప్రభూ మీ అద్భుత హస్తములతో మమ్ము లేపి మా జీవిత ప్రయాణాన్ని మీతో కలిసి సాగించుటకు మీ సహాయాన్ని మాకు దయచేయండి. మీ వత మా ప్రతి పతనం మా ప్రగతికి మా విశ్వాసానికి, మా జీవితాలకు సోపానం అవుతుందని మాకు నేర్పించు. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## ఎనిమిదవ స్థలము
## యేసు యెరుషలేము మహిలను ఒదార్చుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

బాధామయ క్రీస్తును జాలిగా చూస్తు ఏడుస్తున్న వారితో ప్రభువు భవిష్యత్తులో వారికి వారి పిల్లలకు ఎటువంటి దుస్థితి రాబోతుందో తలంచుతూ వారితో నాకోసం కాక మీ కోసం మీ పిల్లలకోసం బాధపడండి అంటు అటుచూడండి. రాబోవు రోజులలో సమాజంలో ఆడ బిడ్డల హత్యాలు, ప్రచార మాధ్యమాలలో స్త్రీలను అశ్లీలుగా చూపించడం, యువతను మత్తుకు బానిసలు చేయడం, వ్యభిచారానికి ప్రలోభ పెట్టడం జరగబోతాయి. అందుకే మీరు నా కోసం కన్నిళ్ళు రాల్చిన మాత్రాన అవి ఆగిపోవు. కావున మీ కోసం, మీ పిల్లల కోసం ఎడువండి అంటు ప్రభువు వారిని హచ్చరిస్తు అవి జరగకుండా ఉండుటకు ప్రార్థించండి అని వారిని ఓదార్చుస్తున్నాడు. నేటి సమాజంలో ప్రభలుతున్న స్త్రీ హింసలను వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్న ఆచార వ్యవహారాలను గురించి ధ్యానిస్తూ ఇకనైన అవి జరగకుండా ఉండాలని ప్రభుని వేడుకుందాం.

ప్రభూ తరాల మారుతున్న ఆధునికరణ జరగుతున్న ఆడ శిషువుల హ్యాత్యలు ఎప్పటికి ఆగడం లేదు. వారిని ఈ భువిపైకి రానీయకుండానే అంతమొందిస్తున్నారు. ఆడ శిశువు అంటేనే ఒక పెనుభూతంగా పరగణిస్తు సమాజంలో గౌరవలేకుండా చూస్తున్నాం. ప్రభూ స్త్రీలేకపోతే నీ సృష్టినడువదు అని తెలియక జీవిస్తున్న ఈ పురుషాదిక్య సమాజానికి కనువిప్పు కలిగించు. ఆడబిడ్డల గౌరవాన్ని కాపాడే వ్యక్తులుగా మమ్ము మలచు. మమా సంఘములో జరుగుతున్న ఆడ శిశువుల హత్యలను తుదముట్టించుటకు మాకు మీ శక్తిని దయచేయి. మరణించిన చిన్న బిడ్డలకు నిత్య విశ్రాంతిని మీ కృప ద్వారా దయచేయుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

# తొమ్మిదవ స్థలము
# యేసు మూడవ సారి స్లీవ క్రింద బోర్లపడుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

హృదయాలతో సంబంధం, ప్రేమలేని చట్టాలతో సాంగత్యం, మమకారం లేని వ్యవస్థలో జీవనం. ఇది ప్రభు తన జీవితంలో చూసిన పెద్ద పెద్ద అటంకాలు ఈ అవరోధాలకు తగిలి ప్రభూ తన జీవిత ప్రయాణంలో ఎన్నో మార్లు పడిపోయారు. నిజదైవాన్ని ఎరుగక కనబడిన బంగారం, బట్టలు, భోజనం, ఆస్తిపాస్తులు అన్ని దైవాలే అని భోదించే నేటి ప్రచార సాధానాలను, మూర్ఖపు మనుష్యులు వారి గ్రుడ్డి నమ్మకాలతో ఆలోచించకుండ పడిపోతూనే ఉన్నారు. దైవాన్ని ఒక ఆట బొమ్మలా చూస్తున్న మన మత సాంప్రదాయల గురించి, నిజదైవాన్ని ఎరుగక జీవించిన జీవితాన్ని గురించి కొంత ధ్యానించుదము.

ప్రభూ నీవు మా మీద గల ప్రేమ వలన నీరక్తాన్ని చిందించావు. కాని ప్రభూ మేము మా గ్రుడ్డి నమ్మకాల వలన నిజమైన దేవుడవు నీవే అని ఎరుగక మాలో మేము మతం పేరునా, కులం పేరున, ఆచారాల పేరున, సంప్రాదాయం పేరున మమ్ము మేము హింసించుకుంటు మిమ్ము కూడా భాదపెటుతున్నారు. ప్రభు మీ కరుణ గల హృదయంతో మమ్ము మన్నించి హృదయ కఠిన్యాన్ని తొలగించండి. మేము నీవే సత్యవంతుడవు అని ఎరిగి కనిపించే ఆధునిక వస్తువులను, పరికరాలను చూచి వాటిని దైవాలుగా పరిగణించకుండా మిమ్ము హృదయపూర్వకంగా ఆరాధించే భాగ్యాన్ని మాకు ప్రసాదించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదవ స్థలము
## యేసుప్రభుని యొక్క వస్త్రములను ఒలచుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

ఈ లోకంలో మనిషి మనిషిగా గౌరవించడం ఎనాడో మరచిపోయాడు. భర్త చనిపోయిన వారిని విధవగా పరిగణించి ఆమె సమాజంలో ఒక చీపురు పుల్లగా తలస్తున్నాడు, పేదవాడిని మరింత పేదవాడినిగా చేస్తూ వాడి ఆత్మ గౌరవాన్ని తుడచివేస్తున్నాడు. కులం, వర్గం, మతం, భాష, లింగ వివక్షతతో ఇతరుల ఆత్మభిమానాన్ని ఒలచి వేస్తున్నాడు. భగవంతుడు మన మీద ప్రేమ వలన నగ్నంగా నిలబడితే మన స్వార్థం, శత్రుత్వం వలన ఇతరుల వ్యక్తిత్వాన్ని లాగివేసి ఇంకా నగ్నంగానే నిలబెడుతున్న సందర్భాలు ఎన్నో, మనిషిని మనిషిగా గౌరవించనందుకు ప్రభుని మన్నింపు అడుగుతూ మనం క్రైస్తవులుగా క్రీస్తుకు సాక్షులుగా ఈ సామాజిక రుగ్మతలను రూపుమాపుటకు కొంతైన కృషిచేస్తున్నామా అని ధ్యానించుదము.

ప్రభూ నిన్ను నీవు రిక్తుని చేసుకొని మా మీద నీకున్న అపార ప్రేమను ప్రదర్శించావు. ప్రభు నీ ప్రతి రూపమైన తోటి మానవుల పట్ల వివక్షను చూపి, వాళ్ళతోవున్న దైవరూపానికి మసిపూసి వికృతంగా మార్చినందకు మమ్ము క్షమించుమా మా తోటి మనుష్యుల ఆత్మ గౌరవాన్ని మా చేతల ద్వారా మాటల ద్వారా తొలచివేయకుండుటకు ఎటువంటి వివక్షలు, భేదాలు లేకుండ సామరస్యంగా జీవించగల సుగుణాలను మాకు దయచేయమని నిన్ను దీనతతో ప్రార్థిస్తున్నాము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

# పదకొండవ స్థలము
# యేసుని సిలువకు అంటకొట్టుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

ప్రభువు చిన్నవారిని నా వద్దకు రాన్వీండి వారిని అటంకపరచకండి అన్నారు. ఆయన చిన్నబిడ్డలకు స్వేచ్ఛనిచ్చి బంగారు బాటలో జీవించమన్నారు. కాని నేడు ఎందరో చిన్న పిల్లలు తమ బాల్యంను సరిగా జీవించలేక ఎన్నో రకాలుగా హింసించబడుతున్నారు. మరిముఖ్యంగా ఈ సమయంలో కుటుంబ అసమానతల వలన బాల కార్మికులుగా మారుతున్నారు. చిన్న వయస్సులోనే అసభ్య ప్రవర్తనకు గురై, చదువులేక బానిసలుగా మారుతున్న బాల బాలికలను గురించి యోచించి చిన్న వయస్సులోనే పువ్వులాంటి తమ జీవితాలను చిదిమేసుకుంటూ జీవిస్తున్న వారి జీవన విధానాన్ని గురించి ధ్యానించుదము.

ప్రభూ నీవు చిన్న పిల్లల మనస్తత్వం కలిగి ఉంటేనే తప్ప పరలోక రాజ్యంలో చేరలేరని అజ్ఞాపించావు ఎందుకంటే వారు పవిత్రంగా ఉంటారు. కనుక కాని నేటి మానవ సమాజం వారి బాల్యాన్ని చిరు వయస్సులోనే చిదిమేస్తూ, బాలకార్మిక, నిరక్షరాస్యత అనే సిలువలకు అంటగొడుతుంది. ప్రభూ మా ఈ చేయుదానికి మమ్ము మన్నించు. పిల్లలను వారి స్వేచ్ఛకు వారిని వదలివేసి వారికి ఒక బంగారు భవిష్యత్తును ఇచ్చే వారిగా మమ్ము మలచండి. సమాజంలోనే కొందరి బలప్రమోగం, స్వార్థం వలన తమ ప్రాణాలను కోల్పోయిన బిడ్డలకు నిత్య విశ్రాంతిని ప్రసాదించండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పంద్రెండవ స్థలము
## యేసుప్రభువు స్లీవ మీద మరణించుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

ప్రభుని మరణం అన్యాయంగా విధించబడిన తీర్పు వలన జరిగింది. ప్రభుని వలే లోకంలో ఎందరో ప్రతిరోజు అన్యాయంగా చనిపోతునేవున్నారు. మగ శిశువు పుట్టలేదని ఆడ శిశువు ఈ లోకాన్నికి రాకముందే అంతమొందిచండం, కట్నం తేలేదని కోడల్ని హింసించి చంపడం, చాల సర్వ సాధారణమైంది. కుల కొట్లాటల వలన మతం యొక్క హింసాత్మక చర్యల పట్ల ఎందరో అమాయకులు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఇది ఈనాటి సమాజ స్థితి పరిస్థితి. మనిషి మరణం సాధారణమైంది. ఎందుకు చనిపోతున్నామో దేని కోసం చనిపోతున్నామో తెలియని సామాన్యలు ఎందరో ఉన్నారు.

ప్రభూ నీవు ప్రాణం విలువ తెలిసిన వాడవు. అందుకే నీ ప్రాణాన్ని మాకు ఇచ్చి జీవించమన్నావు. కాని ప్రభూ మాలో ఉన్న అహంభావాలు, ఈర్ష్య, ద్వేషాలు కోపం, దుష్టత్వం, చిన్నచూపు అనే దుర్గుణాల సహవాసం వలన అన్యాయంగా ఎందరినో కాలరాస్తున్నాం. అంతేకాకుండా మా మాటలు వలన చేతుల వలన ఎందరిని మానసికంగా కృషించి పోయోలా ప్రేరేపిస్తున్నాము. ప్రభు మమ్ము మన్నించండి. నీవు ఇచ్చిన ప్రాణాన్ని గౌరవించి మంచిగా జీవించే శక్తిన్ని మా జీవితాల ద్వారా పది మందికి జీవితాన్ని ఇచ్చే వ్యక్తులుగా మమ్ము మలచమని దీనతతో నిన్ను వేడుకొంటున్నాము, ప్రభువా! ఆమేన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదమూడవ స్థలము
## యేసుప్రభువును శ్లీవ నుండి క్రిందకు దింపుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ శ్లీవచేత లోకమును రక్షించితిరి.

మాతృదేవోభవ అని మన మతగ్రంథాలు బోధిస్తున్నాయి. తల్లిని గౌరవించువారు. తరతరాలు దీవించబడతాడని శాస్త్రాలు వెల్లివేస్తున్నాయి. కాని నేటి సమాజంలో ఎందరో కుమారులు, కుమార్తెలు, తమ తల్లిదండ్రులను గౌరవించుకుండా ఒక వయస్సురాగానే విడిచిపెడుతు వారిని వెలివేస్తున్నారు. తల్లిదండ్రులు అంగవైకల్యంతోనో, వ్యాధులతోనో, భాదపడుతుంటే నిర్ధాక్షిణ్యంగా వారి చీదరించుకుంటు దిక్కులేనివారిని చేస్తున్నారు. తన తల్లి ఒడిని చేరిన క్రీస్తు ఏనాడు తన తల్లిని నిందించలేదు. ఆమెను విడిచిపెట్టలేదు. తాను ఈ లోకం నుండి వీడిపోయే సమయాంలో తన తల్లి భాద్యతలను శిష్యునికి అప్పగించి మరి వెళ్ళాడు. నేటి జీవన యానంలో నిస్సహాయులైన తల్లిదండ్రులను అనాథలుగా తయారుచేస్తున్న బిడ్డలు ఎందరో. ఢిల్లికి రాజైన ఒక అమ్మకు కొడుకు అనే భావన మనలో కలుగడం లేదు. ఒక్కసారి మనం మన తల్లులకు ఇస్తున్న గౌరవమర్యాదలను గురించి ఈ సమయంలో ధ్యానించుదము.

ప్రభూ నీవు నీ తల్లిదండ్రులను ప్రేమించినట్లే మేము మా తల్లిదండ్రులను గౌరవించి ప్రేమించుటకు మంచి మనస్సును మాకు దయచేయి. మాలోఉన్న స్వార్థబుద్ధిని, ఈర్ష్యా ద్వేశాలను తీసివేసి నీవలే మా జీవితాంతం మా తల్లిదండ్రులను చేయ విడువకుండా వారి కష్టాలలో బాధలలో సహాయంగా ఉండుట మాకు నేర్పించు. సమాజంలో ఎందరో తల్లులు తమ బిడ్డల చేత నిరాకరింపబడి దిక్కులేక జీవిస్తున్నారు. వారిని దయతో ఆశీర్వాదించి నీవే వారికి అన్నియునై నడిపించుము. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

## పదునాలుగవ స్థలము
## యేసుప్రభువును సమాధిలో ఉంచుట

**ఒ:** యేసుక్రీస్తువా! మిమ్ము నారాధించి మీకు స్తోత్రము చేయుచున్నాము.
**అం:** ఏలయనగా మీ పరిశుద్ధ స్లీవచేత లోకమును రక్షించితిరి.

సృష్టినంతంటిని ఒక్క మాటతో సృష్టించిన సృష్టికర్త మానవ మనుగడకు ఆధారబుతుడైన భగవంతున్ని మానవత్వం లేని మానవ జాతి. కొట్టి, చంపి చివరకు ఒక అనాథ శవంగా మరియతల్లి ఒడికి చేర్చింది. ఆయన ఈ లోకంలో తనకంటు ఏమి సమకూర్చుకోలేదు. చివరకు ఆయన సమాధి కూడా ఎవరో ఎవరికోసమో సిద్ధపరచుకున్నది నేటి సమాజం కూడా ప్రభుని లాంటి మనుషులను ముఖ్యంగా ఆడపిల్లలను వృద్ధులను, తోటిమానవుల చనిపోయిన దేహాలను ఏమాత్రం గౌరవం లేకుండా నదులలోనో, కలువలలోనో, చెరువులలోనో, సముద్రాలలో విసిరివేస్తున్నారు. మృత శరీరాలను అంటుకుంటేనే అపవిత్రం, మంచితనం, మచ్చుకైన తన నేటి ఈ మానవ సమాజం గురించి కొంతసేపు ధ్యానించుదము.

ప్రభూ మిమ్ము సమాధిచేయుటకు నీకంటు ఒక స్థలం లేకుండా అయ్యింది. నీ వలే మాసమాజంలో ఎందరో చిన్నపిల్లలు, ఆడశిశువులు వృద్ధుల మరెందరో వ్యక్తల మృత దేహాలను కలువలోను, చేరువులలోను చెత్తకుప్పలోను, చూచినప్పుడు మాకు సంబంధం లేనట్లుగా ప్రవర్తించాము. ప్రభూ మా ఈ మూర్కపు జీవితాలను మన్నించండి. దిక్కులేని మరణించిన దేహలయెడల ఒకెంత మర్యదను ప్రదర్శించుటకు వాటిని మా పరిధిలో గౌరవ ప్రదంగా భూస్థాపనం చేయుటకు మాకు మంచి బుద్ధిని దయచేయండి. ప్రభూ మరణించిన దిక్కులేని ఆత్మలకు నిత్య విశ్రాంతిని దయచేయండి. ఆమెన్.

(1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

**ఒ:** మా మీద దయగా నుండండి స్వామీ!
**అం:** మా మీద దయగా నుండండి స్వామీ!

మరణించిన విశ్వాసుల ఆత్మలు సర్వేశ్వరుని కృపచేత సమాధానమందు విశ్రమించుదురు గాక!

# ప్రార్థన

ప్రభూ నీ కుమారుడను మానాధుడైన యేసుప్రభువును ఈ లోకానికి పంపి సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలను సాంఘిక దూరాచారాలను పారద్రోలావు. అయినప్పటికి మా దుష్ట జీవన విధానం వలన రాతి బొమ్మల రంగులేసి వాటినే దైవం అంటు బల్లలు హోమాలు చేస్తున్నాం. తెలివి తక్కువైన బుద్ధి వికాసానికి విరుద్ధమైన ఎన్నో ఆబోధలను పాటిస్తున్నాం. మానవుల పట్ల ముఖ్యంగా మహిళల పట్ల, అసమానత్వ భావాన్ని ప్రదర్శిస్తూ జీవిస్తున్నాం. లంచగొండితనం, అంటరానితనం అనే ఊబిలో చిక్కి సతమతమౌతు జీవిస్తున్నాము. గ్రుడ్డి నమ్మకాలకు, ఆచారాలకు బానిసలమై బ్రతుకుతున్నాము. అంధకార బంధీలమైన మాపై నీ వెలుగు ఛాయలను ప్రసరించండి.


ప్రభూ, నీ జీవితం ప్రతి క్రైస్తవునికి క్రైస్తవురాలుకు ఒక సవాళు వంటిది. మోమును మా క్రైస్తవ జీవనాన్ని పూర్తిగా జీవించే వరాలను మాకు దయచేయుము. నీ కుమారుని మరణ పునరుత్థానాలను ధ్యానం చేసిన మాకు సమాజంలోని అసమానతలను హింసాత్మకమైన క్రియలను పాలద్రోలుటకు, మాకు నీ దివ్యత్వమును మంచి జ్ఞానాన్ని సంపదను దయచేయుము. మమల్ని నిజమైన అనుచరులముగా జీవించే భాగ్యాన్ని మాకు దయచేయమని మానాధుడు మీ ప్రియకుమారుడునైన యేసుక్రీస్తు పవిత్ర నామమున వేడుకొనుచున్నాము తండ్రి. ఆమెన్.

(పరిశుద్ధ పాపుగారి తలంపు కొరకు 1 పర. 1 మంగళ, 1 త్రిత్వ స్తోత్రము)

ఉత్తమ మనస్తాప జపము.

❋ ❋ ❋ ❋






**భక్త యోహాను ప్రచురణలు**

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు-500 013.
ఫోన్ : 040-27201427, 27200370
e-mail : stjohnshyd2@gmail.com
www.stjohnseminaryhyd.org

*Holycrossprinters 9848145417*